## శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు



**ధర్మపురి,సెప్టెంబర్15 (వుదయం విలేకరి):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానాన్ని జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ జాటోత్ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా దేవస్థానానికి విచ్చేసిన ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం వేద పండితులు,అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనానంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు.దేవస్థానం పక్షాన కార్యనిర్వహణాధికారి హుస్సేన్ నాయక్ జాటోత్ కు స్వామివారి శేష వస్త్రం,తీర్థ ప్రసాదాలు, చిత్రపటంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగనపల్లి దినేష్, వేదపండితులు బొజ్జా రమేష్ శర్మ, ఓంకారేశ్వర శర్మ, తమ్మళ్లర్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ అల్లాల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సీఐ రాంనరసింహా రెడ్డి,అర్చకులు,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## బండపల్లి గ్రామ పంచాయతీకి ₹30 వేల విలువైన మైక్ సెట్ వితరణ



**వనపర్తి సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**

బండపల్లి గ్రామ పంచాయతీకి మైక్ సెట్ వితరణబండపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీకి 30 వేల విలువ గల మైక్ సెట్ ను దాతలు కొమారి రఘుపతి నాయుడు మాజీ ఉపసర్పంచ్ అదే విధంగా జ్ఞానమూర్తి సూర్యనారాయణ వీరాంజనేయులు,శివకుమార్, రాముడు కలిసి ఇప్పించడం జరిగింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం జరిగిన, అలాగే గ్రామంలో పండుగల సందర్భంగా గ్రామ ప్రజలకు భక్తి భావాలు పెంపొందించుటకు ఇట్టి మైకులు ఉపయోగించుకోవాలని, గ్రామ పంచాయతీ సెక్రటరీ వసంత,సర్పంచి గారి ఆధ్వర్యంలో ఇట్టి మైకును వినియోగించుకుని కార్యక్రమాలు నిర్వహించుకోవాలని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉసేనమ్మ లక్ష్మయ్య నాయుడు,నాగరాజు వార్డ్ మెంబర్, తిరుపతయ్య,నరసింహ, శివకృష్ణ, బలరాం, సుధాకర్, బాల గణేష్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఓ విధులతో అంగన్‌వాడీలపై ఒత్తిడి



- **విజయ మృతికి బాధ్యులెవరు?**
- **బీఎల్ఓ విధులతో అంగన్‌వాడీలపై పని ఒత్తిడి.. ప్రభుత్వం స్పందించాలి**
- **విజయ కుటుంబానికి న్యాయం చేసేదెవ్వరు? అంగన్‌వాడీల ప్రశ్న**

**గద్వాల, సెప్టెంబర్ 15 (వుదయం కరస్పాండెంట్)**

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణతో పాటు బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) విధులను కూడా అప్పగిస్తూ అంగన్‌వాడీ టీచర్లపై ప్రభుత్వం మితిమీరిన పని ఒత్తిడిని మోపుతోందని అంగన్‌వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సేవలందించాల్సిన అంగన్‌వాడీ టీచర్లను ఎన్నికల విధుల్లో నిమగ్నం చేస్తే కేంద్రాల నిర్వహణ, ప్రజలకు అందాల్సిన సంక్షేమ సేవల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఎల్ఓ విధులు నిర్వహిస్తూ అంగన్‌వాడీ టీచర్ విజయ గుండెపోటుతో మృతి చెందడం తమను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. పని ఒత్తిడి కారణంగా ఇలాంటి విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విజయ కుటుంబం పరిస్థితిని ప్రభుత్వ పరిగణనలోకి తీసుకుని తక్షణమే ఆర్థిక సహాయం అందించి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో అనేక అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాల కొరత ఉన్నప్పటికీ ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిపైనే అదనపు బాధ్యతలు మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సేవలకే సిబ్బంది సరిపోని పరిస్థితుల్లో బీఎల్ఓ విధులు కూడా అప్పగించడంద్వారా ప్రభుత్వం ఎలాంటి సేవలను ఆశిస్తోందని నిలదీశారు. ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాజీనామా చేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లను బీఎల్ఓ విధుల నుంచి పూర్తిగా మినహాయించి, ఎంఆర్ఓలు, ఆర్‌డీఓలు నుంచి అదనపు ఒత్తిడి లేకుండా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.విజయ మృతి మరో కుటుంబానికి విషాదంగా మారే వరకు ప్రభుత్వం వేచి చూడకుండా ఇప్పటికైనా పని ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు విజ్ఞప్తి చేశారు.

## నిమజ్జనమెరుగని మట్టి వినాయకుని దర్శించుకున్న ఎస్పీ సతీ సతీమణి

**నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంత్ మఠ మాల మహాసంస్థాన శక్తి పీఠంలో కొలువైన 726 సంవత్సరాల పురాతనమైన నిమజ్జనమెరుగని మట్టి వినాయకుణ్ణి నారాయణపేట జిల్లా వినీత్ ధర్మపత్ని ప్రీతి మంగళవారం దర్శించుకున్నారు. శక్తి పీఠంలో జరుగుతున్న శ్రీ మహాగణపతిబ్రహ్మోత్సవాల్లో పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీ సతీమణికి శక్తిపీఠం తరఫున శ్రీ మహాగణపతి అమ్మవార్ల శేషవస్త్రాలను సమర్పించారు. శక్తిపీఠం మార్గదర్శకులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ యజ్ఞ నారాయణ పురోహిత్ ,కృష్ణయజుర్వేద స్మార్త పండితులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ విజయ పురోహిత్ అగ్నిహోత్రి, ఆయుర్వేద వైద్యులు డా.ఉట్కూర్ విశ్వనాధ పురోహిత్ అగ్నిహోత్రి వేద మంత్రోచ్ఛరణలతో ఆశీస్సులు అందించారు.



# శ్వాసలోనూ 'జగ్గన్న' ధ్యానమే.. నామస్మరణ లేనిదే అతను లేడు!

- **ఏ గుడికెళ్లినా, ఏ పూజ చేసినా ప్రియతమ నేత పేరిటే సంకల్పం.. అర్చనలు**
- **చేతిపై పచ్చబొట్టు.. వేలికి 'TJR' బంగారు ఉంగరం.. వాహనాలపై ఆరాధ్య రూపం**
- **సదాశివపేటలో 'గోల్డ్ మ్యాన్' మామిడి రాజు అపురూప భక్తిప్రపత్తులశ్వాసలోనూ 'జగ్గన్న' ధ్యానమే.. నామస్మరణ లేనిదే అతను లేడు!**
- **ఏ గుడికెళ్లినా, ఏ పూజ చేసినా ప్రియతమ నేత పేరిటే సంకల్పం.. అర్చనలు**
- **చేతిపై పచ్చబొట్టు.. వేలికి 'TJR' బంగారు ఉంగరం.. వాహనాలపై ఆరాధ్య రూపం**
- **సదాశివపేటలో 'గోల్డ్ మ్యాన్' మామిడి రాజు అపురూప భక్తిప్రపత్తులు**

**సదాశివపేట: సెప్టెంబర్ 15 (వుదయం):**

రాజకీయాల్లో నాయకులపై అభిమానాన్ని చూపించడం వేరు.. ఆ నాయకుడినే తన శ్వాసగా మార్చుకుని జీవించడం వేరు! సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) పై సదాశివ పేటకు చెందిన 'గోల్డ్ మ్యాన్' మామిడి రాజు కనబరుస్తున్న అభిమానం ఇప్పుడు సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. 'జగ్గన్న నామస్మరణ లేనిదే తను లేదు' అనేంతగా ఆయన జీవితం పూర్తిగా ప్రియతమ నేత ఆరాధనలోనే



లీనమైపోయింది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతి ఆలోచన, ప్రతి అడుగులోనూ జగ్గారెడ్డి పేరే ప్రతిధ్వనిస్తోంది.

**ఏ పూజ చేసినా.. 'జగ్గన్న' గోత్రనామాలే!**

గోల్డ్ రాజు చూపించే ఈ గాఢమైన బంధం నిత్య దైవారాధనతో ముడిపడిపోయింది. రాజు ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లినా, ఇంట్లో లేదా దేవాలయాల్లో ఏ విశేష పూజలు, వ్రతాలు నిర్వహించినా.. పండితులు అడిగే గోత్రనామాల్లో మొదటి ప్రాధాన్యం 'జగ్గన్న'దే. తన సొంత కుటుంబం కంటే మిన్నగా ప్రియతమ నేత ఆయురారోగ్యాలు, ఉన్నత భవిష్యత్తును కాంక్షిస్తూ ఆయన పేరు, గోత్రాలతోనే అర్చనలు, సంకల్పాలు చేయించడం రాజుకు నిత్యకృత్యంగా మారింది.

**మేనిపై పచ్చబొట్టె.. వేలికి బంగారమై..**

ఈ ఆరాధనను శరీరంపై శాశ్వత ముద్రగా చెక్కుకున్నారు. చేతిపై 'TJR' నామంతో సూర్యుడి ఆకారంలో పచ్చబొట్టు వేయించుకోగా, చేతి వేలికి ధరించే ప్రత్యేకమైన బంగారు ఉంగరంలోనూ 'TJR' అక్షరాలనే పొదిగించుకున్నారు. అంతేకాదు, నడిపే ప్రతి వాహనం ముందూ వెనుకా జగ్గారెడ్డి చిరునవ్వుల చిత్రాలు, ఆయన పేరిట ప్రత్యేక నంబర్ ప్లేట్లతో ముస్తాబు చేసుకున్నారు."జగ్గన్న నామస్మరణ లేనిదే నాకు పూట గడవదు, నా జీవితానికి అర్థమే లేదు! ఆయన మాకు కేవలం నాయకుడు మాత్రమే కాదు, ప్రాణం పోసే దైవం. ఏ గుడికి వెళ్లినా నా పెదవులపై ముందుగా పలికేది ఆయన నామగోత్రాలే. పేదలకు పెద్దదిక్కైన జగ్గన్న బాగుంటేనే మేమంతా బాగుంటాం. నా తుది శ్వాస వరకూ నా గుండెల్లో, నా నోటా పలికే ఏకైక నామం జగ్గన్నే."

— **మామిడి రాజు (గోల్డ్ మ్యాన్), సదాశివపేట**

ప్రజల మనిషిగా నిలిచిన నాయకుడిని ఇలా రక్తమాంసాల్లో కలుపుకుని, శ్వాస శ్వాసలోనూ ఆరాధించే రాజు వీరాభిమానం పట్టణంలో ప్రస్తుతం ప్రత్యేక ఆకర్షణగా, అందరినీ ఆశ్చర్యపరిచే చర్చనీయాంశంగా మారింది.సదాశివపేట:రాజకీయాల్లో నాయకులపై అభిమానాన్ని చూపించడం వేరు.. ఆ నాయకుడినే తన శ్వాసగా మార్చుకుని జీవించడం వేరు! సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) పై సదాశివపేటకు చెందిన 'గోల్డ్ మ్యాన్' మామిడి రాజు కనబరుస్తున్న అభిమానం ఇప్పుడు సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. 'జగ్గన్న నామస్మరణ లేనిదే తను లేదు' అనేంతగా ఆయన జీవితం పూర్తిగా ప్రియతమ నేత ఆరాధనలోనే లీనమైపోయింది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతి ఆలోచన, ప్రతి అడుగులోనూ జగ్గారెడ్డి పేరే ప్రతిధ్వనిస్తోంది.

**ఏ పూజ చేసినా.. 'జగ్గన్న' గోత్రనామాలే!**

గోల్డ్ రాజు చూపించే ఈ గాఢమైన బంధం నిత్య దైవారాధనతో ముడిపడిపోయింది. రాజు ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లినా, ఇంట్లో లేదా దేవాలయాల్లో ఏ విశేష పూజలు, వ్రతాలు నిర్వహించినా.. పండితులు అడిగే గోత్రనామాల్లో మొదటి ప్రాధాన్యం 'జగ్గన్న'దే. తన సొంత కుటుంబం కంటే మిన్నగా ప్రియతమ నేత ఆయురారోగ్యాలు, ఉన్నత భవిష్యత్తును కాంక్షిస్తూ ఆయన పేరు, గోత్రాలతోనే అర్చనలు, సంకల్పాలు చేయించడం రాజుకు నిత్యకృత్యంగా మారింది.

**మేనిపై పచ్చబొట్టె.. వేలికి బంగారమై..**

ఈ ఆరాధనను శరీరంపై శాశ్వత ముద్రగా చెక్కుకున్నారు. చేతిపై 'TJR' నామంతో సూర్యుడి ఆకారంలో పచ్చబొట్టు వేయించుకోగా, చేతి వేలికి ధరించే ప్రత్యేకమైన బంగారు ఉంగరంలోనూ 'TJR' అక్షరాలనే పొదిగించుకున్నారు. అంతేకాదు, నడిపే ప్రతి వాహనం ముందూ వెనుకా జగ్గారెడ్డి చిరునవ్వుల చిత్రాలు, ఆయన పేరిట ప్రత్యేక నంబర్ ప్లేట్లతో ముస్తాబు చేసుకున్నారు.

"జగ్గన్న నామస్మరణ లేనిదే నాకు పూట గడవదు, నా జీవితానికి అర్థమే లేదు! ఆయన మాకు కేవలం నాయకుడు మాత్రమే కాదు, ప్రాణం పోసే దైవం. ఏ గుడికి వెళ్లినా నా పెదవులపై ముందుగా పలికేది ఆయన నామగోత్రాలే. పేదలకు పెద్దదిక్కైన జగ్గన్న బాగుంటేనే మేమంతా బాగుంటాం. నా తుది శ్వాస వరకూ నా గుండెల్లో, నా నోటా పలికే ఏకైక నామం జగ్గన్నే."

**మామిడి రాజు (గోల్డ్ మ్యాన్), సదాశివపేట**

ప్రజల మనిషిగా నిలిచిన నాయకుడిని ఇలా రక్తమాంసాల్లో కలుపుకుని, శ్వాస శ్వాసలోనూ ఆరాధించే రాజు వీరాభిమానం పట్టణంలో ప్రస్తుతం ప్రత్యేక ఆకర్షణగా, అందరినీ ఆశ్చర్యపరిచే చర్చనీయాంశంగా మారింది.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను వేగవంతం చేయండి

- **ఊబ చెరువు కట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించిన చైర్‌పర్సన్, కమిషనర్, పాలకవర్గం**
- **నిమజ్జన ఏర్పాట్లకు రూ. 10 లక్షల నిధులు మంజూరు**

**సదాశివపేట: సెప్టెంబర్ 15 (వుదయం):**

పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఊబ చెరువు కట్టపై నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, వైస్



చైర్‌పర్సన్ మరియు కౌన్సిల్ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన ఏర్పాట్ల నిమిత్తం మున్సిపల్ కౌన్సిల్ ద్వారా రూ. 10లక్షల నిధులను ఆమోదించినట్లు వెల్లడించారు.

**చేపట్టనున్న ప్రధాన పనులు:**

రహదారి మరమ్మతులు: ఊబ చెరువు కట్టపై ఏర్పడిన గుంతలను మొరంతో పూడ్చి భక్తులు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయడం.

క్రేన్ల ఏర్పాటు: భారీ గణనాథుల నిమజ్జనం సజావుగా సాగేలా అవసరమైన క్రేన్లను సిద్ధం చేయడం.

విద్యుద్దీపాలు: కట్ట పరిసరాల్లో మరియు ప్రధాన మార్గాల్లో ఆధునిక LED విద్యుత్ లైట్లను అమర్చడం.

గాంధీ చౌక్ వద్ద వేదిక: ఉత్సవాల పర్యవేక్షణ, కార్యక్రమాల నిర్వహణ కోసం గాంధీ చౌక్ వద్ద ప్రత్యేక స్టేజీ నిర్మాణం.

పారిశుధ్యం: నిమజ్జన పరిసరాల్లో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా నిరంతరం పారిశుధ్య పనులు (సానిటేషన్) చేపట్టడం.

ఉత్సవాలను విజయవంతం చేసేందుకు పట్టణ ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన తండాలకు గ్రామపంచాయతీ హోదా కేసీఆర్ చలవే

- **ఈ నెల 17న కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.. విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకుల పిలుపు**

**తాండూర్ సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**

గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు రాజకీయ, పరిపాలనా హక్కులు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్‌లింగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమాశంకర్ అన్నారు. మంగళవారం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్



రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి నివాసంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు

**ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ**

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయానికి గుర్తుగా ఈ నెల 17న కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, గిరిజన తండాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించిన రోజును విమోచన దినోత్సవంగా ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో తండాలు సరైన పరిపాలనా గుర్తింపు లేక అనేక సమస్యలను ఎదుర్కొన్నాయని, కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తండాలకు ప్రత్యేక గ్రామపంచాయతీ హోదా లభించిందన్నారు. దీంతో గిరిజన ప్రాంతాల్లో స్థానిక పరిపాలన బలోపేతం కావడంతో పాటు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని వారు గుర్తుచేశారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం చారిత్రాత్మక నిర్ణయమని, దీనివల్ల గిరిజనులకు స్థానిక పాలనలో భాగస్వామ్యం పెరిగిందన్నారు.

ఈ నెల 17న నిర్వహించనున్న పాలాభిషేక కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉదండాపూర్ కేశవులు,అంతారం రాములు, బిఆర్ఎస్ నాయకులు, వెంకట్ రెడ్డి,శ్రీనివాస్, తలారి యాదయ్య నారాయణపూర్ నాగప్ప సిరిగిరి పెట్, చెంగోల్ రాకేష్ గౌడ్ పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పంపిణీ

**నంగునూరులో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**నంగునూరు, సెప్టెంబర్ 15 వుదయం**




వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సాధుల రాజు స్వయంగా మట్టి గణపతులను తయారు చేశారు. వాటిని సోమవారం భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ సనాదుల బాలపోచయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్, ఎస్ఐ వివేక్, సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, ఉప సర్పంచ్, ఫోరం రాష్ట్ర కార్యదర్శి కోల శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చౌడుచర్ల జయపాల్ రెడ్డి తదితరులు విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు.మట్టి విగ్రహాలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ఉపయోగించాలని సూచించారు.ప్రతి సంవత్సరం సాదుల రాజు మట్టిని సేకరిస్తున్నారు. వాటితో గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నారు. వాటిని ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. మట్టి గణపతుల తయారీ, పంపిణీ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి, చౌదుచర్ల వెంకట్ రాంరెడ్డి, కోల మహేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. మట్టి గణపతులను స్వీకరించారు. పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# జీవో 97పై విద్యార్థుల తిరుగుబాటు!

**రోడ్డెక్కి నినదించిన పాలిటెక్నిక్ విద్యార్థులు**
**"రద్దు చేసే వరకు తగ్గేదేలే".. ప్రభుత్వానికి హెచ్చరిక**

**గద్వాల సెప్టెంబర్ 15 (వుదయం కరస్పాండెంట్)**

సెప్టెంబర్ 15: జీవో 97పై గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కన్నెర్ర చేశారు. తమ విద్యా భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలంటూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు రోడ్డెక్కారు. కళాశాల నుంచి బయటకు వచ్చి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. జీవో 97ను వెనక్కి తీసుకోవాలి జీవో 97 అమలుతో తమ విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో 97ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తగ్గేది లేదంటున్న విద్యార్థులుజీవో 97 రద్దు చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు తేల్చిచెప్పారు.



సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోనుపాడులో ఉద్రిక్త వాతావరణంవిద్యార్థులు భారీగా రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టడంతో గోనుపాడులో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విద్యార్థుల ఆందోళనను అధికారులు వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.

## అలుగు పారుతున్న సాయి చెరువు

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నందిగామ గ్రామంలోని సాయ చెరువు అలుగు పారుతోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా చెరువు పూర్తిస్థాయిలో నిండితే పంటలకు సాగునీరు అందడంతో దిగుబడులు



బాగా వస్తాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే చల్మెడ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది..

## కొలువుదీరిన గణనాథులు



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలం వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం సందడి నెలకొంది. గ్రామంలోని యువకులు వినాయక విగ్రహాలను భక్తి భజనలు, సంకీర్తనలు, డప్పు చప్పుళ్ల మధ్య ఘనంగా ఊరేగింపుగా తీసుకువచ్చి ఆయా మండపాల్లో ప్రతిష్ఠించారు. మండపాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. గణనాథుల ప్రతిష్ఠాపనతో మండపాల వద్ద భక్తి వాతావరణం నెలకొంది.

## దేవాలయ నిర్మాణానికి 25వేల విరాళం

- **మార్కెట్ చైర్మన్ ఉమామలీల సంజీవ యాదవ్**

**వెల్దండ సెప్టెంబర్ 15 (వు దయం )**

మండల పరిధిలోని నగరగడ్డ తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ముత్యాలమ్మ ఆలయానికి కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆర్ లాలు నాయక్, వస్య నాయక్, సబావత్ నాను, చందర్, బిక్కు, శంకర్, గోపాల్, నరేష్, శ్రీనివా



స్, పాండు, లోకిలాల్, శ్రీను, తదితరు నిర్వాహకులు ఉన్నారు

## బీవీఆర్ఐటీలో 3డీ ప్రింటింగ్‌పై ఐదు రోజుల శిక్షణ




**హత్నూర వుదయం ప్రతినిధి:**

బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో 3డీ ప్రింటింగ్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్‌పై ఐదు రోజుల హ్యాండ్స్‌ఆన్ శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 15 నుంచి 19 వరకు ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ విభాగం, ఏఐసీటీఈఐడియా ల్యాబ్, డిజైన్ ల్యాబ్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఐఐటీ పాలక్కాడ్‌కు చెందిన డాక్టర్ కన్మణి సుబ్బు ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమల్లో 3డీ ప్రింటింగ్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణలో 3డీ డిజైనింగ్, ప్రింటింగ్, ప్రోటోటైప్ అభివృద్ధిపై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం అందిస్తున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, డీన్ డాక్టర్ వి. మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 30వ రోజుకు చేరిన పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ ఉద్యమం

**జీవో 97పై ఆందోళన కొనసాగింపు**
**పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు ఐక్య పోరాటం**

**నంగునూరు, సెప్టెంబర్ 15 వుదయం**

తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమం 30వ రోజుకు చేరుకుంది. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ ఆందోళన కొనసాగుతోంది.జీవో 97 నిర్ణయాలపై పాలిటెక్నిక్ వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతను కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విద్యా ప్రమాణాలను పరిరక్షించాలని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బోధనా, బోధనేతర సిబ్బంది ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నారు.

**30 రోజులుగా ఆందోళన**

గత 30 రోజులుగా వివిధ శాంతియుత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు కొనసాగిస్తున్నారు.జీవో 97పై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అన్ని వర్గాలతో చర్చించాలని కోరుతున్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**జీవో 97పై సమగ్ర చర్చ అవసరం**


జీవో 97 వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళనకారులు తెలిపారు. అకడమిక్ వ్యవస్థపై కూడా ప్రభావం ఉండవచ్చని పేర్కొన్నారు.పరిపాలనా విధానంపై ప్రభావాన్ని పరిశీలించాలని కోరుతున్నారు. సిబ్బంది సేవా అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నారు. డిప్లొమా సాంకేతిక విద్య భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

**విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం**

పాలిటెక్నిక్ విద్య రాష్ట్రంలో సాంకేతిక మానవ వనరుల అభివృద్ధికి కీలకమని నిర్వాహకులు తెలిపారు. పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రత్యేకతను కాపాడటం అవసరమని పేర్కొన్నారు.విద్యా ప్రమాణాలు తగ్గకుండా చూడాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన డిప్లొమా విద్య అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇది కేవలం ఉద్యోగుల సమస్య కాదు. ఇది పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అంశం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం. సాంకేతిక విద్య భవిష్యత్తుకు సంబంధించిన అంశం" అని నిర్వాహకులు తెలిపారు.

సిబ్బంది ప్రయోజనాలను కూడా పరిరక్షించాలని కోరారు.తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. అవసరమైనంత కాలం శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ ఆందోళనలో పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజు, రామకృష్ణ, రాజమౌళి, విజయ్ కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, కమాల్ అహ్మద్, కిషోర్, మంజుల, వాణి, బాలమణి, అనిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి పోస్టులకు 16న రాత పరీక్ష

**గద్వాల, సెప్టెంబర్ 15 (వుదయం కరస్పాండెంట్)**

గద్వాల జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 16న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గంజిపేట శ్రీ సత్యసాయి డిగ్రీ పీజీ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ల్యాబ్ అటెండెంట్, రికార్డు అసిస్టెంట్ పోస్టులకు మధ్యాహ్నం 1 నుంచి 1:30 గంటల వరకు, ఆఫీస్ సబార్డినేట్, రేడియోగ్రాఫర్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, థియేటర్ అసిస్టెంట్ పోస్టులకు 3 నుంచి 3:30 గంటల వరకు పరీక్ష ఉంటుంది. అనస్థీషియా టెక్నీషియన్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు సాయంత్రం 5 నుంచి 5:30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థులు తమ పరీక్ష సమయానికి గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలి. దరఖాస్తు సమయంలో పాస్‌పోర్ట్ సైజు ఫొటో అతికించుకొని, ఆధార్ కార్డుతో హాజరు కావాలని అధికారులు సూచించారు.

# కులమతాలకతీతంగా ఏకతాటిపై నిలిచిన ఏ క్లాస్ పూర్

**నారాయణపేట సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి)**

కులమతాలకతీతంగా ఏకతాటిపై నిలిచి ఎక్లాస్పూర్ లో వినాయక స్వామి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మౌలాన్ సాబ్ దంపతులు కులమత భేదాలకు అతీతంగా, ఐక్యమత్యానికి మారుపేరుగా నిలిచి ఎక్లాస్పూర్ గ్రామం మరోసారి తన గొప్పతనాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, నెక్ జ్యోతి మండపంలో కొలువైన గణనాథునికి స్థానిక ముస్లిం దంపతులు మౌలాన్ సాబ్ వారి ధర్మపత్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి 5 కేజీల లడ్డును భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎక్లాస్పూర్ గ్రామం అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది ఐక్యత ప్రజల మధ్య ఉండే సామరస్యమేనని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకుంటారని, ఈ లడ్డు ప్రసాద సమర్పణే అందుకు సజీవ సాక్ష్యమని హర్షం వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ దంపతులను ఎక్లాస్పూర్ గ్రామ ప్రజలు పలువురు అభినందించారు.

# ఘనంగా వినాయక నవరాత్రులు



**మట్టి వినాయకుల పంపిణీ**

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 15 (వుదయం)**

వినాయక చవితి పండగను నారాయణఖేడ్ డివిజన్‌లో ఘనంగా జరుపుకొన్నారు. పట్టణానికి చెందిన పర్యావరణ ప్రేమికులు బాదల్‌గామ నగేష్, ఈయన సోదరుడు సంతోష్‌లు పట్టణ వాసులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గత పదిహేనేళ్లుగా పంపిణీ చేస్తున్న ఈయన ఈ ఏడాది కూడా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేశారు. పట్టణంతోపాటు గ్రామాల్లోనూ భారీగా వినాయక ప్రతిమలను భక్తులు ఏర్పాటు చేసిన పూజలు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



**వట్‌పల్లి సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**

మండలంలోని పోతులబోగుడ గ్రామంలో వినాయక చవితి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముద్దపురం రాజు ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ప్రారంభించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బాధితుడికి అండగా ఉప్పల వెంకటేష్



**రూ.10 వేల సాయం**

**వెల్దండ సెప్టెంబర్ 15 (వు దయం)**

మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు పోలే శ్రీరాములు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై కల్వకుర్తిలోని మహిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందజేసిన పదివేల రూపాయలను మంగళవారం ఆయన తరఫున సర్పంచ్ దన్ సింగ్ నాయక్. యువ నాయకులు పోలే అశోక్ సహాయాన్ని అందజేశారు.

# చిన్నోనిపల్లి లింక్ కెనాల్‌ను ఆర్డీఎస్ 12ఏకు అనుసంధానం చేయాలి

**– కలెక్టర్‌ను కోరిన సింధనూర్ సర్పంచ్, రైతులు**

**అయిజ, సెప్టెంబర్ 15 (వు దయం ప్రతినిధి)**

అయిజ మండలంలోని సింధనూర్, కుట్కనూర్ గ్రామాల రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాలని సింధనూర్ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్, మాజీ ఎంపీటీసీ సుధారాణి రవిరెడ్డి, రైతులు విజయ్ కుమార్, దేవేందర్, జనార్ధన్ గౌడ్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాను కోరారు. గట్టు మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి ఆర్డీఎస్‌కు ఏర్పాటు చేయనున్న లింక్ కెనాల్‌ను ఆర్డీఎస్ 12ఏ డిస్ట్రిబ్యూటర్‌కు అనుసంధానం చేసి సాగునీరు అందించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 12ఏ డిస్ట్రిబ్యూటర్ కింద సుమారు వెయ్యి ఎకరాల సాగుభూమి ఉందని వివరించారు. ప్రస్తుతం గ్రామాల ప్రజల అవసరాల కోసం తాగునీరు విడుదల చేయడంతో పాటు, యాసంగి పంటలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆర్డీఎస్ చీఫ్ ఇంజనీర్‌తో ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలి

**తక్కువ బరువు చిన్నారులకు ప్రత్యేక ఆహార కిట్లు – కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల, సెప్టెంబర్ 15 (వుదయం కరస్పాండెంట్)**



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పోషణ మాసం కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ నెల 9 నుంచి అక్టోబర్ 8 వరకు 'మన అంగన్వాడి - మన బాధ్యత' నినాదంతో పోషణ మాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరు నెలల వరకు శిశువులకు తల్లిపాలు అందించడం, అంగన్వాడి చిన్నారులు బాలామృతాన్ని సద్వినియోగం చేసుకోవడం, సమతుల్య పోషకాహారం తీసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎత్తుకు తగిన బరువు లేని చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్య వివరాలను చైల్డ్ డెవలప్‌మెంట్ కార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య సమస్యలున్న పిల్లలను గుర్తించి అవసరమైతే హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ బరువు ఉన్న చిన్నారులకు ప్రత్యేక ఆహార కిట్లు అందించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాల వద్ద పోషణ వాటికలు ఏర్పాటు చేసి కూరగాయలు, ఆకుకూరలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 22 నుంచి జిల్లాలోని హైస్కూళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్న సుమారు 40 వేల మంది విద్యార్థులకు హెల్త్ కార్డులు అందించి, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వివరాలను నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం పోషణ మాసానికి సంబంధించిన గోడ పత్రికలు, 'బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు' బుక్‌లెట్లు, ఎస్ఎస్ఏఫ్ గోడపత్రికలను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీడబ్ల్యూఓ సునంద, డీఈఓ విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ డాక్టర్ సంధ్య కిరణ్మయి, డీపీఓ శ్రీకాంత్, డీఆర్డీఓ ముషాహిదా బేగం, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతు కరెంట్‌పై కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్!

**24 గంటల ఉచిత విద్యుత్ హామీ.. కరెంట్ కోతలే మిగిలాయా?**
**లోఓల్టేజీతో మోటార్లు మాయం.. రైతు జేబుకు చిల్లు**
**గ్రామాలు అంధకారంలో.. పాలకులు అధికార వెలుగుల్లో**
**ఇది రైతు ప్రభుత్వం కాదు.. రైతు దగా ప్రభుత్వం: గొంగళ్ల రంజిత్‌కుమార్**

**గద్వాల సెప్టెంబర్ 15 (వుదయం బ్యూరో)**



ఎన్నికల ముందు హామీల వర్షం.. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుపై నిర్లక్ష్యం! వ్యవసాయానికి 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ హామీని గాలికి వదిలేసిందని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్‌కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విద్యుత్ కోతలు, లోఓల్టేజీతో రైతులు నానా అవస్థలు పడుతున్నా పాలకులకు చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు. రైతు సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి.. రైతుల సమస్యలనే పట్టించుకోని ప్రభుత్వం ఇది రైతు దగా ప్రభుత్వం అని మండిపడ్డారు.రైతు మోటారు కాలిపోతే నష్టపోయేది రైతే.. పంట ఎండిపోతే నష్టపోయేది రైతే.. కరెంట్ కోసం రాత్రంతా పొలంలో తిరిగినా బాధ్యత వహించేది రైతే. మరి రైతు కోసం ప్రభుత్వం ఏం చేస్తోంది?" అని ప్రశ్నించారు.హామీలు ఎక్కడ? అమలు ఎక్కడ? ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని రంజిత్‌కుమార్ ఆరోపించారు. 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతు బీమా ప్రీమియం చెల్లింపులో నిర్లక్ష్యం చేయడం వల్ల రైతు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. పంట రుణమాఫీ విషయంలోనూ అనేక మంది రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందలేదని విమర్శించారు. రైతుకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామం నుంచి గద్వాల వరకు ఉద్యమాన్ని తీసుకెళ్తాం" అని రంజిత్‌కుమార్ స్పష్టం చేశారు.భారీగా రైతుల హాజరు ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బుచ్చిబాబు, రంగస్వామి, వెంకట్రాములు, విష్ణు, గోవిందు, బలరాం నాయుడు, రవి, సలీం, సుభాష్, లక్ష్మన్న, గోపాల్, మీసాల కిష్టన్న, చిన్న రాముడు, జమ్మన్న, విజయ్, భీమన్‌గౌడ్, దయాకర్, వెంకటేష్, అమ్రేష్, వాసు, నర్సింహా, సర్వేష్, రాము, మల్దకల్ ఆంజనేయులు తదితరులు, పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలన్నీ గాలికొదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం

**శక్తి కేంద్ర సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ధ్వజం**

**అయిజ, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని బీజేపీ అయిజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆరోపించారు. మంగళవారం అయిజ మండలం భూంపురం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మండల శక్తి కేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2,500, రైతు భరోసా రూ.7,500, ఫసల్ బీమా, రూ.500కే గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పరస్పర ఆరోపణలకే పరిమితమయ్యాయని అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, 22ఏ చట్టం తదితర అంశాలపై చర్చించాల్సి ఉన్నప్పటికీ అసెంబ్లీలో ఇరు పార్టీలు గొడవలతో సమయం వృథా చేస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలోని అనేక గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేకపోగా, రహదారులు అధ్వానంగా మారి కంకర తేలడంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో అమలవుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలేనని తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ కాషాయ జెండా ఎగరడం ఖాయమని గోపాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బూత్ అధ్యక్షుడు బోయ వీరాంజనేయులు, అయిజ పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, సవరణ భీమేష్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# అఖిల ను సన్మానించిన కౌన్సిలర్ ఎన్. సంపత్ కుమార్

**నీట్ ర్యాంక్ సాధించి ఎంబిబిఎస్ సీటు "పొందిన అఖిలకు ప్రజాప్రతినిధుల ప్రశంసలు"**

**కోహీర్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**



కోహీర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో అఖిల కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
నీట్ (NEET) పరీక్షలో అత్యుత్తమ ర్యాంక్ సాధించి.ఎంబిబిఎస్ (MBBS) సీటు సాధించి ఆమె వార్డుకు, కోహీర్ గ్రామానికి ఎంతగానో మంచి పేరు తెచ్చింది. 2వ వార్డు కౌన్సిలర్ N. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సన్మాన వేడుకను ఏర్పాటు చేశారు.
భీమ్ నగర్ కాలనీలోని సమాజ సేవా సమితి సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.స్థానిక నాయకులు మరియు ప్రజాప్రతినిధులు అఖిలను శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కౌన్సిలర్ సంపత్ మాట్లాడుతూ అఖిల తన తండ్రి పడ్డ కష్టాన్ని, ఆయన చెమట చుక్కలను తన చదువుకు సిరా చుక్కలుగా మార్చుకుంది. పేదరికాన్ని మరియు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అఖిల విజయం సాధించింది.ప్రతిభ అనేది ఎవరి సొంతం కాదని, కృషి ఉంటే ఎవరైనా తను అనుకున్నది సాధించవచ్చని ఆమె నిరూపించింది.అన్నారు అఖిల పట్టుదల మరియు నిరంతర శ్రమ మిగతా విద్యార్థులకు ఎంతో మార్గదర్శకంగా నిలిచిందని వారు తెలియజేసారు కౌన్సిలర్ సంపత్ కుమార్ అఖిల కృషిని, ఆమె తల్లిదండ్రుల త్యాగాన్ని ప్రత్యేకంగా కొనియాడారు.
భవిష్యత్తులో ఆమె ఉత్తమ వైద్యురాలిగా రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజానికి, ముఖ్యంగా నిరుపేద ప్రజలకు ఆపద్బాంధవురాలిగా మంచి వైద్య సేవలు అందించాలన్నారు.ఈ విజయం స్థానిక కాలనీ యువతకు ఎంతో స్ఫూర్తిని, సరికొత్త ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.
పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందించాలని పిలుపునిచ్చారు.కష్టపడి చదివితే ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని ఈ సందర్భంగా చెప్పారు.పిల్లలకు మంచి విద్యను అందించడమే తల్లిదండ్రులు ఇచ్చే అతిపెద్ద ఆస్తి అని అభిప్రాయపడ్డారు.
సమాజ సేవా సమితి సభ్యులు అఖిల భవిష్యత్తు సాధనలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.
అఖిల విజయం పట్ల భీమ్ నగర్ కాలనీ ప్రజలు,సంతోషం, ఆనందం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ అఖిల సాధించిన వైద్య సీటు గురించి గర్వంగా మాట్లాడుకుంటున్నారు.
కాలనీ ప్రతినిధులు మరియు స్థానిక యువకులు ఈ సన్మాన వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు.
అఖిల కుటుంబ సభ్యులు కౌన్సిలర్‌కు, సమితి సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.విద్యారంగంలో కోహీర్ మున్సిపాలిటీకి చెందిన పిల్లలు ఇలాగే ముందుకు సాగాలని కోరారు.గ్రామంలోని విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.విచ్చేసిన కాలనీవా సులకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు కుటుంబ సభ్యులు దన్యవాదలు తెలిపారు

# తనిఖీల్లో ధాన్యం నిల్వల్లో భారీ తేడా


**వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 15 ....**



శివ్వంపేట మండలం గూడురు శివారులోని శ్రీ సాయి వెంకటరమణ రైసిమిల్లుడిలో మంగళవారం జిల్లా, హైదరాబాద్కు చెందిన విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా 2022-23 రబీ సీజన్కు సంబంధించి 6,026 బస్తాల ధాన్యం తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు జిల్లా సివిల్సప్లై ఇన్స్పెక్టర్ తాటి నర్సింలు తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి రూ.53లక్షల91వేల606 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ధాన్యం నిల్వలు, రికార్డుల్లో వ్యత్యాసాలపై విజిలెన్స్ అధికారులు వివరాలను నమోదు చేసుకుని తదుపరి చర్యల కోసం సంబంధిత అధికారులకు నివేదిక సమర్పించనున్నట్టు తెలిపారు.

# ఆర్థిక పరిస్థితి బాగోలేక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య

**యాలాల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి.)**



: ఆర్థిక పరిస్థితి బాగాలేక మనస్థాపన గురైఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం యాలాల మండలం నాగ సమాందర్ గ్రామంలో చోటుచేసుకుంది. యాలాల ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగసముదర్ గ్రామానికి చెందిన బొక్కెన అంతప్ప (45) వ్యవసాయం చేసుకొని కుటుంబాన్ని పోషిస్తూ జీవిస్తున్నాడు. తన యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఉదయం తెల్లవారుజామున దూలానికి వైరుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య బయటికి వెళ్లడంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాలాల ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు.

# రెండో రోజు నవరాత్రి ఉత్సవాలు



**భక్తులకు అన్నదానం చేసిన కత్తి కార్తిక గౌడ్**

**దుబ్బాక, సెప్టెంబర్ 15, వుదయం:**

దుబ్బాకలో కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు రెండో రోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా, స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తిక గౌడ్ స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేసి, అందరికీ నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# వినాయక మండపాలకు పారిశ్రామికవేత్త రూ.98 వేల విరాళం

**అయిజ మండలం సింధనూరులో సేవా కార్యక్రమాలకు కొనసాగుతున్న చేయూత**

**అయిజ సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం సింధనూరు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త మూలగుండం శివరామకృష్ణ స్వామి ఎనిమిది వినాయక మండపాలకు విగ్రహాల కొనుగోలు కోసం రూ.98 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన సేవలను అభినందిస్తూ గ్రామ యువకులు, ప్రజలు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# శ్రావణమాస ముగింపు సందర్భంగా లక్ష బిల్వార్చన

**సదాశివపేట వుదయం :**

జంగమయ్య గుట్టలోని శ్రీ కోటి బిల్వ లింగేశ్వర క్షేత్రంలో శ్రావణమాస ముగింపు సందర్భంగా శ్రీ షడ్యక్షర్య 108 శివయోగి శివాచార్య మహాస్వామికి లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు అవధ సుధాకర్, మహేష్ స్వామి, పటాన్‌చెరు గౌరవాధ్యక్షులు సందిగామ శంకరప్ప, ప్రధాన కార్యదర్శి శంకరయ్య స్వామి, అందోల్ తాలూకా అధ్యక్షులు పట్లోళ్ల అశోక్, ఎద్దుల సంగమేశ్వర్, పట్లోళ్ల నాగేశ్వర్, జిల్లా జాయింట్ సెక్రటరీ నాగరాజు, పటాన్‌చెరు తాలూకా అధ్యక్షులు బసవరాజ్, డి. చంద్రశేఖర్, బీరంగూడ అధ్యక్షులు బసవరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, నాగరాణి, వసంత, వినోద తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో నేల సారం పరిరక్షణ



**సాగు ఖర్చులు తగ్గుతాయి.. పర్యావరణానికి మేలు**
**జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 15(వుదయం):**

ప్రకృతి వ్యవసాయంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల సారం పెంపొందించుకోవచ్చని, పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి అన్నారు. మంగళవారం రాయపోల్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) పథకంపై రైతులకు అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయం వల్ల సాగు వ్యయం తగ్గడంతో పాటు నేల సారం, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. దీర్ఘకాలంలో భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ స్థిరమైన దిగుబడులు పొందే అవకాశం ఉంటుందన్నారు.
.ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన అవశేషాలు తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారం లభించడంతో పాటు నేల, నీరు, గాలి కాలుష్యం తగ్గుతుందని పేర్కొన్నారు.

**సన్న వడ్ల రైతులు నమోదు చేసుకోవాలి**

ప్రభుత్వం బోనస్ అందిస్తున్న ఏడు సన్న వరి రకాలను సాగు చేస్తున్న రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ల వద్ద సెప్టెంబర్ 17లోపు పంట వివరాలను నమోదు చేసుకోవాలని స్వరూప రాణి సూచించారు. సొంత విత్తనాలతో సాగు చేసిన రైతులు స్వీయ ధ్రువీకరణ ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.
పంట వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలిజిల్లాలోని అన్ని గ్రామాల్లో డిజిటల్ విధానంలో క్రాప్ బుకింగ్ నిర్వహిస్తున్నందున రైతులందరూ తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. పంటల వివరాలు సక్రమంగా నమోదయ్యేలా రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు చెరువులకు జలకళ

**- రెండు రోజులుగా కురుస్తున్న వర్షా లతో అలుగు పారుతున్నవైనం**
**- రాయపోల్ నల్లచెరువు, కొత్తపల్లి, టెంకంపేట్ చెరువులకు జలకళ**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 15 (వుదయం):**



ఎట్టకేలకు వరుణుడు కరుణించడంతో రాయపోల్ మండలంలోని చెరువులు, కుంటలకు జలకళ సంతరించుకుంది. గత కొంతకాలంగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నప్పటికీ చెరువులు పూర్తిస్థాయిలో నిండకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. అయితే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని పలు చెరువులు నిండిపోతూ అలుగు పారుతున్నాయి. ఇటీవల ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో వర్షపాతం సాధారణ స్థాయిలో ఉండకపోవచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు ముందస్తుగా సూచించారు. ఈ నేపథ్యంలో వరి సాగును తగ్గించి తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాలు, మెట్ట పంటల వైపు రైతులు మళ్లాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చెరువులు నిండుతుండటంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.మండలంలోని మరిన్ని చెరువులు, కుంటలు కూడా పూర్తిస్థాయిలో నిండితే రబీ పంటల సాగుకు నీటి ఇబ్బందులు తగ్గుతాయని రైతులు పేర్కొంటున్నారు. చెరువుల్లోకి భారీగా నీరు చేరడంతో సాగునీటితో పాటు భూగర్భ జలాల పెరుగుదలకు అవకాశం ఏర్పడిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బైరాన్‌పల్లి సభను జయప్రదం చేయాలి



**17న దుద్దెడ క్రాస్ నుంచి బైరాన్‌పల్లి వరకు ఎర్రజెండా బైక్ ర్యాలీ**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 15:**

ఈ నెల 17న బైరాన్‌పల్లిలో నిర్వహించనున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను, దుద్దెడ క్రాస్ నుంచి బైరాన్‌పల్లి వరకు చేపట్టనున్న ఎర్రజెండా బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం 1946-1951 మధ్య సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. బైరాన్‌పల్లిలో నిజాం రజాకార్ల దమనకాండలో 96 మంది అమరులయ్యారని, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బైరాన్‌పల్లిలో నిర్వహించనున్న వార్షికోత్సవ సభకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు, జిల్లా నాయకత్వం హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు రంగారెడ్డి, మండల నాయకులు స్వామి, నాగరాజు, మహేందర్‌రెడ్డి, స్వామి, సతీష్, కనకయ్య పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 15.....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధి లోని నవపేట్ గ్రామానికి చెందిన MD. సలీం గారి ధర్మ పత్ని ఇటీవలే మరణించ డం జరిగింది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న మన యువనాయకులు శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత కష్టార్జితంలో కొంత వేచించి బాధిత కుటుంబానికి గ్రామస్తుల ద్వారా అంద చేశారు. బాధిత కుటుంబ సభ్యులు మహేశ్ గుప్త కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో MD. షాహిద్. నవాబ్. హైమద్ బాబా. జాహిద్. రాసిద. తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు తొలగి ప్రజలకు సుఖశాంతులు కలగాలి



**గోమారంలో కుటుంబీకులతో కలసి గణనాథుడికి పూజలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి...**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 15...**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్క రించుకుని శివ్వంపేట మండలం ఎమ్మెల్యే స్వగ్రామమైన గోమారం గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సు నీతలక్ష్మారెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో వినా యకుడిని 'పూజించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు, సంతోషం, అభివృద్ధి వెల్లి విరియాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, నాయకులు హనుమంతరెడ్డి, నర్సింహారెడ్డి, భిక్షపతి రెడ్డి, కుంట లక్ష్మణ్, యువ నాయకులు శ్రీనివాస్ డ్డి, శశిధరెడ్డి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**భూపాలపల్లి: సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)**

జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో ని రాపల్లికోట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంచిక వెంకటస్వామి కుమారుడు పంచిక విష్ణు ఇటీవల అపెండిక్స్ శస్త్రచి కిత్స చేయించుకోవడంతో ఈ విషయం తెలుసుకున్న మహాదేవపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మంగళవా రం రాపల్లికోట గ్రామానికి వెళ్లి విష్ణును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిం చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, నాయకులు ఎండి అలీమ్ ఖాన్, సుంకే మధు, అప్పాల ఐలయ్య, మురుకు ట్ల రాజు, రాజగోపాల్, భూపెల్లి రవితేజ, శివ, బోనగిరి సదాశివ్, సురేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెలసిన బొజ్జ గణపయ్య విగ్రహాలు




**బొజ్జ గణపయ్య విగ్రహాల వద్ద ఘనంగా పూజా కార్యక్రమాలు.**

**ఖానాపురం, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిది):**

మండల వ్యాప్తంగా వెలసిన బొజ్జ గణపయ్య విగ్రహాల వద్ద ఆయా గణపతి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్ర మాలను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ దేవత (బొడ్రాయి) సమీప గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహం వద్ద పూజా కార్యక్రమంలో కుడికాల సతీష్ పద్మాదంపతులు, బుడిగ శ్రీనుఅనిత దంపతులు, శ్రీ సీతారామచంద్రస్వా మి ఆలయంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహం వద్ద మచ్చిక అశోక్ గౌడ్ మాలత, పచ్చిగా కుమారస్వామిఎ ల్లమ్మ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొనగా ఆలయ అర్చక స్వామి పర్వ తపు శివప్రసాద్ శాస్త్రి ఘనంగా పూజా కార్యక్రమలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు వేములపల్లి ప్రకాష్ రావు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుడికాల సతీష్, ఉపాధ్యక్షులు గుండ్లప ల్లి విజయ్, గంగాపురం రాజు, కార్యద ర్శి పల్లెల్ల సోమేశ్వర్ రావు, క్యాషియర్ గంగాపురం రమేష్, సహాయకార్యదర్శి కామాని దేవా తో పాటు కార్యవర్గ సభ్యులు వాడ సభ్యులు అన్ని గ్రామాలలో ని ఆయా గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ



**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)**

ఇబ్రహీంపట్నం రైతు వేదికలో ఇబ్ర హీంపట్నం మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని ద్వారా మంజూరైన మూడు లక్షల 74 వేల రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల లబ్ధిదారులు తది తరులు పాల్గొన్నారు

# గణపతి రూపంలోనే ఇన్ని జీవిత సత్యాలా

**ఏనుగు తల నుంచి లంబోదరం వరకు దాగిన ఆధ్యాత్మిక రహస్యం ఇదే!...**

**గణపతి రూపం గురించి వివరించిన పెద్ద గోని జిన్నారం దంపతులు.....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 15.....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధి లోని గూడూరు గ్రామ వాస్తవ్యులు పెద్దగో ని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని గురించి ఇలా వివరించారు.గణపతి స్వరూపం ప్రణవ స్వరూపం జ్ఞానం, ఏకాగ్రత, వివేకానికి ప్రతీక గణపతి అవయవాల నుంచి 21 పత్రాల పూజ వరకు ప్రతి ఆచారం వెనుక ఒక ఆధ్యాత్మిక భావంగణనా థుని ఆరాధన కేవలం భక్తికి మాత్రమే పరిమితం కాదు. శారీరక ఆరోగ్యాన్ని, మానసిక స్థైర్యాన్ని, ఆధ్యాత్మిక ఉన్న తిని ప్రసాదించే ఒక సంపూర్ణ జీవన విధానం. జ్ఞానం, ఐశ్వర్యం కటాక్షించే గణపతి స్వరూపం ప్రణవ స్వరూపం. మానవులకు మాత్రమే కాకుండా సృష్టి లోని సకల ప్రాణులకు వినాయకుడు ఆరాధ్య దైవం. గణపతి స్వరూపాన్ని గురించి, గణపతి తత్వాన్ని గురించి శివ పురాణం, ముద్గల పురాణం, గణేశ పురాణాల్లో వివరించి ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పురాణాలు స్తుతించిన గణపతి స్వరూపం**

ముద్గల పురాణం ప్రకారం గణపతి స్వరూపం సంస్కృతంలోని 'ఓంకార' అక్షరాన్ని పోలి ఉంటుంది. ఓంకార మంటే 'ప్రణవం'! అందుకే గణనాథుని ప్రణవ స్వరూపమని అంటారు. సృష్టి ఆదికి ప్రణవం ఎలాగో, అలాగే గణపతి అన్నింటికీ మూలం. అందుకే ఏ పని ప్రారంభించాలన్నా ముందుగా గణ పతినే ప్రార్థిస్తాం. విఘ్న వినాయకుని ప్రార్థించకుండా చేసిన పనుల్లో ఎలాంటి ఆటంకాలు వస్తాయో పురాణేతిహాసా లు స్పష్టం చేస్తున్నాయి.

**తొలి పండుగ**

తెలుగు సంప్రదాయం ప్రకారం పండుగ ల్లో తొలి పండుగ వినాయక చవితి. ఈ పర్వదినం రోజు కుటుంబ సభ్యులంతా కలిసి గణనాథుని భక్తిశ్రద్ధలతో ఆరాధి స్తారు. ఇలలో జీవరాశులు వినాయకుని ఎప్పుడు ఎలా పూజించాయి? గణపతిని ఎలా ఆరాధించాయి? అనే విషయాలు గణేశ పురాణంలో స్పష్టంగా వివరించి ఉంది.

**సృష్టి ఆరంభంలో గణపతిని పూజించిన కశ్యప ప్రజాపతి**

బ్రహ్మదేవుని ఆదేశం మేరకు కశ్యప ప్రజాపతి సృష్టిని ఆరంభించే ముందు గణపతిని గురించి తపస్సు చేసాడు. అప్పుడు గణపతి ప్రత్యక్షమై సృష్టిని వి స్తరించే శక్తిని కశ్యప ప్రజాపతికి ప్రసా దించాడని పురాణాలు చెబుతున్నాయి. ఆ తర్వాత కశ్యప ప్రజాపతి తన భార్యలు దితి, అదితితో పాటు మరెందరో భార్యల తో కలిసి దేవ, రాక్షస, గంధర్వాదులనే కాకుండా క్రిమి కీటకాలు, పశుపక్ష్యాదు లను, సమస్త జీవరాశులు సృష్టింపజేసా డు. అటు తర్వాత కశ్యప ప్రజాపతి తాను సృష్టించిన జీవరాశులకు వారి వారి అర్హతను బట్టి గణపతిని సంబంధించిన ఏకాక్షరి, ద్వాదశాక్షరి, షోడశాక్షరి తదితర మంత్రాలను ఉపదేశించాడు. అప్పుడు సృష్టిలోని సమస్త జీవరాశులు వారికి ఉపదేశించిన మంత్రాలను అను సరించి అందుకు తగినట్లుగా ఉండే గణ పతిని పూజించారని గణేశ పురాణంలో వివరించి ఉంది.

**విజ్ఞాన విజ్ఞాన సర్వస్వం గణపతి స్వరూపం**

వినాయకుని స్వరూపం ఆద్యంతం విజ్ఞాన సర్వస్వం. స్వామి ఏకదంతం సత్యం అసత్యం, ద్వంద్వాలను అధిగ మించే ఏకత్వ సాధనకు, ఏకాగ్రతకు, వినయ సంపదకు ప్రతీక! ఏనుగు తల కలిగి ఉండడం అపార జ్ఞానశక్తి నిద ర్శనం! పెద్ద చెవులు ఎక్కువ వినాలని, చిన్న నోరు తక్కువ మాట్లాడాలని సూచి స్తుంది. చిన్న చిన్న కళ్లు సూక్ష్మ గ్రహణ శక్తికి తార్కాణం అయితే, లంబోదరం సకల విషయాలను జీర్ణించుకునే పరి పక్వతను సూచిస్తాయి. ఈ విధంగా విఘ్నేశ్వరుని ఆరాధన ఆటంకాలు, అవరోధాలను తొలగించి సత్కార్యాలను నిర్విఘ్నంగా నిర్వహించే శక్తిని, స్థైర్యా న్ని ప్రసాదిస్తుంది.

**మహిమాన్వితం గణపతి స్వరూపం**

ముద్గల పురాణం ప్రకారం 32 రకాల గణపతి మూర్తులున్నారు. అందులో బాల గణపతి, తరుణ గణపతి, భక్త గణపతి, సిద్ధి గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, నృత్య గణపతి, మహా గణపతి, ద్విజ గణపతి, లక్ష్మి గణపతి, విఘ్న గణపతి, క్షిప్ర గణపతి, వీర గణపతి, శక్తి గణపతి, హేరంబ గణపతి, విజయ గణపతి, ఊర్ధ్వ గణపతి అనే 16 స్వరూపాలు అత్యంత మహిమాన్వితమైనవని అంటారు. ఈ షోడశ గణపతులను ఒక్కో కోరిక తీరడానికి విడివిడిగా పూ జిస్తుంటారు.

**పత్రి ప్రీతి గణపతి**

ఆయుర్వేదంలో ఉపయోగించే ఔషధ గుణాలున్న 21 రకాల ఆకులను గణపతి పూజలో వినియోగిస్తాం. చేతితో తాకితేనే అనేక ఔషధ గుణాలు అందించే ఈ పత్రాలను గురించి అందరికీ పరిచయం చేయడం కోసమే గణపతి పూజలో పత్రి పూజకు ప్రా ధాన్యం కల్పించారు. ఈ 21 పత్రాల్లో గరిక పాత్ర మరింత ప్రశస్తమైనది. ఇతర ఆకులు లభించకపోయినా కేవలం గరికతో పూజిస్తే చాలు వినాయకుడు సంతృప్తి చెంది వరాలు కురిపిస్తాడు. ఈ వినాయక చవితికి గణపతి స్వరూపం లోని అంతరార్థాన్ని గ్రహించి ఆ బొజ్జ గణపయ్యను పాదాల నుంచి శిరస్సు వరకు వివిధ పత్రాలు సమర్పిస్తూ భక్తిశ్ర ద్ధలతో పూజిద్దాం. అప్పుడే ఈ వినాయక చవితి మనందరి జీవితాల్లో ఆనందాల ను నింపుతుంది అని తెలిపారు.

# గణపతి నవరాత్రులు ఎలా ప్రారంభమయ్యాయి

**వీటి వెనుక ఉన్న భారత చరిత్ర ఏమిటి!...**

**పండితులు ప్రసన్న ఆంజనేయ శర్మ.....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 15....**



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణేశుని ప్రత్యేక పూజలు నిర్వహించి. గణపతి నవరాత్రులు ఎలా ప్రారంభం అయ్యాయి వీటి వెనుక ఉన్న భారత చరిత్ర ఏంటి అని వేద పండితులు చాక రిమెట్ల ఆలయ కమిటీ చైర్మన్ ఫౌండర్ ప్రసన్నాంజనేయ శర్మ ఇలా వివరించా రు. గణపతి నవరాత్రుల మహోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. ఇది భారత స్వాతంత్ర సంగ్రామంలో ప్రజా చైతన్యాన్ని ఐక్యతను పెంపొందిం చడానికి ఉపయోగపడిన ఒక గొప్ప వి ప్లవాత్మక సామాజిక ఉద్యమం. ప్రాచీన కాలంలో వినాయక చవితి పూజలు ఇళ్లకే పరిమితమై ఇళ్లలోనే భక్తిశ్రద్ధలతో జరుగుతుండేవి. శాతవాహనులు రాష్ట్ర కుటుంబ విజయనగర రాజుల కాలం నుండి గణేష్ ఉత్సవాల ప్రస్తావన ఉన్న ప్పటికీ అందరూ ఇప్పట్లో వీధుల్లో గణ పతిని ప్రతిష్ట చేసి గణపతి నవరాత్రులు జరుపుకోవాలని ప్రధాన కారణం బ్రిటిష్ పాలన కాలంలో చోటు చేసుకున్న పరి ణామాలు. నేటి వినాయక చవితి నవరా త్రి ఉత్సవాల వెనుక చరిత్రలో జరిగిన కారణాలు ఏమిటో తెలుసుకుంటే. చత్రపతి శివాజీ మహారాజ్ కాలంలో మరాఠ సామ్రాజ్యంలో సాంస్కృతి. జాతీయ భావాన్ని పెంపొందించడానికి వినాయక ఉత్సవాలను ప్రాచుర్యంలో కి తెచ్చారు. విశ్వాల పాలనలో వినా యకుడి వారి కులదైవం కావడంతో పూణేలోయి ఉత్సవాలు రాజ్య పండుగల వైభవంగా సాగేవి. అయితే 1818లో పిష్వాల పాలన అంతరించి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారం చేపట్టిన తర్వాత ఈ ఉత్సవా లు ప్రారంభాన్ని కోల్పోయాయి. ప్రజలు ఇళ్లలోనే రహస్యంగా లేదా వ్యక్తిగతంగా పూజలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితు ల్లో 19వ శతాబ్దం చివరలో ఒక పెద్ద మార్పు వచ్చింది. 1857లో సిపాయిల తిరుగుబాటు తర్వాత భారతదేశంలో స్వాతంత్ర కాంక్ష తీవ్రమైంది దీనిని అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం 1892 ప్రాంతంలో తీవ్రమైన ఆంక్షలు విధించింది. భారతీయ ప్రజలు రా జకీయంగా సమావేశం కాకుండా గుమి కూడకుండా నిషేధాజ్ఞలు విధించారు. ఐదుగురి కంటే ఎక్కు వమంది ఒకచోట చేరడం నేరంగా పరిగణించబడేది. ప్రజా సంఘాలు రాజకీయ సమావేశాలపై కఠినమైన నిగా ఉండేది. ఈ క్లిష్ట సమయంలో స్వా తంత్య. సమరయోధుడు లోకమాన్య బిపిన్ చంద్రపాల్ లాలా జలపతిరాయ్ తో కలిసి పనిచేసిన గొప్ప నాయకుడు లోకమాన్య బాల్ గంగాధర్ తిలక్ ఒక అద్భుతమైన ఆలోచన చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం రాజకీయ సమావేశాలపై నిషేధం విధించింది కానీ. మతపరమైన ఆచారాలు ఉత్సవాలపై నేరుగా జోక్యం చేసుకోలేకపోయింది. ఈ అవకాశాన్ని తిల తెలివిగా ఉపయోగించుకున్నారు. 1893లో పూణేలో ఆయన సార్వజనిక గణేష్ ఉత్సవ మండల్ ని ప్రారంభించి. ఇళ్లలోని పూజను ఈదులకి బహిరంగ వేదికలకి తీసుకువచ్చారు.

తిలక్ గణపతి ఉత్సవాలను ఒక సామాజిక రాజకీయ వేదికగా మలిచారు. పందిళ్లు వేసి గణపతి విగ్రహాలను పరిశీలించడం ద్వారా ప్రజలందరూ ఒకచోట చేరే అవకాశం లభించింది. కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ ఒకే వేదిక పైకి వచ్చి కల వడానికి ఈ ఉత్సవాలు తోడ్పడాయి. ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కా ర్యక్రమాలు నాటకాలు పద్య పటనాలు నిర్వహించేవారు. వీటితోపాటు దేశ భక్తి ఉపన్యాసాలు ఇస్తూ స్వాతంత్ర ఉద్యమం భావాలను బ్రిటిష్ పాలనలో అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ తొమ్మిది లేదా పది రోజుల ఉత్సవాల కాలంలో విప్లవాకారులు. స్వాతంత్ర సమరయోధులు రహస్యంగా సమావే శమై ప్రణాళికలు రచించుకోవడానికి వీలు కలిగింది. బ్రిటిష్ గూఢచారులు పందిళ్లలో ఏం జరుగుతుందో కనిపె ట్టడం కష్టమయ్యేది. తిలక్ స్థాపించిన కేసరి మరాఠా వార్తాపత్రికల ద్వారా ఈ గణపతి నవరాత్రుల సమావేశం మహారాష్ట్ర అంతట మాత్రమే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాలకు వేగంగా వ్యాపించింది. ముంబై పోనీ నాగపూర్ వంటి నగరాల్లో వేలాదిగా సర్వజనిక మండపాలు వెలిశాయి. స్వాతంత్ర ఉద్యమంలో ఈ ఉత్సవాలు అందించిన చైతన్యం వెలకట్టలేనిది. ప్రజలలో జాతీయ సమైక్యతను ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో గణపతి నవరాత్రులు కీలకపాత్ర పోషించాయి. 1947లో దేశానికి స్వాతంత్రం లభించినప్పటికీ తిల ప్రారంభించిన ఈ సంప్రదాయం భారతదేశ సాంస్కృతిక వైభవానికి ప్రతి కగా నిలిచిపోయింది. కాలక్రమమైన ఈ నవరాత్రుల ఉత్సవాలు మహారాష్ట్ర సరి హద్దులు దాటి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు ఉత్తర భారతదే శం అంతట విస్తరించాయి హైదరాబా దులోని ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు లాల్బాగ్ చారాజా వంటివి ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. ఈనాడు గణపతి నవ రాత్రులు కేవలం పూజలకే పరిమితం కాకుండా రకరకాల సామాజిక సేవా కార్యక్రమాలు వైద్య శిబిరాలు రక్త దాన శిబిరాలు పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమాలకు వేదికగా మారుతున్నాయి. ఈ విధంగా భక్తి భావంతో మొదలై స్వాతంత్ర ఉద్యమ ఆయుధంగా రూపాంతరం చెంది నేడు మహోన్నత సామాజిక ఉత్సవంగా విలజిల్లుతున్న గణపతి నవరాత్రుల వేడుక శతాబ్దాల భారతీయ చరిత్ర సమరయోధుల ఆలోచనలు ప్రజల ఐక్యత శక్తి దాగి ఉన్నాయని వారు వివరించారు.

# గణేశుని జనన వృత్తాంతం

**వివరించిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 15.....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరి ధిలోని గ్రామాలలో గల్లి గల్లిన గణేష్ మండపాలు ఏర్పాటు చేసి వాటిలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి సంబ రాలను అంబరాని అంటే ఎలా భక్తులు మహానందంగా సంబరాలు చేసుకుం టున్నారు. నేడు శ్రీ గురు పీఠంలో కొ లువుదీరిన శ్రీ గణేశునికి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఈ గణనాథుని జననం గురించి గూడూరు గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్ద గౌని జిన్నారం శివకుమార్ గౌడ్ ఇలా వివరించారు. గణేశుని జననం మరియు ఆయన విభిన్న వృత్తాంతాలు ఎందుకురా అన్నంలో చాలా ప్రాముఖ్యమైనవి. పార్వతీదేవి కైలాసంలో స్నానానికి వెళ్లే ముందు తన ఒంటిపై ఉన్న పసుపు ముద్దతో ఒక బాలుని తయారుచేసి. అతనికి ప్రాణం పోసి కాపలాగా ఉంచింది. అటుగా వచ్చిన పరమశివుని ఆ బాలుడు లోపలికి వెళ్లకుండా అడ్డుకు న్నాడు.

ఆగ్రహించిన శివుడు ఆ బాలుడు తలను ఖండించాడు.

జరిగిన విషయం తెలుసుకుని పార్వతి దేవి విలపించడంతో శివుడు ఉత్తర దిశగా వెళ్లి ఎక్కడైనా కనిపిస్తే ఏనుగు తలను తీసుకొని రమ్మని తన గణాలను ఆదేశించాడు.

వారు తెచ్చిన ఏనుగు తలను ఆ బాలుడికి శరీరానికి అమర్చి పునర్జీవ తం ప్రసాదించారు. ఆయనే గజానను డు వినాయకుడు.

**ఏకదంతుడు ఎలా అయ్యాడు ?**

పరుశరాముడు కైలాసానికి వచ్చి శివుని కావాలని ప్రయత్నించగా గణేషుడు అడ్డుకున్నాడు. దీంతో వారిద్దరి మధ్య యుద్ధం జరిగింది పరిసరాముడు తన గొడ్డలితో వినాయకుడిపై దాడి చేయగా అది శివుడి ఇచ్చిన గొడ్డలి కాబట్టి దాన్ని గౌరవిస్తూ గణేషుడు ఆ దిబ్బను తన దంతం పై తీసుకున్నాడు అప్పటినుండి ఆయన ఏకదంతుడు అయ్యాడు.

**వినాయక చవితి -చంద్రుని శాపం.**

ఒకసారి గణేషుడు తన వాహనమైన మూషికంపై వెళుతూ కింద పడిపోగా అది చూసి చంద్రుడు నవ్వాడు.

తనను చూసి పరిహాసించిన చంద్రుని కి గణపతి క్షయ రోగముతో నశించి పోవాలని శాపం పెట్టారు.



ఆ తరువాత చంద్రుడు శివుని తపస్సు చేసి వినాయకుని వేడుకోగా భాద్రపద శుక్ల చవితి రోజు మాత్రం ఎవరు చంద్రుని చూడకూడదని చూస్తే అపనిం దలు పాలవుతారని గణేశుడు నిబంధన పెట్టాడు అందుకని నేడు చంద్రుని చూ డకూడదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగయ్య పల్లి లో భారీ వర్షా నికి కట్టు కాలువకు గండి

**వృధాగా పోతున్న నీరు....**

**జెసిపి తో వెంటనే మరమ్మతులు చేపట్టిన ఉపసర్పంచ్ తాటి పవన్ గుప్తా....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 15.....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధి లోని గంగయ్య పల్లి గ్రామానికి చెందిన ఉడుగుల చెరువుకు వరద నీరు వచ్చే కట్టు కాలువకు నిన్న కురిసిన భారీ వర్షానికి గండిపడి. దీంతో వర్ధనీరు బయటకు వృధాగా పోవడంతోపాటు కట్టు కాలువకు మరింత నష్టం జరిగే అవకాశం ఏర్పడింది. ఇట్టి విషయం తెలుసుకున్న గంగయ్య పల్లి గ్రామ ఉపసర్పంచి తాటి పవన్ కుమార్ గుప్తా వెంటనే స్పందించి ఉదయం జెసిపి ని ఏర్పాటు చేసి గండి పడిన ప్రాంతంలో మట్టి పోయించి కాలువకు మరమ్మతులు చేయించారు. వరద నీటి ప్రహానికి ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు చేప ట్టారు. గ్రామానికి సంబంధించిన ప్రతి సమస్యను తన సమస్యగా సేకరించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చే స్తున్న ఉపసర్పంచ్ ను గ్రామస్తులు అభి నందించారు. అనంతరం ఉపసర్పంచ్ పవన్ కుమార్ గుప్త మాట్లాడుతూ భారీ వర్షాలు కురవడంతో చెరువులకు. కట్టు కాలువలకు గండిపడడం గమనించి తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని. అదేవిధంగా గ్రామస్తులు తమ పురాతన ఇండ్లలో ఉండి వర్షానికి కూలిపోవడం జరుగుతుంది కనుక ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులు ఎందుకు?...

**గురుదేవులు మహర్షి వేద పండితులు శాస్త్రుల వామన శర్మ....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 15.....**



గణపతి నవరాత్రుల గురించి వేద పండితులు మహర్షి గురుదేవులు శాసుల వామన శర్మ గణేశుని పూజ అనంతరం నవరాత్రులు అంటే ఏమిటి దాని ప్రభావం ఏంటి అనే అంశం మీద వివరించారు వారి మాటల్లో భాద్రపద మాసంలో వానలు పడుతూ, ఎక్కడిక క్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయ డంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్ప టికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచో ట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినా యకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జ నం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువు లోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషదగుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిది రోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుం దని నమ్మటం మూఢ నమ్మకం కాదు ! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది ఈ విషయాన్ని మనమందరం దృష్టిలో పెట్టుకొని స్వా మివారిని కొలుసుకోవాల్సిందిగా నవ రాత్రుల్లో భాగంగా మనము నిత్యము ఉదయం సాయంత్రం స్వామివారిని దర్శించుకోవాలని ఆయన వివరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సదాశివపేటలో సామూహిక గణేష్ ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశం

**సదాశివపేట సెప్టెంబర్ 15 (వుదయం):**




సదాశివపేట: పట్టణంలో నిర్వహిం చనున్న 46వ సామూహిక గణేష్ ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి రేపు బుధవారం (16092026) ఉదయం 11:00 గంటలకు స్థానిక శ్రీ రామ కళా మందిరంలో కీలక సమావేశం జరగనుంది. నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లు, అలాగే వినాయక మండపాల వరుస క్రమ సంఖ్య (నంబర్ల కేటాయింపు) తదితర అంశాలపై సమగ్రంగా చర్చించేందు కు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సామూహిక గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. పట్టణంలోని వినాయక మండప నిర్వాహకులం దరూ బాధ్యతగా, సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# గణపతి ఆశీస్సులతో అభివృద్ధి చేస్తాం

**తొర్రూరు సెప్టెంబర్ 16 (వుదయం ప్రతినిధి):**

ఇష్ట దైవం గణపతి ఆశీస్సులతో పాల కుర్తి నియోజకవర్గంలో అన్ని మండ లాలను అభివృద్ధి చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకునికి ఝాన్సీ రెడ్డి పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడు తూ....పేదల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంద ని గుర్తు చేశారు. గణపతి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంద ని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశ స్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. మట్టి గణపతితో పర్యావరణానికి మేలు చేకూరుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో నీటి కాలుష్యం జరు గుతుందన్నారు. ప్రజలు శాంతియుత వాతావరణం లో వేడుకలు జరుపుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ కౌన్సిలర్ జాటోత్ బద్రు నాయక్,నాయకులు గంజి వి జయపాల్ రెడ్డి, చిత్తలూరు శ్రీనివాస్, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, జక్క మహబూబ్ రెడ్డి, పేరటి యాకుబ్ రెడ్డి, బిక్షం గౌడ్, కర్ర అశోక్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, శీను నాయక్, వెలుగు మహేశ్వరి,రమేష్ నాయక్, మహేష్ యాదవ్, ధర్మారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు



**ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం.**
**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి.**

**పరకాల, సెప్టెంబర్ 15 (వు దయం ప్రతినిధి ):**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.
మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన 272 మంది లబ్ధిదారులకు రూ.1,05,00,825 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆపన్నహస్తంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల భారంలో కూరుకుపోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి పథకాల అమలులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ.500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీలేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని రేవూరి ప్రకాశ్‌రెడ్డి వివరించారు.
పరకాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ.. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# విమోచన దినోత్సవం బీజేపీతోనే సాధ్యం

**సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి..**
**అమరవీరుల పోరాట గాథలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి.**
**డా. సిరంగి సంతోష్ కుమార్.**

**పరకాల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**



హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. సిరంగి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. కేవలం ఒక చారిత్రక ఘట్టంగా కాకుండా.. స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను గుర్తుగా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. 1948లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని సంతోష్ కుమార్ గుర్తుచేశారు. ఈ చారిత్రక ఘట్టానికి తెలంగాణ ప్రజల పోరాటం, ఎందరో అమరవీరుల త్యాగాలు అండగా నిలిచాయని పేర్కొన్నారు. పరకాల అమర వీరుల త్యాగం మరువలేనిది
హైదరాబాద్ సంస్థాన విలీన పోరాటంలో పరకాల ప్రాంతానికి ప్రత్యేకమైన చారిత్రక స్థానం ఉందని డా. సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. జాతీయ జెండాను ఎగురవేసేందుకు, స్వేచ్ఛ కోసం పోరాడేందుకు ముందుకొచ్చిన ప్రజలపై నాటి నిజాం, రజాకార్ల బలగాలు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. పరకాలగడ్డపై జరిగిన ఈ వీరోచిత పోరాటాన్ని కేవలం ఒక ప్రాంత చరిత్రగా కాకుండా తెలంగాణ చరిత్రలో కీలక అధ్యాయంగా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పరకాల అమరవీరుల త్యాగాలు, వారి పోరాట స్ఫూర్తి, స్వాతంత్ర్యం కోసం వారు చేసిన ప్రాణత్యాగాల గురించి రాబోయే తరాలకు తెలియజేయాలని కోరారు. పాఠ్య పుస్తకాల్లో చరిత్రకు చోటివ్వాలి: అమరవీరుల త్యాగాలు మరుగున పడకుండా వారి పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలు, చరిత్ర పుస్తకాలు, పాఠ్యాంశాల్లో సముచితంగా పొందుపరచాలని సంతోష్ కుమార్ సూచించారు. ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత కోసం గత తరాలు చేసిన త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియజేయాలని, చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను భావితరాలకు అందించాలని ఆయన స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడంలో వెనుకంజ వేసిందని విమర్శించారు.
అధికారికంగా నిర్వహించాలి
ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా సెప్టెంబర్ 17న బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలను ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాయని డా. సిరంగి సంతోష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రను భావితరాలకు అందించడం, పరకాల అమరవీరుల త్యాగాలను చిరస్థాయిగా నిలిపేలా చేయడం, వారి పోరాట గాథలను పాఠ్యాంశాల్లో చేర్చడం ద్వారా మాత్రమే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని డా. సిరంగి సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

# సబ్‌స్టేషన్‌కు అదనపు విద్యుత్ సామర్థ్యం



5 ఎంవీఏ నుంచి 8 ఎంవీఏకు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అప్‌గ్రేడ్

**రాయపర్తి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**

ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వినియోగదారుల అవసరాలను తీర్చేందుకు రాయపర్తి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సామర్థ్యాన్ని పెంచారు. సబ్‌స్టేషన్‌లోని రెండు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఒకదానిని 5 ఎంవీఏ నుంచి 8 ఎంవీఏకు అప్‌గ్రేడ్ చేశారు.అప్‌గ్రేడ్ చేసిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఛార్జింగ్ చేసిన సందర్భంగా వరంగల్ సర్కిల్ ఎస్ఈ శ్రీ ఆనందం మాట్లాడుతూ.. పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను యుద్ధప్రాతిపదికన, వినియోగదారులకు అంతరాయం లేకుండా తీర్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అత్యంత తక్కువ సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ ఛార్జింగ్ ప్రక్రియను పూర్తి చేసి విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచినట్లు పేర్కొన్నారు. ఈ సామర్థ్య పెంపుతో రాయపర్తి ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవకాశం ఏర్పడిందని విద్యుత్ అధికారులు తెలిపారు. అన్ని వర్గాల వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వరంగల్ రూరల్ డివిజన్ డీఈ బి. దానయ్య, కన్స్ట్రక్షన్ డీఈ హర్షి, ఏఈలు నటరాజ్, సర్వేశ్వర్, ఏఈలు శ్రీధర్, తరుణ్, సబ్‌ఇంజనీర్ విక్రమ్, ఎస్ఎల్ఐ రవీందర్, ఎల్ఐ దామోదర్, ఎల్ఎం వెంకన్నతో పాటు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసం వారోత్సవాలు


**తల్లి తన బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడం మొదటి కానుక**
**పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం.**
**గ్రామ సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి**

**పర్వతగిరి ,సెప్టెంబర్ 15 ( వుదయం ప్రతినిధి. ):**



పర్వతగిరి మండలం వడ్లకొండ అంగన్వాడీ సెంటర్లలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ డెక్క సునీత కుమారస్వామి సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ప్రాజెక్టు ఐసిడిఎస్ పర్వతగిరి మండలం అన్నారం సెక్టర్ సూపర్వైజర్ స్వరూప రాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లి తన బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రు పాలు ఇవ్వడం మొదటి కానుక అని తెలిపారు.ఈ సంవత్సరం సుస్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు ఫలితాలను ఇచ్చే చర్యలను మరింత బలోపేతం చేయడం అనే థీమ్‌తో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం తీసుకురావడమే పోషణ మాసం ప్రధాన లక్ష్యమన్నారు.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ డెక్క సునీత కుమారస్వామి మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వల్లందాసు ఎలీషా , కోదాటి లక్ష్మి , ఆయాలు పద్మ , తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బీఫార్మసీ కౌన్సెలింగ్ ప్రారంభం



**హనుమకొండ సిటీ, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి) :**

రాష్ట్రవ్యాప్తంగా 2026-27 విద్యా సంవత్సరానికి బీఫార్మసీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఆర్ట్స్ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభమైంది. ఈ నెల 17వ తేదీ వరకు జరిగే కౌన్సెలింగ్‌లో జీవశాస్త్ర విద్యార్థులకు ఎప్‌సెట్ ద్వారా బీఫార్మసీ, జీవవైద్య ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలన ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంద. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విద్యార్థులకు ధ్రువపత్రాల పరిశీలన రసీదులను అందజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ, అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాల పరిశీలనను పూర్తి చేసుకుని ప్రవేశ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ ఆశీర్వాదం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

**కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి) :**



కుడా పరిధిలో చే పట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం కావాలని కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి అన్నారు మంగళవారం రోజున కుడా కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతి మీద సంబంధిత అధికారులతో కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి రివ్యూ నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కుడా పరిధిలో చేపట్టిన వరంగల్ బస్ స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్, వేయి స్తంభాల గుడి అభివృద్ధి పనులు, ఉనికి చర్ల, హన్మకొండ చౌరస్తా రీ డెవలప్మెంట్ , ఔటర్ రింగ్ రోడ్, ఎన్ హెచ్ గ్రీనరి మొదలగు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు భూ సేకరణ చేయాలిసి ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారుఈ సమావేశం లో కుడా పి ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**హసన్ పర్తి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**




: దేవన్నపేట గిరిజన సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి చూపు పరీక్ష శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మంగళవారం జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ పాఠశాలల్లోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు, అలాగే 9 నెలల నుండి 5 ఏళ్ల లోపు పిల్లలకు విటమిన్ 'ఏ' సొల్యూషన్ పంపిణీ చేసి కంటి సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. రేచీకటి, రక్తహీనత, పోషకాహార లోపాలను నివారించేందుకు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మురళి, హసన్ పర్తి వైద్యాధికారి డాక్టర్ రామ్ భార్గవ్, డిసిఓ కే అనిత, ప్రిన్సిపల్ జ్యోత్స్న, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ దివ్య, సి హెచ్ ఓ మాధవ రెడ్డి, డిపిఎమ్ఓ దేవి సింగ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్లు ప్రతాపగిరి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ లచ్చు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకమే నా బలం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

**సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 15. ( వుదయం ప్రతినిధి )**



చెన్నారావుపేట మండలం లోని పాపయ్యపేట ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా పదవిని అధికారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తూ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ అన్నారు. పాపయ్యపేటకు చెందిన అనాథ జెల్ల వెంకన్న ఈరోజు పోస్టాఫీస్‌లో తనకు సంబంధించిన పని పూర్తి చేసుకునేందుకు చివరి తేదీ కావడంతో, సమయం ముగిసే పరిస్థితిలో పోస్టాఫీస్ సిబ్బందిని అడుగుతూ ఇబ్బంది పడుతున్న విషయాన్ని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి స్వయంగా పోస్టాఫీస్‌లో గమనించారు. ఆ సమయంలో సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ కూడా ఆ విషయాన్ని గమనించి, తన ఇతర పనులను పక్కన పెట్టి జెల్ల వెంకన్న అండగా నిలిచి సమస్య పరిష్కారానికి సహకరించడం మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది.
ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయను. సర్పంచ్ పదవి నాకు అధికారం కాదు, ప్రజలకు సేవ చేసే బాధ్యత. గ్రామంలోని చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేయడమే నా ప్రధాన లక్ష్యం. అర్హత ఉన్న ఏ ఒక్క వ్యక్తి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు.
పేదలు, వృద్ధులు, అనాథలు, మహిళలు, రైతులు మరియు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తాను. గ్రామ సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను" అని సర్పంచ్ తెలిపారు.
ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి మాట్లాడుతూ, ఒక అనాథ వ్యక్తి ఇబ్బందిని గుర్తించి వెంటనే స్పందించిన సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్‌ను అభినందించారు.
అందుకు ఒక మంచి ఉదాహరణ. ప్రతి సర్పంచ్ ఇదే విధమైన మానవతా దృక్పథంతో పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది" అని కాట కుమారస్వామి అన్నారు. ప్రజల నమ్మకాన్ని మాటల్లో కాకుండా చేతల్లో నిలబెట్టుకోవడమే నిజమైన ప్రజా సేవకు నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు

# ప్రజా పాలన అంటే ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమేనా.?




**మహాదేవపూర్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**

ప్రజా పాలన అంటే ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమేనా అని బి ఆర్ ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల నాయకుడు మురుకుట్ల రాజు మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.మహాదేవపూర్ గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలో హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నిర్వహణ గత రెండు దశాబ్దాలుగా కొనసాగుతోందని, దాని ద్వారా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గోదాం నుండి మహాదేవపూర్, పలిమెల, కాటారం, మల్హర్, మహాముత్తారం మండలాలకు చెందిన ప్రజలకు గ్యాస్ సరఫరా జరిగేదని తెలిపారు. గత వారం రోజులుగా గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలోని ఏజెన్సీ ద్వారా సరఫరా చేయకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి గ్యాస్ సరఫరా చేయడం వల్ల ఐదు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 40 సంవత్సరాల క్రితం నుండి మహాదేవపూర్‌లో ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంఘం నిర్వహణ కొనసాగుతోందని,ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గమనించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పై దుష్ప్రచారం చేయడం, కుట్ర రాజకీయాలకు పాల్పడటం మానుకుని ప్రజల సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించాలని తెలిపారు.మహాదేవపూర్ లో కొనసాగుతున్న గ్యాస్ ఏజెన్సీని భూపాలపల్లికి తరలించే ప్రయత్నాలపై అధికార పార్టీ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఆధారాలు లేకుండా తమ నాయకుడు పుట్ట మధుపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే తమ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమాలపై విచారణ చేపట్టే సమయంలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో మహాదేవపూర్ గోదాం నుండి గ్యాస్ సరఫరా చెయ్యొచ్చు కదా ఏజెన్సీని భూపాలపల్లికి తరలించడం ఏంటి అని ప్రశ్నించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ ఒకవైపు మహిళలను మభ్యపెడుతూ, వారం రోజులుగా ఐదు మండలాల్లో గ్యాస్ వినియోగదారులు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులకు, ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే మంత్రికి కనబడడం లేదా అని నిలదీశారు. మంత్రితో పాటు కాంగ్రెస్ నాయకులు దృష్టిసారించాలని డిమాండ్ చేశారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**

**జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి):**



మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి అని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఝాన్సీ లక్ష్మీబాయి మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాజన్న ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని దానిలో భాగంగానే ఈ ప్రాంతంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో అలీఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కుట్టు మిషన్ శిక్షణ మహిళలకు నేర్పించి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం ద్వారా మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అదే క్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు మహిళలు మాట్లాడుతూ ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడమే కాకుండా, తమలో ఆత్మవిశ్వాసాన్ని నింపే విధంగా సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు తో పాటు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో డీపీఎం గోవింద్ చౌర, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్, మాజీ ఎంపీపీ రాణి బాయ్, ఏపీఎం,రాజన్న, సీసీలు, వీవోలు, కుట్టు మిషన్ శిక్షణ సభ్యులు పాల్గొన్నారు.

# భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి



**–ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ సిటీ, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి (ఇంజనీర్స్ డే) సందర్భంగా హనుమకొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ అధికారులతో పాటు సివిల్ ఇంజనీర్ ఇ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేశ నిర్మాణంలో మరియు మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. సర్ విశ్వేశ్వరయ్య గారు చూపిన క్రమశిక్షణ, అంకితభావం, సాంకేతిక నైపుణ్యం నేటితరం ఇంజనీర్లకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సమాజ శ్రేయస్సుకు ఇంజనీర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ రంగానికి చెందిన ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బడిలో విద్యార్థులకు కంటి పరీక్షలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి) :**



వరంగల్ జిల్లా కాశీబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పాఠశాల ఐ స్క్రీనింగ్ (SES 2026) శిబిరాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ బి. రాజా రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఐ. ప్రకాష్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ పాఠశాలలోని ప్రతి విద్యార్థికీ తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దృష్టి లోపాలు, ఇతర నేత్ర సమస్యలు ఉన్నవారిని గుర్తించి, అవసరమైన తదుపరి చికిత్స కోసం నేత్ర వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. స్క్రీనింగ్ వివరాలను సక్రమంగా నమోదు చేస్తూ కేసుల ఫాలోఅప్ తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించడం ద్వారా వారి చదువుపై ప్రతికూల ప్రభావం పడకుండా చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్కే వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు, ఆప్టోమెట్రిస్ట్‌లు, ఆర్‌బీఎస్కే, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జితేందర్‌కు గాలి శుద్ధీకరణ పరికరంపై డిజైన్ పేటెంట్

**కాజీపేట, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి) :**



యూనివర్సిటీ ఆర్ట్స్ ,సైన్స్ కళాశాల, భౌతికశాస్త్రం సహాయ ఆచార్యుడిగా పనిచేస్తున్న డా. ఎల్. జితేందర్ గాలి శుద్ధీకరణ పరికరం రూపకల్పనకు డిజైన్ పేటెంట్ సాధించారు. భారత ప్రభుత్వ పేటెంట్లు, రూపకల్పనలు, వాణిజ్య చిహ్నాల నియంత్రణాధికారి కార్యాలయం డిజైన్ పేటెంట్ నంబర్ 509018001ను మంజూరు చేసింది. మలేసియాకు చెందిన విశ్వవిద్యాలయం, ఢిల్లీ విశ్వవిద్యాలయంతో సంయుక్త పరిశోధనలో భాగంగా ఈ పేటెంట్‌ను సాధించినట్లు డా. జితేందర్ తెలిపారు. గాలి శుద్ధీకరణ, పర్యావరణ పరిరక్షణకు ఇది ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. డా. జితేందర్ వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఖేలో ఇండియా గేమ్స్ కు ఎంపికైన బాలికలు

**మహాదేవపూర్: సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి):**



మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న పెద్ది స్నేహ తోపాటు ఎండి. అరిసియా రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా గేమ్స్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీనివాస్ రెడ్డి, పీడీ పూర్ణిమ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 12వ తేదీన అప్పన్నపేట గ్రామం, పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఖేలో ఇండియా గేమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సెప్టెంబర్ 16, 17 తేదీలలో సరూర్ నగర్, హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా గేమ్స్ కు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సరిత, సుధారాణి, సరితా దేవి, ఒలిపాషా, శ్రీనివాస్, వసుదప్రియ, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, షాహిదా బేగం, ప్రసూన, దీపిక, ఆంజనేయులు మరియు అనూష విద్యార్థినులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు గురుసింగా పూర్ణిమను అభినందించడం జరిగిందని తెలిపారు.

# ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఎన్. రవి

**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి) :**



ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా న్యూరాయపురలోని 78వ పోలింగ్ కేంద్రంలో 'నో మ్యాపింగ్', 'అనామాలీస్' జాబితాలోని ఓటర్ల విచారణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ... ఓటర్లు సమర్పించిన ధ్రువపత్రాల పరిశీలనను వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తుది జాబితాలో చోటు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ పూర్తయిన వివరాలను ఏఈఆర్వోలు, బీఎల్వోల ను అడిగి తెలుసుకోవడంతో పాటు హాజరైన ఓటర్లతో నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు రవీందర్ రెడ్డి, నాగరాజు, బీఎల్వో సూపర్వైజర్ కవిత, బీఎల్వోలు పాల్గొన్నారు.

# పంతిని గౌడ కమిటీ సర్పంచ్‌గా సమ్మెట సమ్మయ్య

**ఐనవోలు సెప్టెంబర్ 15 ( వుదయం ప్రతినిధి ):**



ఐనవోలు మండలం పంతిని గ్రామంలో గౌడ కమిటీని సర్పంచ్‌గా సమ్మెట సమ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
గ్రామానికి చెందిన గౌడ పెద్దమనుషుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ లో పెద్దమనుషులుగా మదూరి కుమారస్వామి, బండి రమేష్ గౌడ్లను ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా సమ్మెట సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా బండి కుమారస్వామి, కార్యదర్శిగా మదూరి లక్ష్మణ్లను ఎంపిక చేశారు. కమిటీ సభ్యులుగా సట్ల సోమన్న, సట్ల అశోక్, బండి వేణు, చిర్ర శ్రీధర్, మదూరి రాజు, చిన్నబత్తిని సమ్మయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గౌడ సంఘం అభివృద్ధికి, గ్రామంలో ఐక్యతను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# సెప్టెంబర్ 19న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై దిశానిర్దేశం

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**కోదాడ సెప్టెంబర్ 15(వుదయం)**

సెప్టెంబర్ 19న కోదాడ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై మంగళవారం కోదాడ లోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల రిజిస్ట్రేషన్, కంపెనీల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున శాఖల వారీగా బాధ్యతలు కేటాయించి సమన్వయంతో పని చేయాలని అధికారులను సూచించారు. అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ కే. నరసింహ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## కొక్కిరేణి–ముకుందపురం రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మించాలి

**మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు డిమాండ్**

**మునగాల, సెప్టెంబర్ 15 (వుదయం):**



మునగాల మండలం కొక్కిరేణి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి లిఫ్ట్ కాలువ కట్ట మీదుగా పెన్పహాడ్ మండలం చెట్ల ముకుందపురం వరకు ఉన్న సుమారు రెండు కిలోమీటర్ల రోడ్డును వెంటనే మరమ్మతులు చేసి బీటీ రోడ్డుగా నిర్మించాలని మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ సుమారు ఐదు దశాబ్దాలుగా కొక్కిరేణి, కోనాయిగూడెం, చిన్న సీతారాం తండా, పెద్ద సీతారాం తండా తదితర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులకు ఈ రహదారి ప్రధాన రాకపోకల మార్గంగా కొనసాగుతోందన్నారు. వర్షాల సమయంలో రహదారి దెబ్బతినడంతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కాలువలో నీటిని విడుదల చేసినప్పుడు అప్పుడప్పుడు గండ్లు పడుతున్నాయని, దీంతో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని సూర్యాపేట మార్కెట్‌కు తరలించేందుకు కూడా ఈ రహదారి ఎంతో కీలకమని పేర్కొన్నారు. కొక్కిరేణి రెవెన్యూ పరిధిలో ఉన్న ఈ కాలువ కట్ట రోడ్డును పంచాయతీ రాజ్ శాఖ ఆధీనంలోకి తీసుకుని ఫార్మేషన్ పనులు చేపట్టి బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరారు. తక్కువ వ్యయంతో ఎక్కువ గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులకు ప్రయోజనం చేకూరే ఈ రహదారి నిర్మాణంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాములు విజ్ఞప్తి చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రెండు మండలాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వార్డు సభ్యుడు సందిగామ సైదులు, సందిగామ చిన్న రాములు, వాస వెంకన్న, మిర్యాల మంగయ్య, సింగం జానయ్య, కొండమీది శ్రీను, ఉప్పల వెంకటయ్య, సింగం కోటేష్, ధరావత్ నగేష్, వట్టేపు చిన్న సైదులు, సింగం రమేష్‌తో పాటు రెండు గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వంలో ఈఎల్‌వి భాస్కర్ నిరూపమానం..

**గట్టుప్పల్‌లో శ్రీ గణేష్ మండపం ప్రారంభం**

**గట్టుప్పల్ , సెప్టెంబర్ 15(ఉదయం)**



సేవా గుణమే మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని ప్రముఖ దాత ఈ.ఎల్.వి. భాస్కర్ నిరూపించారు. గట్టుప్పల్ మండల కేంద్రంలోని భవాని నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ గణేష్ కమిటీ హాల్ శోభాయమానంగా ప్రారంభమైంది. మంగళవారం రోజు జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఈఎల్‌వి భాస్కర్ రిబ్బన్ కట్ చేసి మండపాన్ని లాంఛనంగా ప్రారంభించారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం హాల్ నిర్మాణానికి కావలసిన రూ. 4 లక్షల విలువైన మెటీరియల్‌ను ఆయన స్వయంగా అందజేసి తన వద్యావదాతృత్వాన్ని చాటుకున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు హాల్ ప్రారంభోత్సవం అనంతరం భాస్కర్ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...గ్రామాలు ఆధ్యాత్మికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఇటువంటి కమిటీ హాళ్ళు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కమిటీ సభ్యులు చూపిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ హాల్ నిర్మాణానికి తనవంతు సాయం అందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భవాని నగర్ ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భాస్కర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం 15 సెప్టెంబర్ 2026 వుదయం ప్రతినిధి:**

భద్రాచలం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినాయక స్వామివారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయక స్వామివారి ప్రతిమకు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును పూజా కార్యక్రమంలో కూర్చోబెట్టి వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి స్వామివారికి విశేష పూజలు, అర్చనలు, హారతి తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి దివ్య ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో నిరంతరం ప్రజలకు సేవలందించే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో వినాయక స్వామివారిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ఎంతో ఆనందకరమైన విషయమన్నారు. ఉద్యోగులు, అధికారులు ఐకమత్యంతో కలిసి పండుగ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పరస్పర స్నేహభావం, ఆత్మీయత మరింత పెరుగుతుందని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, గణపతి నామస్మరణలతో విద్యుత్ శాఖ కార్యాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. పూజా కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ కమిటీ సభ్యులు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే కూడా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరితమైన వాతావరణంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్యనిర్వహణాధికారి

**భద్రాచలం 15/9/26 వుదయం ప్రతినిధి:**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను దేవస్థానం కార్యనిర్వహణాధికారి పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆలయ అభివృద్ధికి చేపడుతున్న పనుల పురోగతిని అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, భక్తుల రాకపోకలు, దర్శన ఏర్పాట్లు, మౌలిక వసతులు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కార్యనిర్వహణాధికారి సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగించాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో భద్రతా చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి, క్యూలైన్లు తదితర సౌకర్యాలు సక్రమంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే



**మధిర, సెప్టెంబర్ 15, వుదయం, ప్రతినిధి :**

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరుపురాని చారిత్రక ఘట్టమని, నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాల్సిందేనని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మధిరలో నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ వేర్వేరు లక్ష్యాలు, రాజకీయ నేపథ్యాలతో సాగినవని, వాటిని ఒకటిగా చూపడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను నీరుగార్చే ప్రయత్నాలను బీజేపీ సహించదన్నారు. పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదని, నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పరకాల, భైరాన్‌పల్లి వంటి వీరగాథలను పాఠ్యాంశాల్లో చేర్చాలని, హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలను వేర్వేరుగా పాఠ్యాంశాల్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని, చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమేనని శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరావు, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్, కే. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మామిళ్ళపల్లి ఉమారాణి నియామకం

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**




తెలంగాణ రక్షణ సేన సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మామిళ్ళపల్లి ఉమారాణి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించినట్లు ఆమె తెలిపారు. సూర్యాపేటకు చెందిన మామిళ్ళపల్లి ఉమారాణి గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గతంలో జాగృతిలో పలు సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనపై నమ్మకంతో తనను నియమించిన కల్వకుంట్ల కవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన తరపున మహిళలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలపై పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. నియామకం పట్ల పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు సీనియర్ పాత్రికేయులు తూము శ్యామ్ 81వ జయంతి

**పాత్రికేయ రంగానికి విశిష్ట సేవలందించిన తూము శ్యామ్**

**భద్రాచలం 15/9/26 వుదయం ప్రతినిధి:**




భద్రాచలం ప్రాంతంలో తొలి తరం పాత్రికేయులలో ఒకరిగా విశేష సేవలందించిన సీనియర్ పాత్రికేయులు తూము శ్యామ్ గారి 81వ జయంతి సందర్భంగా పలువురు పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. పాత్రికేయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న తూము శ్యామ్ గారు ఆంగ్ల న్యూస్ ఏజెన్సీ యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (UNI), ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఉదయం తెలుగు దినపత్రికలకు ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధిగా సేవలందించారు. అదేవిధంగా ఆంధ్రపత్రికతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా రంగంలోనూ తన సేవలను అందించారు. భద్రాచలం ప్రాంతానికి సంబంధించిన అనేక ముఖ్యమైన వార్తలు, ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలను తన వార్తల ద్వారా ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. భద్రాచలంలో మాటీవీ, దూరదర్శన్, తిరుమల తిరుపతి దేవస్థానాలకు చెందిన ఎస్వీబీసీ ఛానళ్లకు కూడా ఆయన సేవలందించి భద్రాచలం ప్రాంత విశేషాలను విస్తృతంగా ప్రజలకు పరిచయం చేశారు. తూము శ్యామ్ గారి పాత్రికేయ ప్రస్థానం కేవలం వార్తల సేకరణకే పరిమితం కాకుండా భద్రాచలం ప్రాంత చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మికత, సామాజిక అంశాలపై కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.



## బంగారిగడ్డలో 'వికసిత్ గ్రామ పంచాయతీ' అవగాహన సభ

**18 శాఖల సమన్వయంతో వికసిత్ ప్రణాళికలు**

**చండూరు, సెప్టెంబర్ 15(వుదయం):**

గ్రామాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక' (VGPP) కార్యక్రమానికి బంగారిగడ్డలో అడుగులు పడ్డాయి. చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో సర్పంచ్ బోయపల్లి సునీత అధ్యక్షతన తొలి గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బి.యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై సభను నడిపించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరి, సర్పంచ్ సునీత మాట్లాడుతూ గ్రామాల రూపురేఖలు మార్చేందుకే వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా పనులను ఎంపిక చేసి, సమగ్ర పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు. సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన 318 రకాల పనుల జాబితాను చదివి వినిపించడమే కాకుండా, రైతు వేదికలోని డిజిటల్ స్క్రీన్‌పై ప్రత్యక్షంగా ప్రదర్శించి ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.మొత్తం 18 శాఖల అధికారుల సమన్వయంతో సాగిన ఈ సభలో బంగారిగడ్డ ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఎంపీవో, పీఆర్–ఏఈలు, ఎంఈవో, వ్యవసాయ అధికారి (ఏవో), హౌసింగ్ ఏఈ, ఏపీవో, ఏపీఎం, టెక్నికల్ అసిస్టెంట్లు (TAs), పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీసీలతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైల్వే గేట్ సెంటర్‌లో ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయకుడు

**మధిర, సెప్టెంబర్ 15, వుదయం,ప్రతినిధి:**



మధిర పట్టణంలోని రైల్వే గేట్ సెంటర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయకుడు భక్తులు, పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ గత 20 సంవత్సరాలుగా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ ఏడాది 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా వినాయక విగ్రహ నిమజ్జన ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా కమిటీ నిర్వహిస్తున్న వేడుకలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తుండగా, భారీ స్థాయిలో జరిగే వినాయక నిమజ్జన ఊరేగింపును తిలకించేందుకు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.

## పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలి



**కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్**

**చర్ల, సెప్టెంబర్ 15: (వుదయం ప్రతినిధి)**

చర్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం చర్ల మండల పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మానే రామకృష్ణ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

పార్టీ అధినేత కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై నిరసన కార్యక్రమాలను చేపట్టాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మండలంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఇటీవల భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లో ఇసుక లారీల కారణంగా జరుగుతున్న ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, తాలిపేరు నీటితో కాలువలను నింపాలని, భద్రాచలం నుంచి చర్ల వరకు రహదారి పనులను త్వరితగతిన చేపట్టాలని డిమాండ్ చేస్తూ పంచాయతీల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ బీఆర్ఎస్ పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో–కన్వీనర్ ఐనవోలు పవన్, సీనియర్ నాయకులు ఎస్.డి. అజీజ్, యడ్ల రామదాసు, కాకి అనిల్, కుప్పాల నిరంజన్, తోటపల్లి మాధవరావు, గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎన్నమూరి సృజన్, గాదంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, ఎస్కే షాదిక్, కారం కన్నారావు, అలవాల కృష్ణ, కనుక వీరభద్రం, వేములవాడ కృష్ణతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు

**అధ్యక్షులు సత్తిరెడ్డి సెక్రెటరీ పిచ్చయ్య ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాములు**

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 14**



నల్గొండ పట్టణ కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణేష్ విగ్రహం ఏర్పాటు చేసి గత 30 సంవత్సరాలనుంచి ఇదే ప్రాంతంలో గణేశుని నిలబెట్టడం జరుగుతుందని అధ్యక్షులు సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇక్కడ గణేశు నిలబెడితే మా కాలనీలో ఉన్న ప్రజలు వచ్చి తమ కోరికలు నెరవేర్చుకొని అనుకున్నది నెరవేర్చడని భక్తులు ఏ కోరిక కోరుకున్న ఇక్కడ కోరికలు తీరుతాయని అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాఘవేంద్ర కాలిని కోశాధికారి కృష్ణయ్య ఉత్సవ కమిటీ కోశాధికారి విద్యాసాగర్ రెడ్డి అదేవిధంగా మహిళలు కూడా పాల్గొన్నవారు సునంద రెడ్డి విజయ పద్మావతి జయమ్మ కాలనీ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు

**సత్తుపల్లి సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి )**



సత్తుపల్లి మండలం బి గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ అన్నిబ్రాంచీలు,డిప్లొమా మరియు యంబిఎ విద్యార్థినీ,విద్యార్థులు ఈ రోజు సెప్టెంబర్–15 భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకొనే ఇంజనీర్స్ డే కళాశాల ఎన్ యస్ యస్ విభాగం, కళాశాల యాజమాన్యం వారి సంయుక్తాధ్వరియంలో కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరు అయిన కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మంగళవారం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వాగతోపన్యాసం చేయటం జరిగింది. దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఆనకట్టలకు, పరిశ్రమలకు ఊపిరి పోసిన గొప్ప దార్శినికుడు, ఇంజనీరింగ్ ప్రతిభను దేశ, విదేశాల్లో చాటిచెప్పిన మేటి ఇంజనీర్, భారతదేశ నీటిపారుదల వ్యవస్థను సంస్కరించి కీలక ప్రాజెక్టుల రూపొందించిన ప్రజ్ఞాశాలి మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆ మహనీయుని జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. . ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ బండి.అన్విద వర్చువల్‌గా పాల్గొని ఆ మహనీయుని జయంతి సందర్భముగా వారిని స్మరిస్తూ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్ అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు,కళాశాల డిప్లొమా డీన్,ఎన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ బలుసుపాటి.సీతారాములు అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జీగా వేమూరి కృష్ణయ్య నియామకం

**నియోజకవర్గ ఇన్చార్జి భట్టు చంద్రకళ ఠాగూర్**

**చిలుకూరు, సెప్టెంబర్ 15: ( వుదయం )**



మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు, సూర్యాపేట జిల్లా ఇంచార్జీ షేక్ నజీర్ ఆధ్వర్యంలో, చిలుకూరు మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. చిలుకూరు మండల వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జీగా వేమూరి కృష్ణయ్యను నియమించారు. సహాయ ఇంచార్జిలుగా బెల్లంకొండ సైదులు, ఫాతిమా గోరె సాహెబ్, షాకీర్ పాష, ఎం. నగేష్, సీతక్క, బి. స్వాతి వాసులను నియమించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వార్డు సభ్యుల సమస్యలు, హక్కులు, విధులు, బాధ్యతలు, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.హక్కులపై అవగాహన అవసరం అని భట్టు ఠాగూర్ నాయక్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకునే అవకాశం వార్డు సభ్యులకు ఉంటుందని, ఆ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు.వార్డు సభ్యులకు ఉన్న హక్కులు, విధులు, బాధ్యతలు, విధివిధానాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను సమిష్టిగా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఫోరం వేదికగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులకు అవసరమైన సహకారం అందిస్తూ ఫోరంను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున రెడ్డి, కోదాడ నియోజకవర్గ ఇంచార్జి భట్టు చంద్రకళ ఠాగూర్ నాయక్, సోషల్ మీడియా ఇంచార్జి జగదీష్‌నాయుడు, జిల్లా నాయకులు మిర్యాల శ్రీను, సురేపల్లి ఉప్పలయ్య, నాగేశ్వరరావుతో పాటు చిలుకూరు మండలానికి చెందిన పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.నూతనంగా నియమితులైన ఇంచార్జీలు, సహాయ ఇంచార్జీలకు నాయకులు, వార్డు సభ్యులు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా, 15.09.2026**



సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో కార్యక్రమానికి అనుగుణంగా వేదికను ఏర్పాటు చేయడంతో పాటు, వీఐపీలు, అధికారులు, ఇతర అతిథులకు అనుకూలంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమ వివరాలతో కూడిన ఆహ్వానాలను ముఖ్య అతిథితో పాటు ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధులకు అందజేయాలని సూచించారు. వేదికను పూలతో అందంగా అలంకరించాలని, కార్యక్రమంలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. వేడుకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి అంజిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ట్యాంక్ బండ్ వద్ద గణనాథుని నిమజ్జనానికి సర్వం సిద్ధం

**మధిర, సెప్టెంబర్ 15, వుదయం ప్రతినిధి :**



వినాయక చవితి నవరాత్రి వేడుకల ముగింపు ఘట్టమైన గణనాథుని నిమజ్జన మహోత్సవానికి మధిర ట్యాంక్ బండ్ సర్వాంగ సుందరంగా ముస్తాబైందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు. మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను టౌన్ సీఐ డి. రమేష్, మున్సిపల్ కమిషనర్ కె. సామ్యూల్ పాల్, వార్డు కౌన్సిలర్ బోడేపూడి రేవతితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్యాంక్ బండ్ పరిసరాలను తీర్చిదిద్దడంతో పాటు రాత్రివేళల్లోనూ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శోభాయాత్ర, నిమజ్జన ప్రాంతంలో భారీ క్రేన్లను సిద్ధంగా ఉంచామని, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించామని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల సహకారంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మధిర పట్టణ ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు సంయమనంతో వ్యవహరించి అధికారులకు సహకరిస్తూ నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయాలని చైర్ పర్సన్ సామినేని సుజాత విజ్ఞప్తి చేశారు.

## రేపాల నరసింహుడి క్షేత్రానికి మహర్దశ!

**భక్తుల ప్రదక్షిణకు గుట్ట చుట్టూ రహదారి.. రూ.కోటి నిధుల కోసం ఎమ్మెల్యేకు వినతి**

**మునగాల, సెప్టెంబర్ 15 (వుదయం):**



భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామిగా రేపాల గుట్టపై కొలువుదీరిన నరసింహుడి పవిత్ర క్షేత్రానికి మహర్దశ పట్టనుంది. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా గుట్ట చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేసుకునేందుకు రహదారి నిర్మాణానికి కృషి ప్రారంభించింది. సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రేపాల గుట్టపై స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు శివాలయం, కోనేరు తదితర పవిత్ర ప్రదేశాలు ఉన్నాయి. గుట్టలోని సొరంగం నుంచి చల్లటి నీరు నిరంతరం ప్రవహించడం ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ పవిత్ర జలాలను భక్తులు సేవించి స్వామివారిని దర్శించుకుని తమ కోర్కెలు నెరవేరాలని ప్రార్థిస్తుంటారు. భక్తులు గుట్ట చుట్టూ వాహనాలతో ప్రదక్షిణ చేసుకునేలా రహదారి నిర్మించాలని కోరుతూ ఆలయ చైర్మన్ సారిక చిన్న రామయ్య ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మంగళవారం కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రహదారి నిర్మాణానికి సుమారు రూ.కోటి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ వినతిపై ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. అవసరమైన అంచనాలను త్వరగా సిద్ధం చేయించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 2027 మార్చిలో జరగనున్న స్వామివారి కల్యాణ మహోత్సవం నాటికి రహదారి నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. స్వామివారి కృపతో క్షేత్రాభివృద్ధి, భక్తుల సౌకర్యమే లక్ష్యంగా ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ సీతారాములు, చిట్యాల నర్సిరెడ్డి, పల్లి సైదిరెడ్డి, పల్లి సత్యనారాయణరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మధిర ప్రాంతీయ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

**మధిర, సెప్టెంబర్ 15, వుదయం, ప్రతినిధి:**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపరిచి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మంగళవారం మధిర ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా ఆసుపత్రికి చేరుకున్న ఆమె వివిధ వార్డులను పరిశీలించి రోగులను పలకరించి వైద్య సేవలు, వైద్యుల పనితీరు, మందుల పంపిణీ, భోజన వసతులపై ఆరా తీశారు. పీడియాట్రిక్ వార్డును ప్రత్యేకంగా సందర్శించి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులు, సిబ్బంది హాజరుపట్టికను తనిఖీ చేసి విధులకు గైర్హాజరైన సిబ్బంది వివరాలను సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. శామ్యూల్ పాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిరియాల వెంకట రమణ గుప్త, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ రమణ నాయక్, నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాన్ని జయించిన పోలీసు పరుగు

- **17,618 అడుగుల ఎత్తులో 72 కి.మీ. అల్ట్రా మారథాన్ పూర్తి**
- **13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో లక్ష్యం.. మరుసటి రోజు 42.2 కి.మీ. లడఖ్ మారథాన్**
- **కానిస్టేబుల్ అనిల్‌ను అభినందించిన ఎస్పీ మహేష్ గితే**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి) :**

ఖర్దుంగ్ లా పర్వతం.. 17,618 అడుగుల ఎత్తు.. కఠినమైన కొండ మార్గం.. ప్రతికూల వాతావరణం.. అయినా పట్టుదలతో పరుగెత్తి లక్ష్యాన్ని చేరుకున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అనిల్. లడఖ్‌లో నిర్వహించిన ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో 72 కి.మీ. అల్ట్రా మారథాన్‌ను 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో పూర్తి చేశారు. మరుసటి రోజే 42.2 కి.మీ. లడఖ్ మారథాన్‌ను సైతం విజయవంతంగా పూర్తిచేశారు. పర్వత ప్రాంతంలోని కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ శారీరక, మానసిక సామర్థ్యానికి పరీక్షగా నిలిచిన ఈ పరుగు పోటీలో అనిల్ చూపిన ప్రతిభను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. ప్రజాసేవలో విధులు నిర్వర్తిస్తూనే ప్రతిష్ఠాత్మక పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ద్వారా పోలీసు సిబ్బందికి ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ''ఖర్దుంగ్ లా పర్వత మార్గం నా శారీరక, మానసిక సామర్థ్యాలకు కఠిన పరీక్షగా నిలిచింది. ప్రతి అడుగు నా పరిమితులను పరీక్షించినా.. ఆత్మస్థైర్యాన్ని మాత్రం ఓడించలేకపోయింది. లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగి 72 కి.మీ. పరుగును పూర్తి చేశా'' అని అనిల్ తెలిపారు.




## భద్రాచలానికి మూడో రైల్వే వంతెన

**పాండురంగాపురం–భద్రాచలం–మల్కాన్‌గిరి రైల్వే లైన్‌కు కృతజ్ఞతగా మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**

**భద్రాచలం 15/9/26 వుదయం ప్రతినిధి:**

భద్రాచలం ప్రాంత ప్రజల చిరకాల రైల్వే కలను సాకారం చేసే దిశగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పాండురంగాపురం–భద్రాచలం–మల్కాన్‌గిరి 173.61 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్‌ను మంజూరు చేయడాన్ని స్వాగతిస్తూ భద్రాచలంలో బీజేపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ప్రాంతానికి రైల్వే సౌకర్యం కల్పించాలన్న ప్రజల దశాబ్దాల డిమాండ్‌కు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి భారీ రైల్వే ప్రాజెక్టును మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ సెంటర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా రైల్వే కనెక్టివిటీ కోసం పోరాటాలు, వినతులు చేస్తూ వస్తున్నారని గుర్తుచేశారు. గతంలో పాండురంగాపురం నుంచి సారపాక వరకు సుమారు 8 కిలోమీటర్ల రైల్వే లైన్ అయినా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకున్నారని, అయితే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం భద్రాచలం ప్రాంత ప్రజల ఆకాంక్షలను మరింత విస్తృతంగా నెరవేర్చేలా పాండురంగాపురం నుంచి భద్రాచలం మీదుగా మల్కాన్‌గిరి వరకు ఏకంగా 173.61 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్‌ను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. సుమారు రూ.2,864 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును 2031 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం ద్వారా భద్రాచలం సహా విస్తృత ఏజెన్సీ ప్రాంతాలకు రైల్వే రవాణా అందుబాటులోకి రానుందని తెలిపారు.

ముఖ్యంగా ఈ ప్రాజెక్టులో భద్రాచలం వద్ద గోదావరి నదిపై మూడో రైల్వే వంతెన నిర్మాణం జరగనుండటం ఈ ప్రాంత అభివృద్ధిలో మరో కీలక ముందడుగని పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు మార్గాలపై ఆధారపడుతున్న భద్రాచలం ప్రాంత ప్రజలకు రైల్వే మార్గం అందుబాటులోకి రావడం ద్వారా ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు దూర ప్రాంతాలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం భద్రాచలం ప్రాంత అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, కందుల రాంకిషోర్, పసుమర్తి సతీష్, అట్లూరి రఘురామ్, ములిశెట్టి రాంమోహన్ రావు, ముత్యాల శ్రీనివాస్, కండ్రపు త్రినాథ్ రెడ్డి, నూప రమేష్, రామెళ్ళ రాజశేఖర్, పెద్ది జగపతి బాబు, నిడదవోలు నాగబాబు, తాటిపాముల ఐలయ్య, ముత్యాల చంద్రశేఖర్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, ములిశెట్టి నిఖిల్, షేర్ శ్రీను, జీవా, మాలోత్ సాయి, కారం చిన్నయ్య, కోర్స గంగరాజు, సోలం చంటిబాబు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఎంపీఫ్ త్రైపాక్షిక సమావేశము మరియు పెన్షన్ అదాలత్ సమావేశం

**సత్తుపల్లి సెప్టెంబర్ 15 ( వుదయం ప్రతినిధి )**



సత్తుపల్లి ఏరియాలోని కార్యాలయం లో సిఎంపీఫ్ త్రైపాక్షి శము మరియు పెన్షన్ అదాలత్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మంలో సీఎం పీఎఫ్ కమీషనర్స్ కుటుంబ మరియు కనకమ్మ ఏరియా జనరల్ మేనేజర్, సిరికొ టాచారి పర్సనల్ మేనేజర్ ఎల్ సీఎం పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వెల్ఫేర్ అధికారులు మరియు ఎంప్లాయిస్ పాల్గొని వారి సమస్య యజేశారు వాటిని సీఎంపీఫ్ అ త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ జీఎం శ్రీ బొల్లం శ్రీనివాస్ , ప్రాజె కిష్టారం ఓసీ &CMOAI, ... నిర్వాహకులు పాల్గొన్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.18 వేల కనీస వేతనం కోసం ఆశాల చలో అసెంబ్లీ

**అనుమతి కోరినా పట్టించుకోలేదు.. మహిళలపై పోలీసుల దౌర్జన్యం ఆశాలపై మగ పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారంటూ BRTU ఆగ్రహం**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం):**

కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఆశా వర్కర్లు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ర్యాలీ నిర్వహించేందుకు ముందుగానే పోలీసులకు అనుమతి కోరుతూ వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని BRTU నాయకులు ఆరోపించారు.

అయితే ఇదే సమయంలో CITU, కొన్ని BC సంఘాలకు ధర్నాలకు అనుమతి ఇచ్చి, BRS-BRTU అనుబంధ సంఘాల కార్యక్రమాల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్ మండిపడ్డారు. "హామీలు అమలు చేయాలి.. లేదంటే రేవంత్‌రెడ్డి గద్దె దిగాలి" అంటూ ఆశా వర్కర్లు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ ముట్టడికి కదిలారు.

ఈ క్రమంలో పోలీసులు ఆశా వర్కర్లను అడ్డుకుని అరెస్టులు చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. మహిళా కార్యకర్తలని కూడా చూడకుండా కొందరు పురుష పోలీసులు దురుసుగా వ్యవహరించారని, ఇష్టారీతిన దుర్భాషలాడుతూ ఎక్కడపడితే అక్కడ పట్టుకుని అరెస్టు చేశారని BRTU నేతలు ఆరోపించారు. పోలీసుల తోపులాటలో పలువురు మహిళలకు గాయాలయ్యాయని, కొందరి దుస్తులు చిరిగిపోయాయని తెలిపారు. పోలీసుల చర్యలతో ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి సొమ్మసిల్లి పడిపోయారని నాయకులు పేర్కొన్నారు. మహిళలపై ఇలాంటి వ్యవహారం గతంలో ఎన్నడూ చూడలేదని రాంబాబు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాదిగా అరెస్టు చేసిన ఆశా వర్కర్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ..

ఆశా వర్కర్లు ఏళ్లుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్నారని, కనీస వేతనం రూ.18 వేలు చెల్లించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్, ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష, P. నారాయణ, V. మారయ్య, వాణి, యాదమ్మ, మంజుల, శైలజ, సమత, స్వరూప, రేణుక, మహేష్ దేశ్‌పాక్, నర్సింగం, రమేష్, సాయి, నగేష్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్పి కార్మిక వి... కాసిపే...

**కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యే... రాష్ట్రవ్యాప్తంగా విభాగాన్ని పటి... చేస్తా**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 15 ( వుదయం ప్ర...**

తెలంగాణ రాజ్యాధికార పా... విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ జిల్లా అధ్యక్షులు కాసిపేట... కుమార్ నియమితులయ్యారు. సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మాదం రజినీకుమార్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిసి కాసిపేట ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. వారికి వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు అందజేశారు.

**కార్మికుల సంక్షేమమే ధ్యేయం**

నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీకుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు అండగా నిలిచి, చట్టబద్ధంగా అందాల్సిన వేతనాలు, సౌకర్యాలు, భద్రత కల్పించేలా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ప్రమాదాల బారినపడే కార్మిక కుటుంబాలకు తక్షణ న్యాయం, ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి కార్మికుడికి నైతిక, చట్టపరమైన మద్దతు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. తీన్మార్ మల్లన్న ఆశయాల సాధనలో భాగంగా తెలంగాణలోని ప్రతి కార్మిక కుటుంబానికి రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కార్మిక విభాగాన్ని మరింత పటిష్టం చేసి, కార్మికుల గొంతుకగా నిలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని కాసిపేట ఉదయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నంపల్లి శివదాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, జిల్లా కార్యదర్శి, మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అద్దూరి గంగారం, రామగుండం పట్టణ అధ్యక్షులు గుంటి ఆంజనేయులు, ధర్మారం మండలం సోషల్ మీడియా కన్వీనర్ ముత్తునూరి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ పోటీల్లో మెరిసిన విద్యార్థులు

**జిల్లా స్థాయికి ఐదుగురు ఎంపిక....**

**ముత్తారం సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి):**




విద్యతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుతూ ముత్తారం శ్రీ సరస్వతి విద్యాలయం విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా మారింది. కోకో, కబడ్డీ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అక్షయ, సౌదామిని, హర్షిత్, ఉమేష్ కుమార్, అభినయ్ రెడ్డి తమ ఆటతీరుతో న్యాయనిర్ణేతలు, క్రీడా ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నారు. మండల స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వీరు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించి ముత్తారం ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం వెనుక వారి కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలక పాత్ర పోషించాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ప్రతిరోజూ క్రమం తప్పకుండా సాధన చేయడం, పోటీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాపెల్లి అశోక్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో జిల్లా స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. పాఠశాలలో విద్యా బోధనతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను సహ విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు అభినందించారు. రానున్న పోటీల్లోనూ విజయాలు సాధించి పాఠశాల కీర్తిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.



## గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుని కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గణేశ్ ఉత్సవాలకు కలెక్టర్, ఎస్పీకి ఆహ్వానం

**వేములవాడ, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి) :**

పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే లను ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మంగళవారం కలిసి ఆహ్వానించారు. ఉత్సవాలకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలను ముమ్మరం

**ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్**

**ముత్తారం సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి)**



...త్తారం మండల పరిధిలో గణేష్ కార్యక్రమాలు ప్రశాంతంగా, అవాంఛనీయ సంఘటనలకు తావు ... నిర్వహించేందుకు ముత్తారం ఎస్సై ...వికుమార్ ముందస్తు చర్యలను ...ం చేశారు. గణేష్ ఉత్సవాల ముగింపు ...ంగా నిర్వహించే నిమజ్జన ఊరేగిం... ...ంతిభద్రతలు కాపాడేందుకు ప్రత్యేక ...రించారు. ఈ క్రమంలో మంగళ... ...ండల పరిధిలోని డీజే నిర్వాహకు... ...లీస్ స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ ... ...మజ్జన ఊరేగింపుల సమయంలో ...ండ్ సిస్టమ్స్ వినియోగించరాదని, ...ద్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిం... ...స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్ర...బంధనలు, కోర్టు మార్గదర్శకాలను ...రిగా పాటించాలని సూచించారు. ...మజ్జన కార్యక్రమాల సందర్భంగా మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం, గొడవలకు దిగడం, రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువకులు సంయమనంతో వ్యవహరించి ఉత్సవాల గౌరవాన్ని కాపాడాలని సూచించారు. గణేష్ మండప నిర్వాహకులు, యువకులు, భక్తులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవాలని ముత్తారం ఎస్ఐ కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

## కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**పెద్దపల్లి, (రామగుండం) ...ప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**



...గుండం పోలీస్ కమీషనరేట్ ...ర్టర్స్‌లో సోమవారం వినాయక చవితి ...ు ఘనంగా నిర్వహించారు. కమిషనరేట కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధ లతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తాము ప్రారంభించిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని, ప్రజల కష్టాలను తొలగించి వారి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజల మధ్య నెలకొన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. పోలీస్ శాఖ సూచనల మేరకు ఆయా వినాయక మండపాల నిర్వాహకులు, యువత తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో నేటి నుంచి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీపీ ప్రజలకు సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో అదనపు డీసీపీ పరిపాలన కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, పోలీస్అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు తిరుపతి, సంఘం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల ఎమ్మెల్యే నివాసంలో వినాయక చవితి వేడుకలు

**కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆయన సతీమణి దీప్తితో కలిసి తమ స్వగృహంలో వినాయకుడిని ప్రతిష్టించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో శాంతి సౌభాగ్యం చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## కోరుట్లలో 'ఇంకుడు గుంత వినాయకుడు'

**కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**



ప్రజల్లో పర్యావరణం భూగర్భ జలాల పెంపుపై అవగాహన కల్పించేందుకు కోరుట్ల పురపాలక సంఘంలో వినూత్నంగా "ఇంకుడు గుంత వినాయకుడిని" ప్రతిష్టించారు ఇంటికో ఇంకుడు గుంత నిర్మించుకుందాం.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం... అనే సామాజిక నినాదంతో ఈ కాన్సెప్ట్ మండపాన్ని ఏర్పాటు చేశారు ఇట్టి వినాయకునికి మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ అరుణ్ కుమార్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ ఇంచార్జ్ ఆర్ఐ అక్షయ్ ఇంచార్జ్ సానిటరీ స్పెక్టర్ అశోక్ పర్యావరణ ఇంజనీర్ మహేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇన్‌చార్జ్ కమిషనర్ లు మాట్లాడుతూ భవిష్యత్తులో రాబోయే నీటి సమస్యను అధిగమించడానికి పట్టణ ప్రజలు సహకరించి ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు .

## గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాదం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)**



పెద్దపల్లి గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 9 రోజుల అన్నప్రసాద కార్యక్రమాన్ని మంగళవారం మొదటి రోజు పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు, బాటసారులకు అన్నప్రసాద వితరణ చేశారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని గాయత్రి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ తెలిపారు. ఈకార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి రావికంటి రాజు, ఉపాధ్యక్షులు చిట్టిమల్ల రవిప్రసాద్ కోశాధికారి కటకం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీస్ బొల్లం ఆంజనే యులు, నాగమల్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, సభ్యులు గుండ నాగరాజు, కమటాల గురుచరణం, దాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- క్షేత్రస్థాయి పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- సుల్తానాబాద్‌లో అదనపు తరగతి గదులను రెండు నెలల్లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి
- ర్యాకల్ దేవ్‌పల్లి, సుల్తానాబాద్‌లో పాఠశాలలు, ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి (సుల్తానాబాద్) సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను, సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్ణీత కాలపరిమితికి అనుగుణంగా పనులు పూర్తి చేసేలా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.



అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను రెండు నెలల వ్యవధిలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సకాలంలో అందేలా పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ విచారణను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, సమర్పించిన ప్రతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు సంబంధించిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో పూర్తి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, తహసీల్దార్ లు యాకన్న, బషీరోద్దీన్, డిప్యూటీ ఈఈ బాబు రెడ్డి, మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులు ప్రాణం తీశాయి.. దళిత యువతి ఆత్మహత్య

**న్యాయం కోసం మృతదేహంతో దళిత సంఘాల రాస్తారోకో**

పెద్దపల్లి,(రామగుండం) సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)

పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన తాండ్ర అక్షిత రాణి (23) దళిత యువతి వేధింపుల కారణంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసాయి. లెనిన్ నగర్ ప్రాంతానికి చెందిన యువతి అక్షిత ఆదివారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గోదావరిఖని ప్రభుత్వం ఆస్పత్రి కి తరలించారు.సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆసుపత్రి వద్ద బంధువులు పెద్ద ఎత్తున గగ్గోలు పెట్టారు.సోమవారం సాయంత్రం నగరంలోని ప్రధాన రహదారిపై అక్షిత మృతదేహం తో బంధువులు దళిత సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి.అక్షిత రాణి ఆత్మహత్యకు సింగరేణి ఓవర్ మెన్ బొమ్మకంటి రవికుమార్,నవీన్ కుమార్ కారకులుగా ఆరోపిస్తూ అక్షిత మృతదేహంతో రాస్తారోకో చేపట్టారు.ప్రధాన రహదారిపై గంటలపాటు ఆందోళన కొనసాగింది.కారకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.మృదురాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని నినాదించారు. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. ఇంజనీరింగ్ చదివిన అక్షిత రాణి సింగరేణి లో పాలిటెక్నిక్ మైనింగ్ ట్రైనింగ్ కోసం వెళ్ళింది.ఈ క్రమంలో బొమ్మ కంటి రవికుమార్ అనే ఫోర్ మెన్ అక్షితపై అత్యాచారానికి ఒడిగట్టినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.ఈ విషయాన్ని సింగరేణి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో అక్షిత ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు రోదిస్తూ విలపించారు.



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇన్చార్జి చెన్నూరు శ్రీనివాస్,జిల్లా నాయకులు అంబాల రాజేందర్,కన్నూరి ధర్మేందర్,పల్లె బాబు,రాసపల్లి రవి కుమార్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.సంఘటన స్థలానికి చేరుకున్న గోదావరి ఖని ఇంచార్జి ఏసిపి టి ప్రవీణ్ కుమార్,వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి చేరుకొని వివరాలను సేకరించారు. దర్యాప్తు చేపట్టి బాధ్యులైన వారిని చట్టపరంగా శిక్షిస్తామని చెప్పారు.గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అక్షిత రాణి మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.ఇదిలా ఉండగా నవీన్ కుమార్,రవికుమార్ ల పై కేసు నమోదు చేశామని దర్యాప్తు జరుగుతున్నట్లు సిఐ ఇంద్రసేనారెడ్డి వెల్లడించారు.

# రీ సర్వే పనులను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత
- నాన్ కెడస్ట్రాల్ రిసర్వే ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన...

జగిత్యాల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



కొడిమ్యాల మండలంలోని శనివారం పేట్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత క్షేత్ర స్థాయిలో పరిశీలించారు రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు తెలిపారు సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు రైతులు గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు సూచనలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మండల సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రూ.78 కోట్ల మంజూరు చేయండి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జువ్వాడి నర్సింగరావు వినతి**

కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని పలు రోడ్లు బ్రిడ్జిలు కల్వర్టులు సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు సుమారు 78 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఇందులో భాగంగా కల్లూర్ హైలెవల్ బ్రిడ్జి సిరిపూర్–చిట్టాపూర్ రోడ్డును రెండు వరుసల రహదారిగా విస్తరణ నేషనల్ హైవే యూసఫ్ నగర్ రోడ్డును రెండు వరుసల రహదారిగా విస్తరణ మొగిలిపేట గ్రామంలో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం వర్షకొండ–గోధూర్ రహదారి రెన్యువల్ మెట్‌పల్లి–దామ్ రాజ్ పల్లి–ఖానాపూర్ రోడ్డు రెన్యువల్ తో పాటు రంగారావుపేట–కేసీఆర్ తండా సమీపంలో స్లాబ్ కల్వర్ట్ వెల్లుల గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు జువ్వాడి నర్సింగరావు విజ్ఞప్తి పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ లేఖ పంపించారు.

# మట్టి వినాయకుల ప్రతిష్ఠాపనతో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత

జగిత్యాల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కౌన్సిలర్లు పురపాలక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని మట్టిలో పుట్టిన గణపతి తిరిగి మట్టిలోనే కలిసేలా మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు ప్రజలందరూ పర్యావరణహితమైన మట్టి వినాయకులను ప్రతిష్ఠించి వినాయక చవితిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను భక్తితో పాటు పర్యావరణ బాధ్యతగా నిర్వహించాలని సూచించారు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు విగ్రహాల ఆగమనం నుంచి నిమజ్జనం వరకు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పురపాలక కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధిలో భాగంగానే మెయిన్ రోడ్డు విస్తరణ

**వ్యాపారులు సహకరించాలి.. పనులు వేగవంతంగా పూర్తి చేస్తాం: ప్రభుత్వ విప్ విజయరమణారావు**

పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగానే మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణారావు తెలిపారు. రోడ్డు విస్తరణ కోసం మున్సిపల్ అధికారులు ప్రతిపాదించిన 80 అడుగుల రోడ్డుకు బదులు వ్యాపారుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుని అందరి ఆమోదంతో 55 అడుగులకు ఖరారు చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పటికే 80 శాతం మంది తమ నిర్మాణాలను మార్కింగ్ మేరకు తొలగించారని తెలిపారు. వినాయక ఉత్సవాలు ముగిసేలోపు మిగిలిన వారు కూడా స్వచ్ఛందంగా నిర్దేశించిన మేరకు నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, లైటింగ్ ఏర్పాటు, రోడ్డు వెడల్పు వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేస్తామని విజయరమణారావు తెలిపారు. పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, స్థానిక కౌన్సిలర్ మంథని నర్సింగ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు టిఫిన్ పంపిణీ ప్రారంభం

**గ్రామ సర్పంచ్ పేగుడ తిరుమల**

ముత్తారం సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి):

ముత్తారం మండలంలోని కేశన్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హరే రామ్–హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న టిఫిన్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం,విద్యాభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.సమాజంలోని స్వచ్ఛంద సంస్థలు విద్యారంగ అభివృద్ధికి ముందుకు రావడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాశీవొజ్జుల శ్రీనివాస్,ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య, పాఠశాల ఉపాధ్యాయులు,సీనియర్ నాయకులు, యువ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.విద్యార్థులకు టిఫిన్ పంపిణీ చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.



# పొన్నమనేని బాలాజీ రావుకు టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు

పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రక్షణ సేన రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన పొన్నమనేని బాలాజీ రావును నియమిస్తూ టీఆర్ఎస్ చీఫ్ కవిత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రక్షణ సేన ఆవిర్భావం నుంచి కవిత కార్యాలయ వ్యవహారాలను బాలాజీ రావు పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. బాలాజీ రావు గతంలో సుల్తానాబాద్ ఎంపీపీగా పనిచేశారు. తనపై నమ్మకం ఉంచి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన కవితకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. బాలాజీ రావు నియామకం పట్ల పెద్దపల్లి జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా స్థాయి చెస్ పోటీలకు చలిగల్ విద్యార్థులు



కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల మండల చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు అంతర్గాం పాఠశాలలో జరిగిన రూరల్ మండల స్థాయి అండర్ 17 బాలికలలో నితీష అండర్ 14 బాలురలో నవనీత్ లు ప్రతిభ కనబర్చి ఈ నెల 15,16 తేదీలలో జగిత్యాల మినీ స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి చెస్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల పిడి వెంకటలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నీరటి సుకన్య సర్పంచ్ జున్ను రాజేందర్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# పేదల పక్షపాతిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

- పార్టీలు మారి ప్రభుత్వాన్ని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా...
- 5 లక్షల విద్యుత్ ప్రమాద పరిహార చెక్కు లబ్ధిదారులకు అందజేత...
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల మండలం తిప్పన్న పెట్ గ్రామానికి చెందిన చింతకుంట రాజా నర్సయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా అతని భార్య లక్ష్మి కి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ప్రమాద బీమా 50వేలు రూపాయల చెక్కు 4లక్షల 50వేల రూపాయల బాండ్ ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల పట్టణ బుడిగ జంగాల కాలని కి చెందిన సిరిగిరీ ఎల్లవ్వ విద్యుత్ షాక్ తో మరణించగా భర్త వెంకటయ్య కు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన 50వేలు రూపాయల చెక్కు 4లక్షల 50వేల రూపాయల బాండ్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ కౌన్సిలర్ తిరుమలయ్య నాయకులు సమీండ్ల శ్రీనివాస్ అడువల లక్ష్మణ్ బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ ములసపు మహేష్ లైశెట్టి విజయ్ గోపి శ్రీనివాస్ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ ఏడిఈ జవహర్ నాయక్ ఏఈ లు ప్రవీణ్ సుందర్ గట్టు రాజు తొలిప్రేమ శ్రీనివాస్ మహేష్ నాయకులు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టగా ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత ముఖ్య అతిథిగా విచ్చేసి ఇంచార్జ్ కమిషనర్ వరుణ్ కుమార్ మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణ ప్రజలకు వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని కోరారు ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుస్తామయ్యా అవకాశం ఉందని మట్టిలో పుట్టిన గణపతిని తిరిగి మట్టిలోనే కలిసేలా మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అని తెలిపారు ప్రజలందరూ పర్యావరణహితమైన మట్టి వినాయకులను ప్రతిష్టించి వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు నాయకులు తెడ్డు విజయ్ అయిండ్ల గణేష్ పలువురు నాయకులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవంపై కాంగ్రెస్ వైఖరి స్పష్టం చేయాలి

**బీజేపీ డిమాండ్**

మంథని, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా తన వైఖరిని స్పష్టం చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ పిలుపు మేరకు మంగళవారం మంథని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్ 17ను ప్రతి ఏడాది అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరారు. విమోచన చరిత్రను భావితరాలకు అందించేలా హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి విమోచన మ్యూజియం, ప్రతి జిల్లాలో విమోచన స్ఫూర్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను గుర్తిస్తూ 'స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ' ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన చరిత్ర, నిజాం పాలన, రజాకార్ల దురాగతాలు, ప్రజా పోరాటం, ఆపరేషన్ పోలో తదితర అంశాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో స్మారక స్థూపాలు ఏర్పాటు చేసి, తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. మంథని మండలంలో సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, బోగోజు శ్రీనివాస్, బూడిద తిరుపతి, రాపర్తి సంతోష్, నారమల్ల కృష్ణ, సామల అశోక్, ఎడ్ల సాగర్, గుడ్ల గురువేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ కోరుట్ల మండలానికి చెందిన 54 మంది కి ముఖ్యమంత్రి సహాయని ద్వారా మంజూరైన 8 లక్షల 50 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ వివిధ గ్రామాల సర్పంచులు కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం జూనియర్ కళాశాలలో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

**గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు**

ముత్తారం సెప్టెంబర్ 15(వుదయం ప్రతినిధి):



విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా కళాశాలకు వచ్చే విద్యార్థులకు ప్రతిరోజూ పోషక విలువలు కలిగిన అల్పాహారం అందించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ సుడాది రవీందర్‌రావు విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఆకలి లేకుండా తరగతులకు హాజరయ్యే విద్యార్థులు పాఠాలపై మరింత ఏకాగ్రతతో దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ మాట్లాడుతూ ఉదయం అల్పాహారం తీసుకోకుండా కళాశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని,అలాంటి విద్యార్థులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు విద్యా ప్రగతి కూడా పెరుగుతుందని తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

## భక్తిశ్రద్ధలతో మండపాల్లో విఘ్నేశ్వరుడి ప్రతిష్ఠ

పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, మంగళవాయిద్యాల నడుమ గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లు, కాలనీలు, వీధుల్లో యువజన సంఘాలు, భక్త మండళ్లు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆకర్షణీయంగా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. విద్యుద్దీపాలు, పూలతో మండపాలను అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా మండపాలకు చేరుకుని గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మండలంలోని గ్రామాల్లో నూ యువత, భక్త మండళ్ల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకు వచ్చి మండపాల్లో ప్రతిష్ఠించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో పెద్దపల్లి పట్టణం, మండలంలోని గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. వినాయకుడి దర్శనం కోసం భక్తులు మండపాలకు తరలిరావడం తో పండుగ వాతావరణం నెలకొంది.

## ప్రభుత్వ పాఠశాలలో యూనిఫాం షూస్ పంపిణీ



**సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్**


కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు అందిస్తున్న ఉచిత స్కూల్ యూనిఫామ్ షూస్ పంపిణీ కార్యక్రమం మంగళవారం మోహన్ రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ లు విచ్చేసి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్స్ షూస్ లను పంపిణీ చేశారు అనంతరం సర్పంచ్ సరికెళ్ల లతిక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఇటు యూనిఫామ్ షూస్ పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకోవాలని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఉపసర్పంచ్ జాన వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి వార్డు సభ్యులు బొలిశెట్టి రాజేందర్ జన శ్రీనివాస్ ధ్యాపనపల్లి అక్కవ్వ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**

పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ... ధాన్యం రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని, ఓవర్‌లోడ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల్లో హమాలీల సమస్య తలెత్తకుండా ముందస్తుగా హమాలీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల్లో తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉండేలా మెట్రాలజీ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈసారి కొనుగోలు ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నందున, క్షేత్రస్థాయిలో తాజా ఫొటోలు, వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన సన్న రకాల ధాన్యానికి నిబంధనల ప్రకారం బోనస్ అందేలా నాణ్యతను ఏఈఓలు, ఇన్‌చార్జిలు ధ్రువీకరించాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం నిల్వకు గోదాము స్థలాన్ని ముందుగానే గుర్తించాలన్నారు. అక్టోబర్ 1, 2026న ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నందున, ఆ నాటికి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లుల మ్యాపింగ్, రవాణా, గోదాముల గుర్తింపు తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్ పల్లి సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)



మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్పల్లి పట్టణ మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 9 లక్షల 73 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పరువులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత



**25 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 15 (వుదయం ప్రతినిధి) :

చేయూత సామాజిక భద్రత పింఛన్ల కోసం కొత్తగా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా, పారదర్శకంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు పరిశీలన చేపట్టాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల మేరకు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. దరఖాస్తుదారుల నివాసం, సామాజిక–ఆర్థిక పరిస్థితులు, పింఛను కేటగిరీ, అర్హతలను క్షేత్రస్థాయిలో నిర్ధారించాలని ఆదేశించారు. అర్హులైన వారిని గుర్తించడంతో పాటు అనర్హతకు కారణాలను చేయూత వెరిఫికేషన్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితుల దరఖాస్తుల్లో సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించాలని సూచించారు. వితంతువులకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో 30, పట్టణ ప్రాంతాల్లో 35 ఏళ్ల వయసు నిబంధనలను పరిశీలించాలన్నారు. గీత, నేత కార్మికులకు 50 ఏళ్ల వయసుతో పాటు సంబంధిత శాఖల గుర్తింపు, ధ్రువీకరణ పత్రాలు ఉండాలని తెలిపారు. దివ్యాంగులకు నిబంధనల ప్రకారం సదరం, యూడీఐడీ ధ్రువపత్రాలను పరిశీలించాలని సూచించారు.నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛను అందేలా పరిశీలన ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, ఏడీ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ సంతోష్, డీఎంహెచ్‌వో ఏంజెలా ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు.కావాలంటే దీనికి ఈనాడు మొదటి పేజీ తరహాలో మరింత పదునైన 5 శీర్షికలు కూడా ఇస్తాను.

# కాంగ్రెస్ సర్కారులో విద్యార్థులకు బంగారు భవిష్యత్

- పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల..
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అల్పాహార కార్యక్రమాన్ని హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని కల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన గౌరవ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఉదయ 9:00 గంటలకే హాజరవుతారని పిల్లల తల్లితండ్రులు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ, ఇతర పనుల నిమిత్తం ఉదయం 8 గంటలలోపే పనులకు వెళ్లిపోవడం జరుగుతుందని కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దృష్టిలో ఉంచుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారు పౌష్టికంగా ఉండాలని నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం మరియు పాలు పంపిణీ కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. వారానికి 6 రోజులు పిల్లలకు అల్పాహారం ఇడ్లీ సాంబార్, పూరీ ఆలుకర్రీ, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ సాంబార్, బోండా 6 రకాల టిఫిన్స్ అందించడం జరుగుతుంది అని మన పిల్లలు బాగా చదువుకోవాలని విద్యావంతులు కావాలని మన ప్రాంతానికి గ్రామానికి మంచి పేరు తేవాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో 65 కోట్ల రూపాయలతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, కొత్త పాఠశాల భవన నిర్మాణాలు, టాయిలెట్స్, పాఠశాల బిల్డింగ్ ఆధునీకరణ మరియు పలు అభివృద్ధి పనులను పూర్తి చేసే కోవడం జరిగిందని గుర్తు చేశారు. శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను ఆరోజు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నిర్మాణం చేస్తే మోడల్, కస్తూర్బా పాఠశాలకు దాదాపు రెండున్నర కోట్లు రూపాయలతోని సాంక్షన్ తీసుకొని దాదాపు 30 లక్షలతోని కాంపౌండ్ వాల్ ఇతర పనులను ప్రారంభించుకున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని కానీ మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ రెండున్నర సంవత్సరాల్లో 65 కోట్ల రూపాయలను మన నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఖర్చు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వచ్చి చదువుకుంటున్నారంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగుపడ్డాయో ఇదే నిదర్శనం అని తెలిపారు.

అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యావ్యవస్థపై 2 గంటల పాటు అసెంబ్లీలో చర్చించినప్పుడు రెండున్నర సంవత్సరాలలో విద్య వ్యవస్థ ఏ విధంగా మెరుగుపరిచామో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యా వ్యవస్థ గురించి తెలిపారు. విద్యను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం ముందు ఆలోచనతోని ఉందని అలాగే ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ని మన ప్రభుత్వం ప్రారంభించి 1600 విద్యార్థులతోని ఆ పాఠశాల నడుస్తోందని అలాగే రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో విద్య ప్రమాణాలను పెంచడమే కాకుండా విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం పనులు ప్రారంభించుకోవడం జరిగిందని పిల్లర్ల వరకు కూడా నిర్మాణం పూర్తి కావడం జరిగిందని సంవత్సర కాలంలో పాఠశాలను పూర్తిచేసుకుని బీసీ స్కూల్, మైనారిటీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులను ఒకే దగ్గరికి చేర్చి ఒకే దగ్గర చదువుకునే విధంగా, ఎలాంటి కుల మత బేధాలు లేకుండా విద్య విషయంలో అందరూ సమానులే అని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పొందే పేద విద్యార్థుల ఆకలి బాధలు తీర్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమని వారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్ మాజీ ఎంపీపీ మాజీ జెడ్పీటీసీ, లు మండల పార్టీ అధ్యక్షులు,మరియు పలు గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్లు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- అక్రమ కలప రవాణా అటవీ నేరాల నివారణకు ప్రత్యేక నిఘా...
- రిజర్వ్‌డ్ ఫారెస్ట్ భూముల్లో అనధికార పట్టాలపై సమగ్ర పరిశీలన...

జగిత్యాల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



జిల్లాలో అటవీ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు మంగళవారం ఐడీఓసీలో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో అటవీ విస్తీర్ణం అటవీ భూముల ఆక్రమణలు అటవీ రెవెన్యూ భూ రికార్డుల వ్యత్యాసాలు అనధికార పట్టాలు అటవీ నేరాల నివారణ ఎస్ఆర్ఎల్ఐపీ ప్రాజెక్టుకు సంబంధించిన భూ వివాదాలపై సమీక్షించారు

**జిల్లాలో 53,734.78 హెక్టార్ల అటవీ విస్తీర్ణం**

జిల్లాలో మొత్తం 53,734.78 హెక్టార్ల అటవీ విస్తీర్ణం, అంటే 1,32,778.66 ఎకరాలు ఫారెస్ట్ రికార్డుల్లో నమోదై ఉన్నట్లు అధికారులు వివరించారు మొత్తం అటవీ ప్రాంతం 5 రేంజ్‌లు 22 సెక్షన్లు 67 బీట్లు 253 కంపార్ట్‌మెంట్ల పరిధిలో ఉంది ఫారెస్ట్ రికార్డులు రెవెన్యూ రికార్డుల్లోని 22ఏ1 పహాణి వివరాలను సరిపోల్చి రీకన్సిలియేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఫారెస్ట్ రికార్డుల ప్రకారం 1,32,778.66 ఎకరాలు ఉండగా, 22ఏ1 పహాణి రికార్డుల్లో 57,842.25 ఎకరాలు మరో విభాగంలో 75,198.14 ఎకరాలు నమోదై ఉన్నట్లు అధికారులు వివరించారు రికార్డుల మధ్య ఉన్న వ్యత్యాసాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్పష్టత తీసుకురావాలని సుమారు 26 వేల ఎకరాల వ్యత్యాసానికి సంబంధించిన భూ వివాదాలను రీసర్వే కార్యక్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు

**అటవీ భూముల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలోని రిజర్వ్‌డ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అటవీ భూముల ఆక్రమణలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ధర్మపురి రేంజ్‌లో 3,649.88 ఎకరాలు మెట్‌పల్లి రేంజ్‌లో 621.92 ఎకరాలు కోడిమ్యాల రేంజ్‌లో 91.05 ఎకరాల ఆక్రమణలు నమోదైనట్లు తెలిపారు రాయికల్ రేంజ్‌లో 114.23 ఎకరాలకు సంబంధించిన ఆక్రమణ భూ వివాదాలు ఉన్నట్లు అధికారులు వివరించారు అటవీ భూములపై హక్కులు కోరుతున్న గ్రామీణులు గిరిజనులకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత ఉన్న కేసులను మాత్రమే చట్టబద్ధమైన విధానంలో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు

**5,016.99 ఎకరాలకు అనధికార పట్టాలు**

గత 20 సంవత్సరాల కాలంలో రిజర్వ్‌డ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల ద్వారా 5,016.99 ఎకరాలకు అనధికార పట్టాలు మంజూరైనట్లు అధికారులు వివరించారు ఈ పట్టాలకు బంధించిన ఫారెస్ట్ రెవెన్యూ రికార్డులను పూర్తిగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు ఏదైనా పట్టా మంజూరు చేసిన అనంతరం దానిని రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే పట్టా మంజూరు సమయంలో అనుసరించిన అదే విధానాన్ని అనుసరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు సంబంధిత రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేసిన అనంతరమే నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

**అటవీ & రెవెన్యూ శాఖల పరస్పర సహకారం అందించాలి**

అటవీ సంరక్షణలో రెవెన్యూ శాఖ అధికారులు అటవీ శాఖకు అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు అటవీ ప్రాంతాల అంచున ఉన్న సమస్యాత్మక గ్రామాల్లో అటవీ సంరక్షణ కమిటీ సమావేశాల నిర్వహణలో అటవీ శాఖతో సమన్వయం చేసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని సూచించారు అటవీ భూముల ఆక్రమణలను గుర్తించడం నివారించడంలో అటవీ శాఖకు సహకరించాలని అటవీ రెవెన్యూ సరిహద్దు వివాదాలను సంయుక్త క్షేత్ర స్థాయి పరిశీలనల ద్వారా పరిష్కరించాలని ఆదేశించారు అవసరమైన రెవెన్యూ భూ రికార్డులు మ్యాపులు సర్వే వివరాలను పరస్పరం అందుబాటులో ఉంచి ధృవీకరించాలని సూచించారు అక్రమంగా చెట్ల నరికివేత అటవీ ఉత్పత్తుల అక్రమ తరలింపు ఇతర అటవీ నేరాల నివారణ గుర్తింపు సమాచారాన్ని అటవీ శాఖకు అందించడంలో రెవెన్యూ అధికారులు సహకరించాలని తెలిపారు ఆక్రమణలు సరిహద్దు వివాదాలు ఇతర అటవీ సంరక్షణ అంశాల్లో అటవీ అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు స్థానిక భూ సంబంధిత ఫిర్యాదులు వివాదాలను పరిష్కరించడంలో రెవెన్యూ శాఖ సహకరించాలని అటవీ సంరక్షణ అమలు చర్యల సమయంలో అవసరమైన పరిపాలనా క్షేత్ర స్థాయి సహాయాన్ని అందించాలని సూచించారు అటవీ సంరక్షణ కమిటీ కార్యకలాపాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి అటవీ పరిరక్షణలో వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఎస్.ఆర్.ఎల్.ఐ.పీ భూముల వివాదాల పరిష్కారం**

కోరుట్ల డివిజన్ లో ఎస్ఆర్ఎల్ఐపీ ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం 610.17 ఎకరాల పరిహార భూమి కేటాయించగా 518.28 ఎకరాలు వివాదరహితంగా 91.29 ఎకరాలు ఆక్రమణ/వివాదంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు వివాదంలో ఉన్న భూములకు ప్రత్యామ్నాయంగా అటవీ శాఖకు కేటాయించాల్సిన 91.29 ఎకరాల భూమి గుర్తింపు అంశాన్ని సమీక్షించారు కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 570, 571లో 92.00 ఎకరాల రెవెన్యూ భూమిని గుర్తించినట్లు అధికారులు తెలిపారు ఈ భూమిపై సంయుక్త క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు

**అక్రమ కలప రవాణాపై నిరంతర నిఘా**

జిల్లాలో గుర్తించిన అక్రమ కలప రవాణా మార్గాలు గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు అటవీ నేరాలను అరికట్టేందుకు అటవీ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ ఆర్డీవోలు జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్ అటవీ శాఖ అధికారులు తహసీల్దార్లు ఏడి ఎస్ఎల్ఆర్ కిషన్ ప్రసాద్ సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు, నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- జిల్లాలో 13,15,376 మంది ఆధార్ వివరాల నమోదు నవీకరణపై ప్రత్యేక దృష్టి
- ఆధార్ నమోదు నవీకరణ పై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

జగిత్యాల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



జిల్లాలో ఆధార్ నమోదు ఆధార్ వివరాల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరి ఆధార్ వివరాలు సక్రమంగా నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆధార్ నమోదు నవీకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 0–5 సంవత్సరాల వయస్సు గల 49,413 మంది 6–17 సంవత్సరాల వయస్సు గల 2,34,451 మంది 18 సంవత్సరాలు పైబడిన 10,31,512 మంది కలిపి మొత్తం 13,15,376 మంది ఆధార్ వివరాలను నమోదు చేయడం లేదా అవసరమైన మేరకు నవీకరించడం పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు వయస్సుల వారీగా ఆధార్ నమోదు నవీకరణకు సంబంధించిన వివరాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు

**ఆరేళ్లు నిండిన చిన్నారులకు బయోమెట్రిక్ నవీకరణ**

0–5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఆధార్ నమోదు సమయంలో ఫొటోగ్రాఫ్ మాత్రమే తీసుకుంటారని బయోమెట్రిక్ వివరాలు నమోదు చేయరని జిల్లా కలెక్టర్ తెలిపారు చిన్నారికి 6 సంవత్సరాలు నిండిన వెంటనే బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాలు ఇతర విద్యాసంస్థల్లో 6 సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారి ఆధార్‌లో బయోమెట్రిక్ నవీకరణ జరిగిందా లేదా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు ఆధార్ నమోదు కాని పిల్లలను గుర్తించి వారికి ఆధార్ నమోదు చేయించడంతో పాటు అవసరమైన చోట బయోమెట్రిక్ నవీకరణ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు

**గత ఆరు నెలల ప్రసవాల వివరాలతో పరిశీలన**

వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గత ఆరు నెలల్లో జరిగిన ప్రసవాల వివరాలను సేకరించి జన్మించిన ప్రతి శిశువుకు ఆధార్ నమోదు జరిగిందా లేదా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో గత ఆరు నెలల్లో జరిగిన ప్రసవాల జాబితాను ఆధార్ నమోదు వివరాలతో సరిపోల్చి ఆధార్ నమోదు కాని శిశువులను గుర్తించాలని సూచించారు ప్రతి శిశువుకు ఆధార్ నమోదు జరిగేలా తల్లిదండ్రులకు అవసరమైన అవగాహన కల్పించి అవసరమైన చోట ప్రత్యేక శిబిరాల ద్వారా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు

**ప్రతి విద్యార్థి ఆధార్ వివరాలు పరిశీలించాలి**

జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు ఇతర విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి చిన్నారి ఆధార్ కార్డు వివరాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు విద్యార్థుల ఆధార్ నమోదు స్థితి ఆధార్ వివరాల నవీకరణ ముఖ్యంగా 6 సంవత్సరాలు నిండిన పిల్లల బయోమెట్రిక్ నవీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల వారీగా ఆధార్ నమోదు నవీకరణకు సంబంధించిన వివరాలను సేకరించి పెండింగ్‌లో ఉన్న పిల్లలను గుర్తించాలని తెలిపారు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రతి విద్యార్థికి అవసరమైన ఆధార్ సేవలు అందేలా చూడాలని సూచించారు

**శాఖల మధ్య సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలి**

వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ మహిళా శిశు సంక్షేమశాఖ ఆధార్ నమోదు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు ప్రతి శాఖ తన పరిధిలో ఆధార్ నమోదు నవీకరణకు సంబంధించిన పెండింగ్ వివరాలను గుర్తించి నిర్దిష్ట కార్యాచరణ రూపొందించాలని సూచించారు


**తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి**

చిన్నారులకు ఆధార్ నమోదు 6 సంవత్సరాలు నిండిన తర్వాత బయోమెట్రిక్ నవీకరణ ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించి పెండింగ్‌లో ఉన్న ఆధార్ నమోదు నవీకరణను పూర్తి చేయించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరి ఆధార్ వివరాలు నమోదు కావడంతో పాటు అవసరమైన నవీకరణలు పూర్తయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ సంబంధిత జిల్లా అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారీ డా సుజాత విద్యాశాఖ అధికారీ రాము మహిళా శిశు సంక్షేమశాఖ అధికారీ డాక్టర్ భాస్కర్ ఆధార్ నమోదు కేంద్రాల ప్రతినిధులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు భాష సృజనాత్మకత ప్రతిభల సమ్మేళనం

**కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా మేళా...**

కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల పట్టణంలో గల పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా మేళాను నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తెలుగు భాష సాహిత్యంపై తమకున్న ఆసక్తిని చాటడంతో పాటు తమ సృజనాత్మకతను ప్రతిభను అద్భుతంగా ఆవిష్కరించారు పాఠశాలలోని సుమారు 160 మంది విద్యార్థినులు వివిధ కార్యక్రమాలు ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ తెలుగు భాషా మేళాను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వద్లకొండ గంగాధర్ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ మోడల్ స్కూల్ కోరుట్ల ప్రిన్సిపాల్ బి మోహన్ కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులు రూపొందించిన వివిధ ప్రదర్శనలను ఆసక్తిగా పరిశీలించారు విద్యార్థినుల్లో తెలుగు భాషపై ఆసక్తిని పెంపొందించడం భాషా సాహిత్యాల పట్ల అభిరుచిని పెంచడం మాతృభాష ప్రాముఖ్యతను తెలియజేయడం అలాగే వారి సృజనాత్మక వ్యక్తీకరణ సామర్థ్యాలను వెలికితీయడం తెలుగు భాషా మేళా ప్రధాన ఉద్దేశంగా నిలిచింది ఈ సందర్భంగా విద్యార్థినులు తమ ప్రతిభకు సృజనాత్మక రూపమిస్తూ తెలుగు అక్షరాలు పదాలు భాషా అంశాలు వాక్య నిర్మాణానికి సంబంధించిన కార్యకలాపాలు రంగురంగుల చార్టులు చిత్రరూప ప్రదర్శనలు వివిధ విద్యా నమూనాలు మరియు చేతితో రూపొందించిన సృజనాత్మక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు విద్యార్థినుల స్వయం కృషితో రూపొందించిన ఈ ఆకర్షణీయమైన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి తెలుగు భాషా మేళా విజయవంతం కావడంలో తెలుగు భాషా ఉపాధ్యాయులు అందె రాజేందర్ సి పుష్పలత ఎం సుజాత ఎస్ లక్ష్మి అందించిన మార్గదర్శకత్వం కృషి విశేషంగా నిలిచింది ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంతో సన్నాహాలు చేసి తమలోని సృజనాత్మక ప్రతిభకు చక్కని వేదికను కల్పించుకున్నారు ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రోత్సహిస్తూ ముఖ్య అతిథులు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు బహుమతులు పొందిన వారిలో సిద్ర మహీన్ 9వ తరగతి ఉర్దూ మాధ్యమం చిన్మయి 8వ తరగతి తెలుగు మాధ్యమం మాన్వి సింగ్ 8వ తరగతి ఇంగ్లీష్ మాధ్యమం హారిణి 7వ తరగతి ఇంగ్లీష్ మాధ్యమం ఉన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు విద్యార్థినుల సృజనాత్మక ప్రదర్శనలను పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు భాషను కేవలం పాఠ్యపుస్తకానికి పరిమితం చేయకుండా సృజనాత్మకత ఆచరణాత్మక అభ్యాసం స్వీయ వ్యక్తీకరణతో అనుసంధానించడం ద్వారా విద్య మరింత ఆసక్తికరంగా ప్రభావవంతంగా మారుతుందని ఈ తెలుగు భాషా మేళా చాటి చెప్పింది విద్యార్థినుల ఉత్సాహం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం అతిథుల ప్రోత్సాహంతో పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలుగు భాషా మేళా భాష విద్య సృజనాత్మకతల సమ్మేళనంగా విజయవంతంగా నిలిచింది.

## అలవిగాని హామీలతో గద్దెనెక్కి.. ఇప్పుడు మోసం చేస్తారా

- కాంగ్రెస్ తీరుపై భగ్గుమన్న నియోజకవర్గ బీఆర్ఎస్ ఎస్టీ నాయకులు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం నిరసన గళం

ధర్మపురి,సెప్టెంబర్15(వు దయం ప్రతినిధి):



ఎన్నికల సమయంలో ఎస్టీ సామాజిక వర్గానికి అన్ని రకాల హామీలు గుప్పిం చి, గద్దెనెక్కిన తర్వాత వాటిని తుంగ లో తొక్కి న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలని ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సామాజిక వర్గ నాయకులు తీవ్రంగా హెచ్చరిం చారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభు త్వ వైఖరిపై నాయకులు మండిపడ్డా రు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అయ్యోరి రాజేష్ కుమార్, పెగడపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరా వు ఆధ్వర్యంలో గిరిజనులు, ఆదివాసీ లు, బంజారాలు, కోయ తదితర అన్ని జాతులకు సంపూర్ణ న్యాయం జరిగిందని కొని యాడారు.నాటి కేసీఆర్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయ తీలుగా మార్చి,వారి ఊరిని వారే పరిపాలించుకునేలా సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా ఎదిగేలా చారిత్రా త్మక నిర్ణయం తీసుకుందని గుర్తుచే శారు. విద్య, ఉద్యోగ రంగాల్లో గతంలో ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ను కేసీఆర్ 10 శాతా నికి పెంచిన ఘనత ఆ మహా నాయకుడికే దక్కుతుందన్నారు. గతం లో తండాల్లో మౌలిక వసతులు కరవై సాగు,తాగు నీరు,కరెంట్ ఇబ్బందులు ఉండే వని,కానీ మిషన్ భగీరథ ద్వారా ప్రతి తండాకు ఇంటింటికీ నల్లా నీరు అందించిన ఘనత కేసీఆర్ దేనని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని కోకపేటలో బంజారా భవన్ కోసం రూ.10 కోట్ల విలు వైన స్థలంతో పాటు అద్భుతమై న భవనాన్ని నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని ఇనుమ డింపజే శారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీని రంగంలో కి దించి అనేక అబద్ధపుహామీలు ఇచ్చిందని నాయకులు దుయ్య బ ట్టారు.ప్రతీ ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని, 10 శాతంగా ఉన్న రిజర్వేషన్‌ను 12 శాతానికి పెంచుతామని,ఎస్టీ రిజర్వే షన్ ఉన్న ప్రతి గ్రామపం చాయతీకి రూ.25 లక్షల ప్రత్యేక నిధులు మంజూ రు చేస్తామని పెద్ద ఎత్తున హామీల వర్షం కురి పించారని గుర్తుచేశారు. అధికా రంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశా రు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిం టినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎస్టీ సామాజిక వర్గం తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, సీనియర్ నాయకులు సంగి శేఖర్, చిలువేరి శ్యామ్ సుందర్, ఎల్లగౌడ్,చుక్క రవి,తరాల.కార్తీక్, అనంతుల లక్ష్మణ్,బాకీ శేఖర్, కాశెట్టి విజయ్,రిషి రెడ్డి,మూట పెల్లి.లడ్డు,ఎస్టీ సామాజిక వర్గ నాయకులు గుర్రాల సుధాకర్, భూక్యా రాజు నాయక్, అజ్మీరా మల్లేష్, అజ్మీరా శ్రీను, అజ్మీరా తిరుపతి, నాగవత్ చిరంజీవి, కోట లక్ష్మణ్, గుర్రాల రాజు, గుర్రాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

**మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి**

ధర్మపురి సెప్టెంబర్15(వు దయం ప్రతినిధి):



ధర్మపురి పట్టణంలో పండుగను పర్యావరణ హితంగా జరుపు కునేలా అద్భు తమైన కార్యక్రమం చేపట్టారు.టీటీడీ కల్యాణ మండపంలో డిఎండి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పా టు చేసిన గణేష్ మండపం వద్ద భక్తు లకు ఉచి తంగా మట్టి గణపతి విగ్ర హాల ను పంపిణీ చేశారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి భక్తులకు స్వయంగా మట్టి విగ్రహాలను అందజేశారు. పర్యావరణ హితమై న ఈ కార్యక్రమాన్ని చేపట్టిన డిఎండి యూత్ సభ్యులను ఆమె అభినందిం చారు. ఈ కార్యక్రమంలో డిఎండి యూత్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# నవంబర్ నెలాఖరులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- పంచాయతీరాజ్ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నవంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన పనుల పురోగతి, పూర్తికావాల్సిన పనులు, ప్రతిపాదిత అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల పునరుద్ధరణతో పాటు ప్రతిపాదించిన ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాల్సిన పనులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డిఈ.లు,ఏఈ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**బిజెపి కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పణ**

కోరుట్ల సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి)



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం భారతీయ జనతా పార్టీ కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు భారతదేశానికి 1947లో స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం అప్పట్లో నిజాం నిరంకుశ పాలనలో కొనసాగుతుందని బిజెపి నాయకులు తెలిపారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1947 సెప్టెంబర్ 17న నిజాం పాలనకులు ముగింపు పలికి తెలంగాణ భారత యూనియన్ లో విలీనమైందన్నారు గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అధికారిక జీవో జారీ చేసి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు మొగ్గిళ్ళ తుకారాం గౌడ్ మండల అధ్యక్షులు పంచర్ విజయ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శులు విట్టల్ రాజేందర్ రెడ్డి గోపు ప్రశాంత్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఏలేటి రాజు భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు రాజు బిజెపి సీనియర్ నాయకులు లింగారెడ్డి ఆవునూరి రాజు భూమానందం శేఖర్ పుండ్ర విజయ్ మహేష్ బండ వంశీ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ కుటుంబానికి అండగా ఉంటా



**కష్టకాలంలో అధైర్యపడొద్దు.. అన్ని విధాలా సహకరిస్తా: మంత్రి పొన్నం ప్రభాకర్**

(వుదయం ప్రతినిధి )చిగురుమామిడి:

చిగురుమామిడి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ కుటుంబాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ పరామర్శించి ఓదార్చారు. రవీందర్ మృతిపట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రవీందర్ మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. రవీందర్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి, చిగురుమామిడి ప్రాంత ప్రజలకు ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. విషాద సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. "అధైర్యపడొద్దు.. కష్టకాలంలో మీకు అండగా ఉంటాను. రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మంత్రి పరామర్శతో రవీందర్ కుటుంబ సభ్యులు కొంత ఊరట పొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు అందె సురేష్, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మర్కా రాజ్ కుమార్, డీసీసీ కార్యదర్శి సాంబారీ బాబు, మాజీ డీసీసీ అధికార ప్రతినిధి అయిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వంగర మల్లేశం, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, గోగూరు లక్ష్మి మురహరారెడ్డి, చింతపుల నరేందర్, PACS డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, బెజ్జంకి భాగ్య, మర్రి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గజ్జెల రాములు, పుదరి వేణు, కూనచుల మహేందర్, వంగ కనకయ్య, పూల లచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చీల లక్ష్మారెడ్డి, వడియాల రవీందర్ రెడ్డి, పచ్చిమట్ల జగన్, జిల్లాల భగవాన్ ప్రసాద్, బోయిని వంశీకృష్ణ, దొబ్బల బాబు, చెల్పూరి విష్ణుమచారి, గుడిసె అర్జున్, పచ్చిమట్ల అజయ్, సిరవేణి సంపత్, గడ్డం అనిల్, కవ్వంపెల్లి సంజీవ్, దోమ తిరుపతిరెడ్డి, చెరుకు సమ్మయ్య, బాలకృష్ణ చారి, కొలిపాక వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం శిబిరం

**జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**

పెద్దపల్లి, సెప్టెంబర్-15 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల (CWSN) కోసం సెప్టెంబర్ 18న ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని అమర్‌నగర్‌లో గల సిరి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9.30 గంటలకు శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అవసరమైన విద్యార్థులు తమ తల్లిదండ్రులు, సహాయకులతో కలిసి తప్పనిసరిగా శిబిరానికి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు. శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు వికలాంగత స్పష్టంగా కనిపించే రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వికలాంగుల ధ్రువపత్రాన్ని తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. వికలాంగుల ధ్రువపత్రంలో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ఉన్నట్లు నమోదు అయి ఉండాలని పేర్కొన్నారు.

వికలాంగత ధ్రువపత్రం లేని విద్యార్థులు ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన సర్టిఫికెట్‌ను సంబంధిత ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత మండల విద్యాధికారి ధ్రువీకరించి తీసుకురావచ్చని, అదేవిధంగా ఆదాయ ధ్రువపత్రం,రేషన్ కార్డును తీసుకురావాలని సూచించారు. రేషన్ కార్డులోనే ఆదాయ వివరాలు నమోదై ఉంటే ప్రత్యేకంగా ఆదాయ ధ్రువపత్రం అవసరం లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఆధార్ కార్డును కూడా తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సెప్టెంబర్ 18న ఉదయం 9.30 గంటలకు అమర్‌నగర్‌లోని సిరి ఫంక్షన్ హాల్‌కు హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సాయం పొందిన వారు మరో నలుగురికి సాయం చేయాలి



**డా. కొత్తపల్లి శ్రీనివాస్ అనిత**

ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డా కొత్తపల్లి శ్రీనివాస్ - డా. కొత్తపల్లి అనిత నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభీరానికి ఈరోజు 28మంది హాజరు కాగా వారిలో 17మందికి కేటరాక్ట్ (కంటి శుక్లాలు) శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. నేడు ఆపరేషన్ల కోసం 12 మందికి బాధితులకు సొసైటీ వ్యవస్థాపకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ గారు తమ సొంత ఖర్చులతో సురక్షిత రవాణా సదుపాయం,ఉచిత భోజన వసతి కల్పిస్తూ ఆపరేషన్ల నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు . అనంతరం వారు మాట్లాడుతూ నేడు నిర్వహించిన ఉచిత కంటి శిబిరంలో ఎంపికైన 15 మందిని త్వరలోనే ఆపరేషన్ చేపిస్తామని తెలిపారు గత 9 సంవత్సరాలుగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేలాది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ల ద్వారా తిరిగి చూపు పొందిన ప్రతి ఒక్కరూ కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న తమ చుట్టుపక్కల వారికి సమాచారం అందించి ఈ వైద్య శిబిరాలకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది మరియు సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చరిత్ర కంటే ఓట్లే ముఖ్యమా?

- సెప్టెంబర్ 17ను పాతరేయడం సిగ్గుచేటు
- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):



నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన సెప్టెంబర్ 17 చారిత్రక రోజును ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పాతరేయడం సిగ్గుచేటని, తెలంగాణ విమోచన చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు. ఆదిలాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, ఇతర నాయకులతో కలిసి పాయల్ శంకర్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ విముక్తి కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేశారని, అణచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. అలాంటి చారిత్రక ఘట్టాన్ని అధికారికంగా నిర్వహించడంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని గతంలో బీఆర్ఎస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17 విషయంలో అదే వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న ఉదయం ప్రతి బూత్ స్థాయిలో జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ 28 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా సెప్టెంబర్ 17న రాత్రి 7 గంటలకు ప్రతి ఇంటి ముందు 'ఆశీర్వాద దీపం' వెలిగించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, రాష్ట్ర నాయకులు అశోక్, జిల్లా అధికార ప్రతినిధి జి.వి. రమణ, సుభాష్, శైలేందర్, రమేష్ అంకత్, శేఖావత్, వెంకటస్వామి, దేవన్న, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసలు కావొద్దు

**చివరి శ్వాస షార్ట్ ఫిలిం ట్రైలర్ విడుదల చేసిన ఎస్ఐ రాజవర్ధన్**

దండేపల్లి: సెప్టెంబర్ 14 (వుదయం విలేకరి)



దండేపల్లి ప్రెస్ క్లబ్ లో చివరి శ్వాస.. డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అనే కాన్సెప్ట్ తో తీస్తున్న షార్ట్ ఫిల్మ్ ట్రైలర్ ను ఎస్ఐ రాజవర్ధన్ చేతుల మీదుగా సోమవారం విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగే ఇతివృత్తాన్ని తీసుకొని షార్ట్ ఫిల్మ్ గా తీయడం అభినందనీయమని అన్నారు పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.దండేపల్లి కి చెందిన రిపోర్టర్ అల్లంల కుమారస్వామి యాదవ్, దూస రవీందర్ దర్శకత్వంలో నటించి నిర్మిస్తున్న షార్ట్ ఫిల్మ్ .. ప్రజాధారణ పొందాలని అన్నారు.అనంతరం దర్శకులు దూస రవీందర్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో డ్రగ్స్,గంజాయి, లాంటి అనేక రకాల మత్తు పదార్థాలకు పాఠశాల వయసు నుండే పిల్లలు అలవాటు పడి వాటికి బానిసలు గా మారి విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఈ షార్ట్ ఫిల్మ్ ద్వారా అలాంటి వారికి ఒక కనువిప్పు కలుగాలని కోరారు ఈ షార్ట్ ఫిల్మ్ చూసైన మత్తు పదార్థాలకు దూరంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి గౌడ్, బొలిశెట్టి శెట్టి రాజన్న,సాక్షి వెంకటేష్,బూసిరాజు రాజన్న,చుంచు చందు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ మరియు నాయకపోడ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

దండేపల్లి: సెప్టెంబర్ 14 (వుదయం విలేకరి)



మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రాజుగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కుంటలగూడ కట్ట, తట్రగూడ,జైతుగూడ (నాయకపుగూడ) లో సోమవారం కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు గిరిజన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల ఆరాధ్య దైవం పోచమ్మ ఆలయానికి మరియు గ్రామస్తులు సమావేశం కావటానికి ఆదివాసీ నాయికపోడ్ పోచమ్మ కమ్యూనిటీ హాల్ ఇరవై సంవత్సరాల ఆదివాసిల కలను నెరవెర్చి నిర్మించి ఇచ్చిన దాతలకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణ దాతలు కంది సతీష్ కుమార్,మహ్మద్ ముస్తఫా, ఆలయ నిర్మాణం కోసం సహకరించిన సందెల శ్రీధర్ లను గ్రామస్తులు, ప్రముఖులు శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంది సతీష్ మాట్లాడుతూ గుడి స్థల విషయములో నెలకొన్న సమస్య పరిష్కారములో సహరించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు ప్రత్యేక ధాన్యవాదాలు తెలిపారు. ఇలాగే ఆదివాసిలంతా ఐకమత్యంతో ఉంటే ఏదైన సాదించవచ్చని కుంటిలగూడకట్టా వాసులు నిరూపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజుగూడ సర్పంచ్ మారినేని రాజవ్వ భీమయ్య,PACS డైరెక్టర్ కాంతారావు,మాజీ సర్పంచ్ లు లింగారావు, దుబ్బరాజం,మాజీ ఉప సుర్పంచ్ రాజన్న,కన్నక జంగు,అడ్డె శంకర్,సాదిక్, నజీర్,రవీందర్ కుల పెద్దలు, స్థానిక నాయకులు రాజేశ్వరి బాపు, శ్రీనివాస్,ఎర్రయ్య, భీమయ్య, లచ్చన్న,కుంటి భీమయ్య, పుదారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలలో కొలువుదీరిన గణనాథుడు



**భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన పుర ప్రజలు**

మంచిర్యాల /రామకృష్ణాపూర్/ (వుదయం ప్రతినిధి)

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణం గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగింది. పట్టణంలోని ప్రతి కాలనీలో గణనాథుడి మండపాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.వివిధ మండపాల నిర్వాహకులు మేళతాళాలు, డప్పు చప్పుళ్ల నడుమ వివిధ రూపాల్లో గణనాథుడి విగ్రహాలను అంగరంగ వైభవంగా కొలువుదీర్చారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలకు చేరుకొని గణపతిని దర్శించుకున్నారు. పూజారులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు మండపాలకు తరలివచ్చి స్వామివారికి లడ్డూలు, కలశాలు, పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో పట్టణంలోని మండపాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు గణనాథుడి సేవలో పరవశించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన మైక్ సెట్ల ద్వారా వినిపించిన గణపతి భక్తి పాటలతో పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



## వినాయకుని పూజా నిర్వహించిన జిల్లా ఎస్పీ నితికా పంత్

ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )

వినాయక చవితి సందర్భంగా స్థానిక ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు భక్తి శ్రద్ధలతో గణనాథునికి ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. తొలి పూజలను జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రత్యేకంగా నిర్వహించడం జరిగింది.స్వయంగా గణపతి ప్రతిమను ప్రతిష్ఠించి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. జిల్లా ప్రజలందరికీ మొదటగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ పోలీసులు సూచించినటువంటి సూచనలను పాటిస్తూ, గణపతి ప్రతిమలు తరలించే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఆర్ఐ అడ్మిన్ ఎన్. వామనుమూర్తి,ఆర్ఐ ఎంటిఓ అంజన్న,ఆర్ఎస్ఐ లవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గురువుల చేతుల్లోనే భావి భారతం

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారిని బాధ్యతాయుతమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన టీఎల్ఎం (Teaching Learning Materials) మేళాను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ మహాసభ టౌన్ అధ్యక్షుని నియామకం

జన్నారం,సెప్టెంబర్ 15 (వుదయం విలేఖరి)

అఖిలభారత విశ్వకర్మ మహాసభ మంచిర్యాల టౌన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి అన్నపూర్ణ, అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా, కార్పొరేషన్, టౌన్ అధ్యక్షులుగా చెల్లోజు సుగుణాకర్ చారి, ప్రధాన కార్యదర్శిగా సతీష్ చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామ్మోహన్ చారిలను రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం ఆదేశానుసారం నియమించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి నరసింహ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా చారి, నస్పూర్ అధ్యక్షులు మునిగంటి సత్యనారాయణ, జన్నారం కోశాధికారి తొగిటి కిషన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా చర్యలు



**కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి కలెక్టర్ రాజర్షి షా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. మరో లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు భూమి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం దోహదపడుతుందని తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో స్థానిక పాలన, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, హౌసింగ్ డీఈ షకీర్, ఏఈ రాకేష్, తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో కే. పుల్లారావు, సర్పంచ్ చంద్రన్యావ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి సహకార సంఘం బలోపేతం

**కే. నర్సింహారెడ్డి**

నిజాంసాగర్ సెప్టెంబర్ 16 (వుదయం ప్రతినిధి) :



నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అచ్చంపేట రైతు వేదికలో మహాజన సభ నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కే. నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఈవో సంగమేశ్వర్ గౌడ్ సంఘం జమా ఖర్చుల వివరాలను సభకు వెల్లడించారు. ఈ సందర్భంగా కే. నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. 2025-26 రబీ సీజన్‌లో అచ్చంపేట సహకార సంఘం ద్వారా 97,096 బస్తాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన రూ.9,27,84,937.60లను 677 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. గత సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కమిషన్ కింద ప్రభుత్వం నుంచి సంఘానికి రూ.12,42,828లు రావాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సంఘం ద్వారా 6,196 బస్తాల యూరియా, 216 బస్తాల జిలుగు విత్తనాలు, 132 బస్తాల వరి విత్తనాలు విక్రయించినట్లు వెల్లడించారు. సంఘ సభ్యులు సకాలంలో దీర్ఘకాలిక రుణాలు, స్వల్పకాలిక రుణాల వడ్డీని చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

**బిల్లు ప్రకారమే యూరియా విక్రయం**

యూరియా సరఫరాపై ప్రభుత్వం రవాణా, హమాలీ, డ్రైవర్ మామూలు వంటి ఖర్చులను తొలగించడంతో వాటిని సంఘమే భరించాల్సి వస్తోందని కే. నర్సింహారెడ్డి తెలిపారు. నిజామాబాద్ నుంచి యూరియా రవాణాకు టన్నుకు రూ.600, డ్రైవర్ మామూలు టన్నుకు రూ.30, హమాలీ ఛార్జీలు బస్తాకు సుమారు రూ.5 నుంచి రూ.6 వరకు సంఘమే భరించాల్సి వస్తోందన్నారు.

కోరమండల్ కంపెనీ యూరియా బస్తా ఎంఆర్‌పీ రూ.266 ఉండగా, రవాణా, హమాలీ తదితర ఖర్చులకు బిల్లులో రూ.19 కలిపి మొత్తం రూ.285కు విక్రయించాల్సి వస్తోందని తెలిపారు. ఐపీఎల్, ఇఫ్కో, క్రిబ్‌కో వంటి ఇతర కంపెనీల యూరియా వస్తే ధర రూ.7 నుంచి రూ.8 వరకు అధికంగా ఉంటుందని, దీంతో బస్తాకు రూ.291 నుంచి రూ.292 వరకు విక్రయించాల్సి వస్తుందని వివరించారు. ఈ అంశాన్ని సభ దృష్టికి తీసుకెళ్లగా సభ్యులు చర్చించి, యూరియా కొనుగోలుకు సంబంధించిన బిల్లు ఏ విధంగా వస్తే అదే విధంగా ధర నిర్ణయించి విక్రయించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

**నూతన భవన నిర్మాణానికి తీర్మానం**

అచ్చంపేట ప్రాథమిక సహకార సంఘం ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో రైతుల సౌకర్యార్థం నూతన భవనం నిర్మించాలని మహాజన సభ తీర్మానించింది. అలాగే సంఘం ఫంక్షన్ హాల్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కూడా తీర్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో సీఈవో సంగమేశ్వర్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంకు లక్ష్మయ్య, సహకార సంఘం ఉపాధ్యక్షుడు గుమస్త శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఆచరిత, ఏఈఓ స్వర్ణలత, నాయకులు ఆర్కే రామకృష్ణ, గజ్జల రాములు, గౌరయ్య, శ్రీధర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## వాడ వాడ లో పూజలందుకుంటున్న గణపయ్య

దండేపల్లి: సెప్టెంబర్ 15(వుదయం విలేకరి)



దేశవ్యాప్తంగా వినాయక చవితి పండగ సందడి నెలకొంది. సోమవారం రోజు వినాయక చవితి సందర్భంగా దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో వాడ వాడ కు వినాయక మండపాలు వేసి విఘ్నేశ్వరున్ని నెలకొల్పారు సోమవారం నుంచి తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.ప్రతి ఇంటా మరియు ప్రతి వీధిలో భక్తులు బొజ్జ గణపయ్య విగ్రహాలను ఆడంబరంగా ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.మండపాలు విద్యుత్ దీపాలంకరణలు, తోరణాలు మరియు సుగంధ పరిమళాలతో శోభాయమానంగా మారాయి.విఘ్నేశ్వరుడికి ప్రియమైన ఉండ్రాళ్లు, కుడుములు మరియు లడ్డూ ప్రసాదాలను సమర్పించి,తమ జీవితాల్లో ఎలాంటి విఘ్నాలు కలగకుండా స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజవర్ధన్ మాట్లాడుతూ నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో ఆన్లైన్ చేసుకోవాలన్నారు డీజే లకు అనుమతి లేదన్న ఆయన మండపాల వద్ద జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కటిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హేమంత్ చారి

జన్నారం,సెప్టెంబర్ 15 (వుదయం విలేఖరి)




మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన హేమంత్ చారి తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం రాత్రి రాష్ట్ర చైర్మన్ నవీన్ పెట్టం నియామక పత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా హేమంత్ చారి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి మరోసారి ప్రభుత్వం ఏర్పడేందుకు కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకం ఉంచి కార్యదర్శి నుండి ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి కల్పించిన చైర్మన్ నవీన్ పెట్టం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వుదయం



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

**దండేపల్లి:సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)**



దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరములను పరిశీలించారు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వ గిడ్డంగిని రోగులకు అందిస్తున్న మందుల వివరములను ఈ ఔషధ ద్వారా నమోదు చేయడము ఖర్చు అయిన మందుల వివరములను నమోదు చేయాలని ఆదేశించారు.ఎక్స్పైరికి దగ్గర ఉన్న మందులను తొందరగా డిస్ట్రిబ్యూషన్ చేయాలని ఆదేశించారు. అత్యవసర మందులను పాముకాటు,కుక్కకాటు, చిన్నపిల్లల వ్యాక్సినేషన్ అన్ని అందుబాటులో ఉంచుకోవాలన్న ఆయన వాతావరణంలో మార్పులు వస్తున్నందున వ్యాధులు ప్రబలి అవకాశముందని కావున కీటక జనిత వ్యాధులు దోమల ద్వారా వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్య లాంటివి ప్రభలకుండా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సర్పంచులు సహకారంతో గ్రామాలలో చర్యలు చేపట్టాలన్నారు వ్యాధులు ప్రబలకుండా దోమలు నిలువ లేకుండా వారంలో రెండు రోజులపాటు డ్రైడే పాటించాలని ఇండ్ల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టి అవగాహన కలిగించాలన్నారు అదేవిధంగా అసంక్రమణ వ్యాధులు ముప్పై సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేసి నమోదు చేయాలని మందులు సరైన సమయంలో అందజేయాలని ఆదేశించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు సత్వర వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ డయాగ్నస్టిక్స్ కు రక్త నమూనాలు పంపించి రిపోర్టులను రోగికి అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ వారంలో ప్రపంచ రోగి భద్రత వారోత్సవాల సందర్భంగా రోగి భద్రత పైన చర్యలు చేపట్టాలని దానికి ఆశ,ఆరోగ్య కార్యకర్తలు తమ వంతు చర్యలు చేపట్టాలని సూచించారు వ్యాధులు ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలని గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మాతా శిశు సంరక్షణ మందశాతం టీకాలు అసంక్రమణ వ్యాధులు గుర్తింపు నిర్ధారణ చికిత్సలు క్షయ వ్యాధి నియంత్రణ రోగులను గుర్తించడం మరియు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం పైన అవగాహన కలిగించాలని జిల్లా మాస్ మీడియా అధికారికి బుక్క వెంకటేశ్వర్లు కు సూచించారు జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఉపకేంద్రాల్లో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఇలాంటి పొరపాట్లు చేయరాదని మండల అధికారులు ఐసిడిఎస్,గ్రామపంచాయ తీ,పంచాయతీ రాజ్, విద్యాశాఖ సమన్వయంతో పని చేస్తూ చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్షలో వైద్యులు డాక్టర్ లక్ష్మి,వైద్య సిబ్బంది,నర్సింగ్ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద జాతీయ జెండా ఎగురవేయాలి

**కాగజ్‌నగర్ ( వుదయం ప్రతినిధి )**

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సంతోష్ ఫంక్షన్ హాల్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ సహ కార్యవాహ ప్రముఖ్ రంగస్వామి మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపం వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలను నిర్వాహకులు ఐక్యమత్యంతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 17న ప్రతి మండపం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు. అనంతరం హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు తాటి శ్రీనివాస్ మాట్లాడుతూ,. మండపాల నిర్వాహకులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకుని వస్తె పరిష్కరిస్తామని అన్నారు. అలాగే నిమజ్జనం ఈనెల 25న(శుక్రవారం)ఉంటుందని తెలిపారు. నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో పోలీసు అధికారులు సూచించిన మార్గంలో శోభాయాత్రను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు తాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అరుణ్ లోయా, కోశాధికారి దెబ్బటి శ్రీనివాస్, హిందూ జాగరణ్ మంచ్ జిల్లా అధ్యక్షుడు శివగౌడ్, హిందూ ఉత్సవ సమితి సభ్యులు మహావీర్ లోయ, సిందం శ్రీనివాస్ పోలోజు శ్రీనివాస్, కమల్ బంగ్, వైద్య బాలకృష్ణ, ఈశ్వేశ్వర్ రావు, దేశముఖ్ శ్రీనివాస్ , ఎమ్మాజీ సంతోష్, గజ్జల లక్ష్మణ్, నంది సాయి, బైరిశెట్టి రవి, ఆంజనేయులు గౌడ్, సాయి గౌడ్, చిట్టి నరేష్, అనిల్, తిక్కం చంద్ శర్మ, హరీష్ పెద్ది, దేశముఖ్ సాయి, కరెంగుల వినోద్, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# ఆర్జీపీఆర్ఎస్ శిక్షణ విజయవంతం చేయాలి



**డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ పిలుపు**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**

బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ సర్పంచులకు దిశానిర్దేశం చేసేందుకు ఈ నెల 17న ఇచ్చోడలో నిర్వహించనున్న ఆర్జీపీఆర్ఎస్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇచ్చోడ మండల కేంద్రంలోని కుంట గంగారెడ్డి గార్డెన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని నరేశ్ జాదవ్ తెలిపారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవసరమైన దిశానిర్దేశం అందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం కీలకంగా ఉంటుందన్నారు. బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నరేశ్ జాదవ్ కోరారు. విలేకరుల సమావేశం అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించగా, వారికి శాలువాలు కప్పి సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. మహిళల రాజకీయ, సామాజిక సాధికారత కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, మహిళల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, టౌన్ అధ్యక్షుడు కిజార్ పాషా, మహిళా కాంగ్రెస్ నాయకులు అన్నపూర్ణ, మంచికంటి ఆశమ్మ, ఓబీసీ అధ్యక్షుడు అంబంటి అశోక్, డీసీసీ కార్యాలయ ఇన్‌చార్జి బెజ్జంకి అనిల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గౌలి సంజయ్, మాజీ టౌన్ అధ్యక్షుడు నాగేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందాకిని, షబానా, ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ పరమేశ్వర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్, వార్డు అధ్యక్షులు రాదే శ్యామ్, పూసం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌పై అనుచిత పుస్తక రచన.. కేసు నమోదు చేయాలి

**తహశీల్దార్, ఎస్సైకి అంబేడ్కర్ యువజన సంఘం వినతి**

**నాగిరెడ్డిపేట,వుదయం**





డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై హమారా ప్రసాద్ రాసిన 'కల్పిత నాయకుడు' పుస్తకంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు మంగళవారం నాగిరెడ్డిపేట తహశీల్దార్ బిక్ష పతికి, ఎస్సై భార్గవ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 18న పుస్తకాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించడం అభ్యంతరకరమని వారు పేర్కొన్నారు. అంబేడ్కర్‌ను కించపరిచేలా లేదా ఆయన వ్యక్తిత్వాన్ని తప్పుగా చిత్రీకరించేలా పుస్తకంలో అంశాలు ఉంటే వాటిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు మిద్దె బాబురావు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. అలాంటి మహానేతపై 'కల్పిత నాయకుడు' అనే పేరుతో పుస్తకం రచించి విడుదల చేయడం తమ మనోభావాలను దెబ్బతీసే చర్యగా భావిస్తున్నామని తెలిపారు. పుస్తకంలోని అంశాలను పరిశీలించి, అభ్యంతరకర విషయాలు ఉన్నట్లు తేలితే హమారా ప్రసాద్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు గుడి వెంకని ప్రభాకర్, మారెం శ్రీనివాస్,మామిడి దేవయ్య, ఆత్మకూరు బాబురావు,జీవరత్నం,పసులాది కిష్టాపర్, పాత వెంకట్, మధు, నింగమొల్ల ఊషయ్య, తొంట సాయిలు, బుర్రకాయల బాబు, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**తాంసి సర్వసభ్య సమావేశంలో ఏఎంసీ చైర్మన్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (వుదయం ప్రతినిధి):**

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది అన్న దిశగా ప్రభుత్వం పల్లెల్లో మౌలిక వసతులు, ప్రజా సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తాంసి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, వైద్యం, ప్రాథమిక విద్యతో పాటు వివిధ సంక్షేమ శాఖల ద్వారా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఆయా శాఖల అధికారులు పనుల పురోగతిని వివరించగా, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో చర్చించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ చైర్మన్ కౌడాల నారాయణ, స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ గణేష్, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు 27వ వర్ధంతి

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**



కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు 27వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి మరియు నౌగాం బస్తీలో గల వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషోత్తం రావు ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కాగజ్నగర్ ఏరియా ఆసుపత్రిలో నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పాల్వాయి రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వరరావు, చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు మనోహర్ గౌడ్, పాల్వాయి సుధాకర్ రావు, ధోని శ్రీశైలం, పుల్ల అశోక్, రాచర్ల మహేష్, సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్,రణ్వీస్ విశ్వాస్, బికాస్ ఘరామి, వీరభద్ర చారి, రాచర్ల మహేష్ యాదవ్, పీర్సింగుల తిరుపతి, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని జోడేఘాట్ గ్రామం వద్ద గల ఆదివాసి అగ్గి బరాటా కొమురం భీం సమాధి వద్ద నివాళులర్పించి వారి విగ్రహానికి పూలమాల వేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లుండి సెప్టెంబర్ 17న అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిందేనని, గత పాలకులు వీలినం, సమైక్యమని చరిత్రను వక్రీకరించే కుట్ర చేశారని తెలిపారు. నిజాము నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీలు కొమురంభీం ఆధ్వర్యంలో గెరిల్లా యుద్ధ తంత్రాలు నిర్వహించారని, నిజాం పోలీసులు వారిని నిండు పున్నమి రోజున మట్టు పెట్టారని అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు గారి సూచన మేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరులకు నివాళులు అర్పిస్తున్నారని, అదే క్రమంలో తాను జోడేఘాట్ కు రావడం జరిగిందని తెలిపారు. ఎల్లుండి భారత ఉప రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ జెండాను ఎగురవేసి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా విమోచన దినోత్సవం జరిపేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోనీ శ్రీశైలం, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ కమిటీ నాయకులు వేరబెల్లి రవీందర్ రావు, నాయకులు కొట్నాక విజయ్, కోవ విజయ్, అరిగేలా మల్లికార్జున్ యాదవ్, పుల్ల అశోక్, ఎల్ములు మల్లయ్య, దుబ్బుల మురళి, విశాల్ ఖాండ్రే తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**బీఆర్ఎస్ గిరిజన నాయకులు**

**జన్నారం, సెప్టెంబర్ 15 (వుదయం విలేఖరి)**

గత పదేళ్లలో కేసీఆర్ చేసిన మేలుకు కృతజ్ఞతగా ఈ నెల 17వ తేదీన జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. తండాలు, గూడాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక గుర్తింపు కల్పించిన ఘనత కేసీఆర్ దేనని పేర్కొన్నారు. అలాగే ఆదివాసీ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు సరైన న్యాయం జరగడం లేదని, 10శాతం రిజర్వేషన్ సమర్థవంతంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే గిరిజనుల హక్కులను కాపాడి 10శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు రాములు నాయక్, ఉప సర్పంచ్ తేజావత్ భరత్ నాయక్, బాదావత్ సాయికిరణ్, నాగావత్ రవీందర్, లకావత్ బన్సీలాల్, లౌద్యా రాజు, భూక్యా శ్రీనివాస్, బాణావత్ తిరుపతి, రాథోడ్ గోపాల్, బాణావత్ లాలు, భూక్యా తిరుపతి, భూక్యా నాగేష్, లకావత్ ప్రకాష్, బాణావత్ గణపతి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పోషకాహారం దోహదం



**ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత**

**దండేపల్లి:సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 9 వ రాష్ట్రీయ పోషణ్ మాస ఉత్సవాల్లో భాగంగా పాత మామిడి పల్లి 2 అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గూడెం క్లస్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన అంగన్వాడీ -మన బాధ్యత అనే ప్రధాన నినాదంతో జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఆరోగ్యం,సరైన పోషకాహార ప్రాధాన్యతను వివరిస్తున్నామన్నారు ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాజా వేడి వండిన భోజనం మరియు అక్షరాభ్యాసం చేస్తూ అవగాహన కల్పించడంతో పాటు మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల తల్లులు, సంరక్షకులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అంగన్వాడీల్లో అందించే వారపు వేడి భోజనం మెనూపై పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యా శాఖ,మెప్మా,సెర్ప్ మరియు ఇతర భాగస్వామ్య శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వైష్ణవి,పంచాయతీ కార్యదర్శి ప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయురాలు మంజుల, పల్లె దవాఖానా వైద్యురాలు రవళి, ఎఎన్ఎం కమల,అంగన్వాడీ టీచర్ లక్ష్మీ, చంద్రకళ, విమల, సునీత, నాగలక్ష్మి, ఆయా, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు,స్వయం సహాయక సంఘాల సభ్యురాల్లు పాల్గొన్నారు.



## ప్లేట్లు అందజేత

**దండేపల్లి: సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)**

దండేపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు గడిపెల్లి సత్యం, గడిపెల్లి లచ్చన్న వారి తల్లి దండ్రులైన గడిపెల్లి రాజవ్వ, ఇందయ్య జ్ఞాపకార్థం దండేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐదు వేల రూపాయల విలువగల మధ్యాహ్న భోజనంకు సంబంధించిన వంద ప్లేట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగర్స్ రాజేశ్వరరావు కు మంగళవారం అందజేసారు. ఉపాధ్యాయులు అప్పాల మనోహర్,శ్రీనివాస్,పాత రమేష్,రవీందర్,రామ్ మోహన్ రావు,రమేష్ CH. శ్రీనివాస్,S రవి పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం

**దండేపల్లి: సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ దండేపల్లి ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు దండేపల్లి మండలములోని విద్యుత్ కార్యాలయంలో లక్షెటిపేట ఎడిఇ బోడకుంటి తిరుపతి,దండేపల్లి ఎఇ బాపు లను శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ కొండు రామన్న ,జిల్లా కాబినెట్ మెంబర్ అన్నం సత్యనారాయణ,లయన్ జాబు సుగుణాకర్,లయన్ అలిశెట్టి లక్ష్మణ్, లయన్ పూరెళ్ల నాగన్న పాల్గొన్నారు.



## గిరిజన గ్రామంలో వైద్య శిబిరం

**జన్నారం, సెప్టెంబర్ 15 (వుదయం విలేఖరి)**

జన్నారం మండలం మల్యాల గిరిజన గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉమాశ్రీ ఆదేశానుసారం మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నవనీల,హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఏఎన్ఎం పద్మ, పంచాయతీ కార్యదర్శి కలీం, ఆశా కార్యకర్త తిరుమల,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజ్యాంగం కల్పిత కథ కాదు..

**భారత ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం : సీడీఎఫ్**

**జన్నారం,సెప్టెంబర్ 15 (వుదయం విలేఖరి)**

హమారా ప్రసాద్ రచించిన "రాజ్యాంగం ఒక కల్పిత కథ" అనే పుస్తకాన్ని ఈ నెల 18న ఆవిష్కరించనున్న నేపథ్యంలో క్రిస్టియన్ డెమొక్రటిక్ ఫోరం (సీడీఎఫ్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా సీడీఎఫ్ రాష్ట్ర ఫైనాన్స్ కం. ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాస్టర్ ఫాలేమ్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, దేశంలోని ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, మత స్వాతంత్ర్యం, ప్రాథమిక హక్కులు కల్పించే అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థ అని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని కించపరిచేలా లేదా ప్రజల్లో అపోహలు కలిగించేలా ప్రచారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇలాంటి కార్యక్రమాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రశ్నిస్తామని సీడీఎఫ్ స్పష్టం చేసింది. కార్యక్రమంలో పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

# రైతులు ఎఫ్‌పీఓలో భాగస్వాములు కావాలి



**నాగిరెడ్డిపేట,వుదయం**

తాండూర్ కిచ్చన్నపేట పీఏసీఎస్‌లో ఎఫ్‌పీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఎఫ్‌పీఓ ఎక్స్‌పర్ట్ అలీ హుస్సేన్ మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఎఫ్‌పీఓలో చేరితే విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు తక్కువ ధరలకు పొందడంతో పాటు పంటలకు మెరుగైన మార్కెట్ ధరలు పొందవచ్చన్నారు. రూ.2 వేల వాటా చెల్లిస్తే ప్రభుత్వం మరో రూ.2 వేల మ్యాచింగ్ గ్రాంట్ అందిస్తుందని తెలిపారు.

ఇప్పటికే 550 మంది సభ్యత్వం పొందగా, మరో 200 మందిని చేర్పాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి, సీఈఓ మురళి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నెల రోజుల పాటు సేవా సంకల్ప్ అభియాన్

**ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**



కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నరేంద్ర మోదీ జన్మదినమని ఆ రోజు నుంచి మొదలుకుని అక్టోబర్ 17 వరకు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నెల రోజుల పాటు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 17న సాయంకాలం మోదీజీ క్షేమం కోరి ఆశీస్సుల దీపాన్ని ప్రతి ఇంట్లో వెలిగించాలని తెలిపారు. అక్టోబర్ 7 వరకు పాఠశాలలలో, కళాశాలలలో చిత్ర లేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కళాజాతల ద్వారా ప్రదర్శనలు నిర్వహిస్తామని, అక్టోబర్ 7 వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అంగన్ మిలన్ కార్యక్రమంలో భాగంగా మాతృ మూర్తులు మరియు అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సన్మానిస్తామని తెలిపారు. లబ్ధిదారులను చైతన్య పరిచి వీడియోలు, రీల్స్, ఫోటోలు సేకరించి సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తామని తెలిపారు. అక్టోబర్ 7న సేవజ్యోతి యాత్ర మరియు టార్చిలతో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రధాన కూడళ్లలో ఎల్ఈడీ స్క్రీన్లపై నరేంద్ర మోదీ ప్రసంగాలు చూపిస్తామని అన్నారు. వివిధ సేవా కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తారని, అందులో భాగంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమం, వైద్య శిబిరాలు, ఫిట్ ఇండియా స్పోర్ట్స్ సెషన్, నీటి సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ అవగాహన తదితర ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా ఇంచార్జి నామని మహేష్, జిల్లా భాజపా అధ్యక్షులు ధోనీ శ్రీశైలం, నాయకులు అరిగేల మల్లికార్జున్ యాదవ్, మనోహర్ గౌడ్, వేరబెల్లి రవీందర్ రావు, ఎల్ములు మల్లయ్య, పుల్ల అశోక్, తుకారాం, మురళి పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**సామల తిరుపతి అధ్యక్షులు**

**బెజ్జూర్ న్యూస్**



పర్యావరణ పరిరక్షణ కోసం ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని, పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు సామల తిరుపతి అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతుగా ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కనికుట్ల వెంకటేశ్, సామల రాజన్న ,ఆల్లె సంతోష్ ,జోగ్రీగల శ్రీనివాస్, ఇప్పకాయల శంకర్, గడదాసు సుధాకర్ ,దోమల గంగాధర్ ,పరుశ రమేష్, సామల రవికాంత్, శ్రీకాంత్ కుసన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్టీపీపీ జైపూర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**జైపూర్: సెప్టెంబర్ 15 (వుదయం విలేకరి)**



సింగరేణి STPP జైపూర్‌లో CISF అసిస్టెంట్ కమాండెంట్ సుధేష్ జాకర్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా రక్త నిధి కేంద్రం సహకారంతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా CISF కమాండెంట్ ఛాన్స్ బార్ సర్కార్, డిప్యూటీ కమాండెంట్ శ్రీ మనిదీప్ సింగ్ పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో 47 మంది CISF సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్ మాట్లాడుతూ, ఒక్క యూనిట్ రక్తం ద్వారా ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన SCCL STPP జైపూర్ CISF కమాండెంట్, CISF సిబ్బంది రక్తదాతలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ తరపున జిల్లా జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్ గారు, STPP జైపూర్ CISF ఇన్‌స్పెక్టర్ శ్రీ B. బాలసుబ్రమణ్యం గారు, రక్త నిధి వైద్యులు Dr. B. ప్రేమ్ సాయి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను కించపరిచే పుస్తక రచయితను అరెస్ట్ చేయాలి

**సిటీమల భరత్ కుమార్ డిమాండ్**

**జన్నారం, సెప్టెంబర్ 15 (వుదయం విలేఖరి)**



అంబేద్కర్ గౌరవాన్ని కించపరిచే విధంగా పుస్తకం రాసిన హమార్ ప్రసాద్ ను అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జన్నారం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సిటీమల భరత్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను కించపరిచే విధంగా పుస్తకం రాసిన హమార్ ప్రసాద్ ను ప్రభుత్వం తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, మాలమహానాడు మండల అధ్యక్షులు దాముక కరుణాకర్, నేతకాని మహర్ సంఘం మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు గోనె ప్రభాకర్ మాదిగ, జిల్లా నాయకులు ప్రభుదాస్, సర్పంచుల ఫోరం మాజీ మండల కన్వీనర్ జాడి గంగాధర్,ఎంఎస్ పి మండల అధ్యక్షులు విజయ్, అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రత్నం మాణిక్యం, దుమ్మల ప్రవీణ్, జనుగురు మల్లయ్య, దుమ్మల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.